




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 161 | వెల : 4 | సోమవారం 26 మే 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# అజేయ సైనిక శక్తి, అపార మోడీ యుక్తి

- ఎన్‌డిఎ కీలక సమావేశంలో తీర్మానం
- ఆపరేషన్ సిందూర కీలకమని ప్రశంస
- ప్రధాని సముచిత నిర్ధేశక విజయమని వెల్లడి




/న్యూఢిల్లీ,మే 25: దేశ సాయుధ త్రివిధ సైనిక బలగాల శక్తి సామర్ధ్యాలను , ప్రధాని మోడీ నాయకత్వ పటిమను బిజెపి సారధ్య ఎన్‌డిఎ కొనియాడింది. ఈ మేరకు ఆదివారం ఇక్కడ జరిగిన ఎన్‌డిఎ విస్తృత సమా వేశంలో తీర్మానం వెలువరించారు. ఈ సమావేశంలో ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు , ఉప ముఖ్యమంత్రులు ఇతర నేతలు పాల్గొన్నారు. పహల్గాం దాడికి ప్రతీకార చర్యగా చేపట్టిన ఆపరేషన్ సిందూర దశలో భారతీయ సైన్యం కనబర్చిన ధైర్యసాహసాలను ఈ సందర్భంగా భేటీలో ప్రస్తుతించారు. సకాలంలో సరైన మార్గ నిర్ధేశనంతో , అంతకు మించిన జాతీయ సమన్వయంతో ప్రధాని మోడీ తమ నాయకత్వ లక్షణాలను కనబర్చారని పేర్కొంటూ తీర్మానం ఆమోదించారు.రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ప్రతిపాదిత తీర్మానాన్ని శివసేన నేత, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ బలపర్చారు. భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని , మనో నిబ్బరాన్ని ఆపరేషన్ సిందూర మరో మారు

వివరాలు 2లో

## ఉగ్రవాదులను లోపలికి చొరబడి కొడుతాం: ఎంపి శశి థరూర్

- సిందూర్‌పై అమెరికాలో థరూర్ బృందం



వివరాలు 2లో

## మిస్ ఇంగ్లండ్ మిల్లాకు వేధింపులు... దర్యాప్తు చేయాలి: కెటిఆర్

- మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై సమగ్రదర్యాప్తు జరపాలి
- యావత్ తెలంగాణ సమాజం తరుపున మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగి క్షమాపణలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



వివరాలు 2లో

## తెలంగాణకు బిజెపి ద్రోహం చేస్తోంది




- తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకుండా..అనుమతులు లేని ఎపి ప్రాజెక్టులకు కేంద్రం నిధుల వర్షం కురిపిస్తోంది
- కేంద్రం తన చేతిలో ఉందని ఎపి సిఎం చంద్రబాబు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు
- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి గోదావరి బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ వ్యతిరేకిస్తుందని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్ళనన్న సిఎం, అందరి కంటే ముందే వెళ్లి కూర్చున్నారు
- రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే.. సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఎందుకు మాట్లాడటం లేదు: మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు

హైదరాబాద్,మే 25: తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేస్తోందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకుండా.. అనుమతులు లేని ఎపి ప్రాజెక్టులకు కేంద్రం నిధుల వర్షం కురిపిస్తోందని విమర్శించారు. ఎపికి ఒక నీతి.. తెలంగాణకు మరొక నీతి అన్నట్లు కేంద్ర ప్రభుత్వం వ్యహరిస్తోందని ఆరోపించారు. బిజెపికి తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమ ఎందుకు..? అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా

వివరాలు 2లో

## సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



/భూపాలపల్లి:మే 25: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సరస్వతి పుష్కరాల్లో పాల్గొ న్నారు. హెలికాప్టర్‌లో కుటుంబ సమేతంగా కాళేశ్వరం చేరుకున్న జిష్ణుదేవ్ వర్మకు మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులు స్వాగతం పలికారు. త్రివేణి సంగంమం వద్ద గవర్నర్ దంపతులు పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కాగా, కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలకు భక్తుల రద్దీ కొన సాగుతున్నది. సోమ వారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో త్రివేణి సంగమ ంలో పుణ్యస్నానం ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. కాళేశ్వరం నుంచి సిరోంచ బ్రిడ్జి వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సుమారు 3 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపో యాయి. రద్దీని దృష్టిలో పెట్టుకొని అధికారులు వన్ వే ఏర్పాటు చేసినా ట్రాఫిక్ జామ్ అయింది.

## రోహిణి కార్తెలో భారీ వర్షాలు!

- ముందుగానే ఆరంభమైన వర్షాకాలం..!
- వ్యవసాయానికి సన్నద్ధమవుతున్న రైతులు



/హైదరాబాద్,మే 25: ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే ఈ ఏడాది రోహిణి కార్తెలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. రోహిణి కార్తె లో రోళ్లు పగులుతాయని నానుడి ఉంది. త్రీవమైన ఎండలకు మారు పేరుగా రోహిణి కార్తెను భావిస్తారు. ప్రతి సంవత్సరం 15 రోజులు పాటు రోహిణి కార్తెలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడు. ఈ ఏడాది రోహిణి కార్తె మే 25వ తేదీతో ప్రారంభమై జూన్ 8వ తేదీతో ముగియనుంది. ఎనిమిది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను

వివరాలు 2లో

## జపాన్‌ను దాటేశాం.. 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: నీతి ఆయోగ్

న్యూఢిల్లీ,మే 25: జపాన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే నాలుగోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం చెప్పారు.దేశ నామమాత్రపు జీడీపీ 4 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని తెలిపారు. 2024 వరకు భారత్ ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నది. 'వీక్షిత్ రాజ్య ఫర్ వీక్షిత్ భారత్ 2047' అనే అంశంపై శనివారం ఢిల్లీలో 10వ నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం జరిగింది. తర్వాత నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) డేటా ప్రకారం.. భారత ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్ల మార్కును చేరుకున్నట్లు చెప్పారు."నేను చెప్పినట్లుగా మనం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగాం. మనది 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ. ఇది నా డేటా కాదు.. IMF డేటా.



నేడు భారత్, జపాన్ కంటే పెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందింది. యునైటెడ్ స్టేట్స్, చైనా, జర్మనీ మాత్రమే మనకంటే పెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఉన్నాయి. మనం వేసుకున్న ప్రణాళికకు కట్టుబడి ఉంటే.. మరో 2, 2.5 నుండి 3 సంవత్సరాల లోనే ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం" అని సుబ్రహ్మణ్యం అన్నారు.




## 4 రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు..

/న్యూఢిల్లీ,మే 25:దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు భారత ఎన్నికల సంఘం వెల్లడిం చింది. గుజరాత్, కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. జూన్ 19 (గురువారం)న ఉప ఎన్నికలకు పోలింగ్ జరుగుతు ందని.. జూన్ 23 (సోమవారం)న ఓట్ల లెక్కింపు నిర్వహిం చను న్నట్లు తెలిపింది. గుజరాత్‌లో రెండు.. కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరుగుతాయని ఈసిఐ తెలిపింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# భక్తులతో యాదాద్రి కిటకిట

**యాదగిరి గుట్ట,మే 25:** వేసవి సెలవుల నేపథ్యంలో భక్తులతో యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆల యం కిటకిటలాడుతోంది. ఆదివారం వేకువ జాము నుంచే ఆలయ ఈవో వెంకట్రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తెలవారు జాము నాలుగు గంటల నుండే దేవాలయంలో మాడ వీధులు, ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.పరిశుభ్రత పనులన్నియు ఉదయము 4.30 గంటల లోపు తప్పని సరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీ స్వామి వారి అభిషేకంలో పాల్గొన్న భక్తులతో మాట్లాడి దేవస్థాన వసతి , పలు సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.

# ముగింపు దశకు చేరిన సరస్వతి పుష్కరాలు

**- తరలి వస్తున్న జనం**



**/భూపాలపల్లి,మే 25:** కాళేశ్వరం త్రివేణి సంగమం అంతర్వాహిని సరస్వతి నది పుష్కరాలు ముగింపు దశకు చేరుకుంది. సోమవారంతో పుష్కర స్నానాలు ముగియనున్నాయి. ఈ రెండు రోజులు సెలవు దినాలు కావడంతో ఆదివారం నలుమూల నుంచి భక్తులు రాక తెల్లవారు జాము నుంచే ప్రారంభమైంది. కనీవిని ఎరగని స్థాయిలో భక్త జనులు కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి భక్తులు అధికంగా వాహనాలు వేసుకుని రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు 15 కిలో మీటర్ల పొడవున వాహనాలు బారులు తీరాయి.ఎప్పటికప్పుడు పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికీ వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.అధికారికంగా ఇదే తొలిసారి కావడంతో శతాబ్దాలుగా సరస్వతి నదికి పుష్కరాలు జరుపుకునే ఆనవాయితీ కొనసాగుతున్నా ప్రభుత్వం అధికారికంగా ఏర్పాట్లు చేయడం ఇదే తొలిసారి.ఉత్తరాది ఉన్న ప్రయాగరాజ్ వద్ద మాత్రమే పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రాదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కాళేశ్వరంలో ప్రారంభించింది. దీంతో దేశంలో రెండో చోట సరస్వతి నది పుష్కరాలు నిర్వహించుకునే సంప్రాదాయానికి శ్రీకారం చుట్టినట్టయింది. కాళేశ్వరం సరస్వతి పుష్కరాల్లో పవిత్ర పుష్కర స్నానాలు కోసం దేశం నలుమూలల భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.పుష్కరాల గురించి విస్తృతంగా ప్రచారం జరగడంతో రోజు రోజుకు భక్తుల సంఖ్య రెట్టింపు అవుతోంది. దీంతో కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం అంతా భక్తులతో కిక్కిరిసిపోతోంది. ప్రతి రోజు వేకువ జాము నుండి మొదలు రాత్రి వరకూ కూడా నదీ తీరం జనమయం అవుతోంది. నది తీరంలో సందడిసరస్వతి నదిలో ఓ వైపున కుటుంబ సభ్యులతో కలిసి పుష్కర స్నానాలు చేస్తున్నారు.అలాగే స్నానం త్రివేణి సంగమానికి చీరె సారె సమర్పిస్తున్నారు. సైకత లింగాలు ఏర్పాటు చేసుకుని పూజలు చేస్తున్నారు. పిండ ప్రదానం, పెద్దలకు తర్పణాలు ఇవ్వడంతో వివిధ సంప్రదాయం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పురోహితులు, వేదపండితులు ఈ తంతును నిర్వహిస్తున్నారు. దీంతో ఒక వైపు తర్పణాలు ఇవ్వడానికి భక్తులు, పిండ ప్రదానం చేయడానికి పురుషులు, ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి పురోహితులు, అర్చకులు ఇలా నదీ తీరంలో సందడి నెలకొంటోంది.

# అజేయ సైనిక శక్తి, అపార మోడీ యుక్తి

(మొదటి పేజీ తరువాయి)

సుస్పష్టం చేసిందని ఈ తీర్మానంలో తెలిపారు. క్లిష్ట పరిస్థితుల సమయంలో ప్రధాని మోడీ సమర్థవంతంగా వ్యవహరించారని నేతలు కితాబు ఇచ్చారు. ప్రధాని మోడీ ఎప్పుడూ సైనిక బలగా లను వెన్నుతడుతూ వచ్చారు. ఉగ్రవాదంపై పోరులో సైన్యం నిర్ణా యాత్మక చర్యలకు కేంద్రం మద్దతు ఇచ్చింది తరువాతి క్రమంలో చేపట్టిన ఆపరేషన్ సిందూరతో ఉగ్రవాదులకు వారి ప్రేరకులకు , తెరవెనుక మద్దతుదార్లకు ధీటైన చెంపచెళ్లు జవాబు ఇచ్చారని తెలిపారు.ఈ ఒక్కరోజు సమావేశానికి దాదాపుగా 19 మంది ముఖ్యమంత్రులు , ఉప ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా తమ బిజెపి అధ్యక్ష బాధ్యతలతో తరలివచ్చారు. ముందుగా ఆపరేషన్ సిందూర ప్రస్తావన తరువాతి దశలో పలు జాతీయ రాజకీయ విషయాలు చర్చకు వచ్చాయని బిజెపి వర్గాలు ఆ తరువాత మీడియాకు తెలిపా యి. కులగణన, సుపరిపాలన, మూడో దఫా అధికారంలో మోడీ ప్రభుత్వం ఏడాది పాలన వంటి విషయాలు కూడా అజెండాలో చేరాయి. రాష్ట్రాలలో సుపరిపాలనా విధానాల రూప కల్పన , కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లడం గురించి కూడా చర్చ జరిగింది. పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు.

# రోహిణి కార్తెలో భారీ వర్షాలు!

(మొదటి పేజీ తరువాయి)

తాకడంతో మరో రెండు, మూడు రోజుల్లో రాష్ట్రానికి విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో రోహిణి కార్తె ఎండలు లేనట్లేనని నిపుణులు భావిస్తున్నారు. ఈ ఏడాది వేసవికాలం తన సంప్రదాయాన్ని వదిలేసినట్టు కనిపిస్తుంది. వేసవి కాలంలో అడపాదడపా వర్షాలు కురవడం, రోహిణి కార్తెలో ఎండ వేడికి బదులు చల్లటి వాతావరణమే ఇందుకు నిదర్శనంగా ఉంది. కేరళను(ఈ నెల 24వ తేదీ) ఇప్పటికే నైరుతి రుతుపవనాలు తాకాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. వీటి ప్రభావంతో వేడి తగ్గిపోయి వర్షాలు కురవడంతో రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతున్నారు.ఇటువంటి అకాల వర్షాల కారణంగా భూసారంలో తేడా వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు గమనిస్తే సాధారణం కంటే ముందుగా వర్షాకాలం ప్రారంభమైంది. ఈ పరిస్థితుల్లో ముందుగా వర్షాలు పడి సరైన సమయంలో వర్షాలు పడకపోతే పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఖరీఫ్ పంటను సాగు చేసేవారు వాతావరణంలో మార్పులు ఎలా ఉన్నా వారి జాగ్రత్తల్లో వారు ఉండటం మంచిదని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. మరి రోహిణి కార్తెలో వర్షాలు రైతులకు ఎంత వరకు మేలు చేస్తుందో వేచి చూడాలి.

# తెలంగాణకు బిజెపి ద్రోహం చేస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు..కానీ కాళేశ్వరం, పాలమూరు, సీతారామ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వరు అని అడిగారు. పోలవరంకు 80 వేల కోట్ల, బనకచర్లకు 80 వేల కోట్లు.. అంటే లక్షా 60వేల కోట్లు ఎపి ఇచ్చారని, కానీ ఒక్క శాతం అయినా తెలంగాణ ప్రాజెక్టులకు ఇచ్చారా..? అని ప్రశ్నించారు.ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజెపి ఎంపీలు ఉండి ఏం లాభం అని అడిగారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుంటే ప్రభుత్వం కళ్లు అప్పగించి చూస్తోందని విమర్శించారు. నీరు జీవనాధారం అని, దేశాల మధ్య నీళ్ల కోసం పోరాటాలు జరిగిన చరిత్ర మనకు తెలుసు అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం కూడా నీళ్ల నుంచే పుట్టిందని, అంతటి ప్రాధాన్యం ఉన్న నీళ్లను కాంగ్రెస్ విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటి అవసరాలు కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సమైక్య ఆంధ్రలో సీమాంధ్ర నాయకుల వల్ల తెలంగాణకు తీవ్రనష్టం జరిగిందని, స్వరాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల వల్ల తీవ్రనష్టం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల రూపంలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందని విమర్శించారు.**కాంగ్రెస్ పాలనలో మళ్లీ జలదోపిడి మొదలైంది...** ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిన జలదోపిడి కాంగ్రెస్ పాలనలో మళ్లీ మొదలైందని హరీష్‌రావు ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని చెప్పారు. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీవ్ర నష్టమని, 200 టిఎంసిల గోదావరి జలాలు తరలించుకుపోయే కుట్ర జరుగుతోందని చెప్పారు. సముద్రంలో కలిసే నీళ్లు తీసుకుపోతే తప్పేందని మాట్లాడుతున్నారని, నదీ పరివాహక ప్రాంతాల్లోని అన్ని రాష్ట్రాలు ఒప్పుకోవాలని చెప్పారు. అపెక్స్ కౌన్సిల్‌లో అనుమతి తీసుకోవాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం గోదావరిపై ప్రాజెక్టులు కడితే ఎందుకు మోకాలు అడ్డుపెట్టారని, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు రద్దు చేయాలని, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వవద్దని ఎపి సిఎం చంద్రబాబు కేంద్రానికి ఎందుకు లేఖలు రాశారని ప్రశ్నించారు. పాలమూరు, భక్తరామదాసు, డిండి ప్రాజెక్టులపై చంద్రబాబు కేంద్రం, గ్రీన్‌ట్రైబ్యునల్, సీడబ్ల్యూసీకి లేఖలు రాశారని, హైకోర్టు, సుప్రీంకోర్టులో కేసులు వేసి మోకాలు అడ్డంపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తెచ్చుకుంటే.. చంద్రబాబు 2018లో కేంద్ర జలవనరులకు లేఖ రాశారని, దిండి, పాలమూరు రంగారెడ్డికి అనుమతులు ఇవ్వొద్దని చంద్రబాబు లేఖలు రాశారని అన్నారు. పాలమూరు, కాళేశ్వరం పాత ప్రాజెక్టులేనని, ఉమ్మడి ఎపిలో ప్రారంభించినవేనని గుర్తు చేశారు. కాళేశ్వరం కొత్త ప్రాజెక్టు కాదని, ప్రాణహితకు కొనసాగింపేనని కేంద్రం అనుమతులు ఇచ్చిందని అన్నారు. **గోదావరి బంకచర్లను ఆపాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి...** గోదావరి-బనకచర్ల కొత్త ప్రాజెక్టు నిబంధనలు ఉల్లంఘించి ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తోందని హరీష్‌రావు పేర్కొన్నరు. ఇంత జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్రం జుట్టు తన చేతిలో ఉందని ఎపి సిఎం చంద్రబాబు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. గోదావరి -బనకచర్లకు ఒక్క అనుమతి లేకుండానే ఎపి ముందుకెళ్తోందని, రాత్రికిరాత్రి ప్రాజెక్టుకు రూపకల్పన చేసి టెండర్లు పిలిచి ముందుకెళ్తున్నారని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండుసున్నాపెట్టారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వడం లేదని సిఎం అసెంబ్లీలోనే చెప్పారని గుర్తు చేశారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి.. ఎపి నిర్మిస్తున్న గోదావరి బంకచర్లను ఆపాలని, లేకుంటే.. ఢిల్లీలో సిడబ్ల్యూసి కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి.. తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని, ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ వ్యతిరేకిస్తుందని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసులు వేయాలని అన్నారు. **తెలంగాణకు నష్టం జరుగుతుంటే.. సిఎం ఎందుకు మాట్లాడటం లేదు...** తెలంగాణకు నష్టం జరుగుతుంటే.. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని హరీష్ రావు ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించలేదని విమర్శించారు. మౌనంగా ఉండి..సిఎం రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటున్నారని ఆరోపించారు. కెఆర్ఎంబి, జిఆర్ఎంబి, అనుమతులు లేకుండా.. ఎపి ప్రాజెక్టులు కడుతోందని అన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్ళనన్న ముఖ్యమంత్రి, అందరి కంటే ముందే వెళ్లి ఆ సమావేశంలో కూర్చున్నారని విమర్శించారు.సిఎం బనకచర్ల అడ్డుకుంటారు, నీతి అయోగ్ సమావేశంలో మాట్లాడుతారని అనుకున్నామని, కానీ మంత్రి మాట్లాడరు, ముఖ్యమంత్రి మాట్లాడరు అని విమర్శించారు. కాంగ్రెస్, బిజెపి ఎంపీలు పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు తెలంగాణ ప్రయోజనాలు పట్టవా..? అని నిలదీశారు. కేంద్రం అనుమతిస్తుంటే కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మౌనంగా ఎందుకు ఉంటున్నారని అడిగారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అన్ని పార్టీ నేతలను కిషన్ రెడ్డి ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్ళాలని హరీష్‌రావు అన్నారు.

# ఉగ్రవాదులను లోపలికి చొరబడి కొడుతాం: ఎంపి శశి థరూర్

**● సిందూర్‌పై అమెరికాలో థరూర్ బృందం**

**/న్యూయార్క్ మే 25:** పాకిస్థాన్ కేంద్రీకృత ఉగ్రవా దంపై ఉపేక్ష ఉండదు. దెబ్బకు గట్టి దెబ్బ బారతదేశ విధానం అని కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి ఇతర చర్యలు, భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై ప్రపంచ దేశాలకు వివరించేందుకు ఎంపీల బృందాలు పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా థరూర్ నాయకత్వపు బృందం ఆదివారం అమెరికాలో మీడియాతో మాట్లాడింది. పహల్గాం ఉగ్రదాడి తరువాతి క్రమంలో రివాజు మారింది దెబ్బకు దెబ్బ , మరింత గట్టి దెబ్బ తప్పదని భారత్ రుజువు చేసిందని ఈ కీలక ఎంపిల బృందం నేత థరూర్ తెలిపారు.పాక్‌లో కూర్చోవడం, ఇండియాలో ఉగ్రదాడులకు పాల్పడటం, అమాయకులను చంపివేయడం, తమకేమీ కాదని తప్పించుకుందామంటే ఇక కుదరదు. ఉగ్రదాడులకు పాల్పడ్డ వారు ఎక్కడున్నా , వారిని పసిగట్టి , వారిని ఎంచుకుని దెబ్బ తీయడం ఇప్పటి మన పంథా అయిందని థరూర్ తెలిపారు. ఉగ్రవాదం ఎంచుకుని పౌరుల ప్రాణాలతో సయ్యాటకు దిగాలని అనుకుంటే అటువంటి వారు ఇక మూల్యం చెల్లించుకోవాల్సిందే అని థరూర్ తెలిపారు. థరూర్ సారధ్యపు ఎంపిల బృందం అమెరికా సహా బ్రెజిల్, కొలంబియా, బ్రెజిల్, గియనా, పనామా, కొలంబియాలలో పర్యటిస్తుంది. పాకిస్థాన్ ఉగ్ర వైఖరిని ఎండగట్టేందుకు భారతదేశ విశ్వ యత్నాల్లో భాగంగా ఎంపిల బృందాలు ఖరారు అయ్యాయి. న్యూయార్క్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ంఎపిల బృందం కొందరు నిర్ణీత ఎన్ఆర్ఐ ప్రముఖులతో ఇష్టాగోష్టిగా మాట్లాడింది.చర్యకు ప్రతిచర్య కటువుగా ఉంటుందనేది ఇప్పుడు శత్రువుకు తెలిసివచ్చే లా చేశామని థరూర్ తెలిపారు. పాక్‌లో తిష్టవేసుకోవడం , దాడులు సాగించడం , తాము భద్రం అనుకునే వీరికి ఇవి కాలం చెల్లేరోజులే అవుతాయని హెచ్చరించారు. భారత్ ఏ చర్యను ముందుగా ఆరంభించదు. అయితే ఎదుటి పక్షం ఏదైనా చేపడితే ఇందుకు ప్రతిగా సమాధానం గట్టిగానే ఉంటుందని ఆపరేషన్ సిందూర్‌తో తేటతెల్లం అయిందని కాంగ్రెస్ పెద్దల అధికారిక సమ్మతి లేకుండానే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపిల బృందానికి నాయకత్వం వహిస్తున్న థరూర్ తెలిపారు.పాకిస్థాన్‌లోని



ఉగ్రవాదులకు ఇప్పుడు తొలిసారి సరైన సందేశం వెలువరించడం జరిగిందని తెలిపారు. ఉగ్రవాదులు ఆరంభించారు, దీనికి భారత్ ధీటుగా స్పందించింది. 88 గంటల నిడివి యుద్ధంలో ఏం జరిగిందనేది అందరికీ తెలుసునని చెప్పారు. థరూర్ బృందంలో జెఎంఎం ఎంపి సర్ఫరాజ్ అహ్మద్, టిడిపి నుంచి గంటి హరీష్ గంటి మాధుర్ బాలయోగి, బిజెపికి చెందిన సుశాంక్ మని త్రిపాఠీ, బిజెపికే చెందిన భువనేశ్వర కల్తియా ఇతరులు ఉనానరు. ఈ ఎంపీల బృందం శనివారం ఇక్కడికి వచ్చింది.

## మిస్ ఇంగ్లండ్ మిల్లాకు వేధింపులు...

# దర్యాప్తు చేయాలి: కెటిఆర్

**● మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై సమగ్రదర్యాప్తు జరపాలి**

**● యావత్ తెలంగాణ సమాజం తరుపున మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగి క్షమాపణలు**

**● బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



**/హైదరాబాద్,మే 25:** తనను వేధించారని మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరపాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. మహిళలను గౌరవించి, ఆరాధించే గొప్ప సంస్కృతి కలిగిన తెలంగాణ గడ్డపై మిల్లా మాగీ ఎదుర్కొన్న అనుభవం తనను ఎంతో బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఆడపిల్ల తండ్రిగా, ఏ మహిళకు ఇలాంటి దురదృష్టకర పరిస్థితి రాకూడదని ఆశించారు. యావత్ తెలంగాణ సమాజం తరుపున మిల్లా మాగీకి హృదయ పూర్వకంగా క్షమాపణ చెబుతున్నట్టు తెలిపారు. ఆమెకు జరిగిన సంఘటన తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించదని, అది తెలంగాణ ప్రజల విలువలకు వ్యతిరేకం అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మహిళలకు సమాన అవకాశాలు కల్పించడాన్ని సంప్రదాయంగా భావించే తెలంగాణకు, రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మలే నిత్య స్ఫూర్తి ప్రదాతలు అని వ్యాఖ్యానించారు. మిస్ వరల్డ్ వంటి అంతర్జాతీయ వేదికలపై జరిగే వేధింపులను ఎదిరించి నిలబడాలంటే అసాధారణ ధైర్యం ఉండాలని, మిల్లా మాగీ చూపిన తెగువ అభినందనీయమని అన్నారు.

# పార్టీలో అగ్రవర్ణాలకే అందలమా.?

**దళిత, మైనారిటీలను అణగదొక్కడమే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి కోరుకంటి చందర్ నైజమా.?**



**25బిమే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్ మార్కండేయకాలని లో జరిగింది. ఈ సమావేశంలో అగ్రవర్ణాల అయినటువంటి వారి ఫోటోలు ఫ్లెక్సీల్లో ఎటువంటి ప్రోటోకల్ లేకున్నా రెండు సార్లు వేయడం జరిగింది... కానీ దళిత మాజీ జడ్పీటిసి అయినా ఆముల నారాయణ ఫోటో, రామగుండం కార్పొరేషన్ కోఆప్షన్ మెంబర్లలో % పార్టీలో ఉన్న ఒకానొక మాజీ కో ఆప్షన్ నెంబర్ తస్నిమ్ భాను గారి ఫోటోను వేయకుండా దళిత, మైనార్టీలను అవమానించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకొంటి చందర్ గారు బేషరతుగా దళిత మైనార్టీ ల కు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఉన్నాము....జాహిద్ పాషా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి... బూరుగు వంశీకృష్ణ పార్టీ యువజన విభాగం అధికార ప్రతినిధి..ఆతరుద్దీన్ రామగుండం మైనార్టీ టౌన్ ప్రసిడెంట్....

## తాజా మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ తల్లి సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాగూర్



**25మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ తాజా మాజీ కార్పొరేటర్ పెద్దల్లి ప్రకాష్ తేజస్విని తల్లి స్వర్గస్తులైన సందర్భంగా నిర్వహించిన సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్నారు వారి కుటుంబానికి ధైర్యం కల్పించారు ఈ కార్యక్రమం అతి గౌరవంగా, సంతాపభరితంగా కొనసాగింది. మానవ జీవితంలో తల్లిదండ్రుల పాత్ర అమోఘమైనది, వారి ఋణం ఎన్నటికీ తీరనిది అని భావిస్తూ, ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాగూర్ స్వర్గస్తుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వారు కీర్తించు మాటల్లో తల్లి ప్రేమను, ఆమె త్యాగాన్ని, కుటుంబానికి చూపిన అర్ధనారీశ్వర రూపాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భం తల్లిదండ్రుల పట్ల మన గౌరవాన్ని, మన సంస్కృతిలో వారి స్థానం ఎంత పునీతమైనదో గుర్తు చేస్తుందన్నారు. రాజ్ ఠాగూర్ వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంఘసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వికలాంగులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజు గారు.





**వికలాంగుల కాలనీకి 1.5కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు...నేడు ఒక్క రోజే 3,14వ డివిజన్ల లో సుమారు 2.5 కోట్ల రూపాయలు నిధులతో డ్రైనేజీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు...**

**వరంగల్ జిల్లా..**వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి పనులలో భాగంగా నేడు 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి వికలాంగుల కాలనీకి 1 కోటి 50 లక్షల రూపాయల సాధారణ నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు..ఈ రోజు దాదాపు 2.20 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.శిలాఫలకం ఏర్పాటు చేసిన కొబ్బరికాయ కొట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం నిర్ణీత సమయంలోనే పూర్తిచేస్తామని ప్రజలకు ప్రజా ప్రభుత్వం నిజమైన భరోసా ఇస్తుందని తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు గారు.అలాగే గడిచిన 15 నెలలుగా ఒక్కొక్కటిగా వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామన్నారు..నిత్యం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, నూతన ఆవిష్కరణలు,అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను శీభరాణి - అనీల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బుద్దె పెద్దన్న, రైతు రాజు, గాదె రాము, బిజిలి సంపత్, అఖిల్ తో పాటు వికలాంగుల కాలనీ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు గారు



**వరంగల్ జిల్లా.** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని కొత్తపేట గ్రామ శివారు లోని ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....ఎమ్మెల్యే గారి వెంట స్థానిక కార్పొరేటర్ జన్ను శీభరాణి - అనీల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బుద్దె పెద్దన్న, రైతు రాజు, గాదె రాము, బిజిలి సంపత్, అఖిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం (టి.ఆర్.జి.ఎస్) ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ధీరావత్ శ్రీను నాయక్ ఎన్నిక

**తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్ చే నియామకం**



**మిర్యాలగూడ 25 మే ( న్యూస్ : 9 )** ధీరావత్ శ్రీను నాయక్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకి అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నందుకు వారి నమ్మకాన్ని నిలబెడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సమస్యల పరిష్కార దిశగా పలు ఉద్యమాల ద్వారా సంఘం బలోపేతంకు ముందుకు కొనసాగిస్తానని వారు పేర్కొన్నారు.అలాగే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసేంతవరకు ప్రభుత్వంపై అలుపెరగని తీవ్రమైన పోరాటం కొనసాగిస్తామని అదే విధంగా ఈ బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను జాతీయ భాషగా గుర్తించాలని, తండాల యొక్క గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరుతూ... గిరిజన గ్రామ పంచాయతీల్లో ఉన్నటువంటి అనేక గిరిజన సమస్యల పరిష్కారం దిశగా ప్రస్తుత ఈ ప్రభుత్వం ముందుకు సాగాలని డిమాండ్ చేస్తూ అనేక అంశాలపై అధ్యయనం చేసి గిరిజన ఉద్యమానికి బలోపేతం కోసం తనవంతుగా సంఘం తరఫునుండి కృషి చేస్తానని వారు పేర్కొన్నారు.తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపన అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్, ఆంబోతు వెంకన్న నాయక్, జవహర్ నాయక్ కు మరియు రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారితో పాటుగా అనేకమంది టి.ఆర్. జె.ఎస్ గిరిజన నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష ఐక్యత అవశ్యం: కూనంనేని సాంబశివరావు





**ఉప్పల్, మే 25 (న్యూస్ 9):** ఎర్రకోట పై ఎర్రజెండా ఎగురవేయాలనే లక్ష్యంతో స్వల్ప సైద్ధాంతిక విభేదాలను పక్కన పెట్టి వామపక్ష పార్టీలన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈసీఐఎల్‌లోని బంజారా ఫంక్షన్ హాల్‌లో జరిగిన మేడ్చల్ జిల్లా నాలుగో సీపీఐ మహాసభలో ఆయన ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. శ్రామిక కార్మిక కర్షక వర్గ నిరుపేదల పక్షాన ఫలితాలు సాధించేవరకు పోరాడుతూ, గత వందేళ్లుగా ప్రజల మదిలో నిలిచిపోయింది కమ్యూనిస్టులు మాత్రమేనని ఆయన తెలిపారు. సీపీఐ సహాయ కార్యదర్శి జి. దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్. బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సమావేశానికి ముందు ఈసీఐఎల్ చౌరస్తా నుండి కార్యస్థలి వరకు ఎర్ర జెండాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, తమకు తామే హిందువుల ప్రతినిధిగా పేర్కొంటూ, వివిధ వర్గాలు, మతాలు, ప్రాంతాల పేరిట మనుషుల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టి, ఓట్లు దండుకొని, నీచ రాజకీయాలతో పదేళ్ల పడి కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దాసోహమై, కార్మిక కర్షక శ్రామిక వర్గాలను అణచివేసే దిశగా పాలిస్తూ అత్యంత ప్రమాదకరంగా తయారైందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలన్నింటినీ అంబానీ, అదానీ లాంటి సంపన్న వర్గాలకు ప్రైవేటీకరణ పేరిట అప్పజెప్పి, వారు ఇచ్చే డబ్బులతో ఎన్నికలలో ఓట్లు దండుకుంటున్న బీజేపీని అంతం చేయాల్సిందే అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిపై తప్పుడు కేసుల ద్వారా వరవరరావు, దివంగత ప్రొఫెసర్ సాయిబాబా లాంటి వారిని జైల్లో మగ్గేలా చేయటము, చివరికి ప్రాణాలు తీసే పరిస్థితులు తేవటము లాంటి విధానాలతో బీజేపీ ప్రభుత్వం అణిచివేస్తోందన్నారు. దోపిడీలు చేసేవారు అధికారంలో, ప్రజా పోరాటంలో ఉన్నవారు కారాగారాల్లో ఉండాల్సిన దౌర్భాగ్య స్థితి నెలకొందన్నారు. ప్రజా సమస్యల సాధనే లక్ష్యంగా తమ జీవితాలను పణంగా పెట్టి పోరాటం చేస్తున్న మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరిట హతమార్చే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిదని ఆయన ప్రశ్నిస్తూ, చర్చలకు సిద్ధమని కోరుతున్నా అవకాశం ఇవ్వడం లేదని అన్నారు. అదేవిధంగా ఉగ్ర దాడులను సైతం తమకు అనుకూలంగా మార్చుకున్న బీజేపీ ప్రభుత్వం హిందూ–ముస్లిం విభేదాలుగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉగ్రవాదులకు ప్రాంత తేడాలు ఉండవన్నారు. కేవలం ఇస్లాం రాజ్య లక్ష్యంగా నరమేధానికి పాల్పడుతుంటారని, ఇలాంటి ఉదంతాలు అనేక దేశాల్లో తరచు చోటు చేసుకుంటున్నాను దీనికి దేశంలో వామపక్ష, లౌకిక శక్తులు అన్ని ఏకంకావాలన్నారు. గత పదేళ్ల టీఆర్ఎస్ దుర్మార్గ ప్రజా వ్యతిరేక పాలన తర్వాత పలు హామీలతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ తప్పులను దిగజార్చిన అప్పులను సరిదిద్దలేక ఊబిలో ఇరుక్కుపోయిందన్నారు. పలు హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం అన్ని పథకాలు అర్హులందరికీ దక్కేలా సీపీఐ శ్రేణులు పోరాటం చేయాలన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు, ఓట్ల కోసం మత వైషమ్యాలను రెచ్చగొట్టే తీరును ప్రజల ముందుకు తీసుకెళ్లడానికి కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు. మండల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు నిర్వహించే మహాసభల్లో ప్రజా సమస్యలను అధ్యయనం చేసుకుంటూ, అనుసరించాల్సిన విధానాల రూపకల్పనతో నిర్మాణాత్మకంగా కదిలే సత్తా కేవలం సీపీఐకి మాత్రమే ఉందన్నారు. అధికారంతో పని లేకుండా ప్రజా పోరాటాలు అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ పోరాటం చేస్తోంది సీపీఐ అని గుర్తు చేశారు. గత వందేళ్ల ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా, ప్రజల మధ్య ఉంటూ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ నిలుస్తోంది సీపీఐ ఉద్యమాలు కారణమన్నారు. డబ్బులతో నిమిత్తం లేకుండా ఎన్నికలు జరిగితే సీపీఐ అభ్యర్థులు విజయ ఢంకా మోగిస్తారన్నారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, చట్టసభల్లో బలహీనంగా ఉన్నప్పటికీ అన్ని వర్గాలకు సమీకృతం చేస్తూ ముందుకు వెళ్లే సత్తా సీపీఐకి మాత్రమే ఉందన్నారు. గత పదేళ్ల కాలంగా బీజేపీ పాలనలో అప్రజాస్వామిక పాలన, కార్మిక శ్రామిక కర్షక వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయని, వీటికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కార్మిక కర్షక వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, రిజర్వేషన్లను సైతం ఎత్తివేసే కుటిల యత్నాలకు పాల్పడుతోందని, సీపీఐ పోరాడి కేంద్ర ప్రభుత్వాలు తలలు దించి కులగణనకు సిద్ధమయ్యేలా చేసిందని అన్నారు. సిద్ధాంతపరంగా, నిస్వార్థంగా కమ్యూనిస్టులు సమరశీల పోరాట బాట పట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారం లేకపోతే కొద్ది కాలానికి కనుమరుగయ్యే పలు పార్టీల తరహాలో కాకుండా, సీపీఐ వందేళ్ల కాలంలో ప్రజల మధ్య నిరంతరం ఉంటూ బలీయమైన పార్టీగా నిలిచిందన్నారు. గత పది ఏళ్ల కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలు నిర్బంధానికి గురయ్యాయని, కార్మిక యూనియన్లు అణిచివేయబడ్డాయని అన్నారు. అనంతరం వి.ఎస్. బోస్, ఎం.డి. యూసుఫ్ లు మాట్లాడారు.

# ఎన్నికల నాటికి విలీన గ్రామాలలో చుక్క నీరు నిల్వకుండా ప్రత్యేక చర్యలు





**సంక్షేమం,అభివృద్ధి సమాపాలుగా చేస్తున్నాం...ప్రజలందరూ పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి విలీన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్న ఎమ్మెల్యే నాగరాజు గారు..డివిజన్ పరిధి లోని ప్రజలకు ప్రభుత్వంతో చర్చించి పట్టాలు ఇప్పిచ్చే విధంగా కృషి చేస్తానన్న ఎమ్మెల్యే నాగరాజు గారు...పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...**

**వరంగల్ జిల్లా..** వచ్చే ఎన్నికల నాటికి ప్రతి కాలనీలో చుక్క నీరు నిల్వకుండా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు అన్నారు. గురువారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని %ూ=% నగర్ సుమారు 50 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్డు సైడ్ డ్రైన్ రోడ్డు ల నిర్మాణం కోసం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గార్లతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు....తొలుత ఎమ్మెల్యే నాగరాజు గారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు...అనంతరం నగర్ గ్రామంలో జనరల్ 20 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు కు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు...అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా సమవుజ్జిగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.వర్షాకాలంలో సమీపిస్తున్న క్రమంలో నిర్ణీత సమయంలో రోడ్లు,డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే నాగరాజు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.. అభివృద్ధి అనేది నిరంతరం ప్రజలందరూ ప్రభుత్వానికి అధికారులకు సహకరించాలని కోరారు.అభివృద్ధి కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తే ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నాయి పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమం సమవుజ్జీగా చేస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని విలీన గ్రామాల కోసం ఆలోచన చేయక చాలా కాలనీలలో డ్రైన్ మరియు సీసీ రోడ్ల అవసరం ఉన్నదని క్రమేపీ మున్సిపల్ నుంచి ఆర్%ఉ%బి నుంచి నిధులను తీసుకుని వస్తూ పనులను చేపిస్తున్నమని తెలిపారు. అలాగే డివిజన్ లోని పలుసమస్యల నా దృష్టిలో ఉన్నాయి ఒక్కొక్కటి అన్ని చూసాను తీరుస్తాను అన్నారు. ప్రధాన సమస్యలు ఇళ్ళ పట్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇప్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. నా సిడిఎఫ్ %ఉ% మున్సిపల్ నిధులతో డివిజన్ లోని అన్నీ కాలనీలను అభివృద్ధి చేస్తానన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య వివరిస్తే త్వరితన పని పూర్తి చేసే విధంగా కృషి చేస్తానన్నారు...ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, కాంగ్రెస్ నాయకులు సౌరం చిన్నయ్య, బండ్ల సురేందర్, వరంగల్ భాషా, పురాణం రవి, పైసా మహేష్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచ్చర్ల స్టాలిన్, ఈర్ల రాజేందర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి రాకేష్, కస్తూరి భరత్, పిట్ట సుధీర్, తో పాటు డివిజన్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు....

న్యూస్-9 సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## నూతన వస్త్రఫలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు గారు





**వరంగల్ జిల్లా...**వర్ధన్నపేట పట్టణ శివారు లోని లక్ష్మి గార్డెన్స్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటూరు రాజు గారి కుమార్తెలు రమ్య శ్రీ, జయ శ్రీ ల నూతన వస్త్ర ఫలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు, టీపీసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ దొమ్మాటి సాంబయ్య గారు..ఎమ్మెల్యే గారి వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# పాకిస్థాన్ ఒక విఫల రాజ్యం.. అది ఉగ్రవాదానికి అడ్డా..
# బహ్రెయిన్‌లో ఎంపీ ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు

**బహ్రెయిన్**లో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలుపాకిస్థాన్‌ను "విఫల రాజ్యం"గా అభివర్ణించిన ఒవైసీఉగ్రవాదానికి పాక్ ఊతమిస్తోందని, దాన్ని ఆపాలని డిమాండ్భారత్ సహనాన్ని తక్కువగా అంచనా వేయొద్దని పాక్‌కు గట్టి హెచ్చరిక బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని అఖిలపక్ష బృందంలో ఒవైసీ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌ను ఒక 'విఫల రాజ్యం'గా అభివర్ణిస్తూ, ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని భారత అఖిలపక్ష బృందం నిన్న బహ్రెయిన్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా అక్కడి ప్రముఖులతో జరిగిన సమావేశంలో ఒవైసీ ఈ వ్యాఖ్యలు చేశారు. "గత కొన్నేళ్లుగా భారత్ ఎదుర్కొంటున్న ఉగ్రవాద ముప్పు గురించి ప్రపంచానికి తెలియజేయడానికే మా ప్రభుత్వం మమ్మల్ని ఇక్కడికి పంపింది. దురదృష్టవశాత్తు ఈ ఉగ్రవాదం వల్ల మేం ఎంతోమంది అమాయకుల ప్రాణాలను కోల్పోయాం. ఈ సమస్యకు పాకిస్థాన్ మూల కారణం. ఆ దేశం ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇవ్వడం, నిధులు సమకూర్చడం ఆపేంత వరకు ఈ సమస్య పరిష్కారం కాదు" అని ఒవైసీ స్పష్టం చేశారు.ప్రతి భారతీయుడి ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని ఒవైసీ తెలిపారు.




"పాకిస్థాన్ మరోసారి ఇలాంటి దుస్సాహసానికి పాల్పడితే వారు ఊహించని దానికంటే తీవ్రమైన ప్రతిస్పందన ఉంటుంది" అని హెచ్చరించారు. తీవ్రమైన కవ్వింపు చర్యలు ఎదురైనా భారత్ ఎప్పుడూ సంయమనం పాటిస్తూ వస్తోందని గుర్తుచేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ ఉగ్రవాదం సృష్టిస్తున్న మానవ విషాదాన్ని ఆయన వివరించారు. "ఆరు రోజుల క్రితం పెళ్లయిన మహిళ ఏడో రోజే వితంతువుగా మారింది. రెండు నెలల క్రితం వివాహమైన మరో మహిళ కూడా ఈ దాడిలో తన భర్తను కోల్పోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. "మా రాజకీయ అభిప్రాయాలు వేరైనా, దేశ సమగ్రత విషయంలో మేమంతా ఒక్కటే. ఈ విషయాన్ని మా పొరుగు దేశం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి" అని ఒవైసీ అన్నారు.భారతదేశానికి తన పౌరులనే కాకుండా, దేశంలో నివసించే ప్రతి ఒక్కరి భద్రతను కాపాడటానికి కావలసిన శక్తిసామర్థ్యాలున్నాయని ఒవైసీ నొక్కిచెప్పారు. "పాకిస్థాన్ లాంటి విఫల రాజ్యం నుంచి వస్తున్న అన్ని రకాల ముప్పులను మన వాయు రక్షణ వ్యవస్థలు, సాంకేతిక పరిజ్ఞానం సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి" అని ఆయన తెలిపారు. ఉగ్రవాదానికి అందుతున్న నిధులను అరికట్టేందుకు అంతర్జాతీయ సహకారం చాలా అవసరమని ఒవైసీ పేర్కొన్నారు. బైజయంత్ పాండా నేతృత్వంలోని ఈ ప్రతినిధి బృందంలో ఒవైసీతో పాటు గులాం నబీ ఆజాద్, బీజేపీ ఎంపీలు నిషికాంత్ దూబే, ఫాంగ్నాన్ కొన్యాక్, ఎన్‌జేపీ ఎంపీ రేఖా శర్మ, ఎంపీ సత్నామ్ సింగ్ సంధు, రాయబారి హర్ష్ ష్రింగ్లా తదితరులు ఉన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ స్పందన, సీమాంతర ఉగ్రవాదంపై దేశం సాగిస్తున్న పోరాటం గురించి అంతర్జాతీయ భాగస్వాములకు వివరించడమే ఈ బృందం పర్యటన ముఖ్య ఉద్దేశం. ఈ బృందం సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియా దేశాల్లో పర్యటించనుంది. ఉగ్రవాదంపై భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని స్పష్టం చేయడం, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడం ఈ పర్యటన లక్ష్యాల్లో భాగం.

# గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు గారి పర్యటన

**వర్ధన్నపేట** రేపు అనగా 26-05-2025 సోమవారం రోజున గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు గారి పర్యటన వివరాలు ఉదయం10:30 గం.లకు 64వ డివిజన్ పరిధిలోని వెస్ట్ సిటీ నందు 20 లక్షల రూపాయల నిధులతో రోడ్డు శంకుస్థాపన చేయనున్నారు....ఉదయం 11:30 గం.లకు 45వ డివిజన్ పరిధిలోని కడిపికొండ మజిడ్ దగ్గర 20 లక్షల రూపాయల నిధులతో సైడ్ డ్రైనేజ్ %ద% సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు...మధ్యాహ్నం 12:30 గం.లకు 43వ డివిజన్ పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో 50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు..కావున పై కార్యక్రమాలలో ఆయా మండల, డివిజన్, గ్రామాల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుతున్నాము..ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరు కాగలరు...వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి క్యాంప్ కార్యాలయం.....

## ఈరోజు ఢిల్లీలోని అశోకా హోటల్ లో గౌరవ ప్రధాని

**ఢిల్లీ** ఈరోజు ఢిల్లీ లోని అశోకా హోటల్ లో గౌరవ ప్రధాని శ్రీ గారి అధ్యక్షతన జరుగుతున్న ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులతో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రుల కాన్క్లేవ్ లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి




# వైభవంగా శ్రీ శ్రీ దేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణం

**హాజరైన ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**మేడ్చల్.** మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలో విష్ణు శౌర్య ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ దేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ గా సాగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వేంకటేశ్వర స్వామి శ్రీదేవి, భూదేవి మెడలో మంగళ్యధారణ చేశారు. నమో వెంకటేశాయ, గోవిందా" అనే నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం, జగత్ రక్షణ కోసం కళ్యాణాన్ని నిర్వహించే విష్ణు శౌర్యను అభినందించారు. ఈ కార్యక్ర మంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్ చేసిన పోలీసులు

**అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు - ఎస్సై రమేష్**





**వికారాబాద్ జిల్లా మే 26 పరిగి :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసిన పోలీసులు,ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం కుల్కచర్ల మండలం బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో అక్రమంగా ఫిల్టర్ ఇసుక తయారుచేసి కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాలకు అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు.దీనిలో భాగంగానే బొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మెతకు ప్రభాకర్ రెడ్డి,ఉడుం రామకృష్ణ,అనే వ్యక్తులు ఆదివారం నాడు తెల్లవారుజామున ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు,అట్టి ట్రాక్టర్ల పై నిఘా పెట్టి అట్టి ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక,మట్టి,తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.- ఫిల్టర్ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వెయ్యాలి బొమ్మిరెడ్డి పల్లి ప్రజలుకుల్కచర్ల మండలం,బొమ్మిరెడ్డి పల్లి,గ్రామంలోని పడమర సంఖ్యలో ఫిల్టర్ ఇసుక తయారీకి డంపింగ్ లు ఏర్పాటు చేసుకున్నారు.ప్రభుత్వ చెరువు కుంటల్లో మట్టిని తవ్వి ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్నారు. పంట పొలాల దగ్గర ఏర్పాటు చేసుకున్న డంపింగ్ లో రోజంతా ఇసుక తయారు చేసి రాత్రి సమయాలలో మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు తరలిస్తూ కాసులు దండుకుంటున్నారు.ఈ అక్రమ ఇసుక తయారీ విషయం మండల అధికారులకు పక్కా సమాచారం ఉన్నప్పటికీ అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది.గ్రామస్తులు ఎవరైనా ఇసుక తయారీపై పక్కా సమాచారంతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే ఇసుక తయారీదారుల కంటే ముందే అధికారులే వారి సొంత పనుల కోసం ఇసుక ఫిల్టర్ చేసుకుంటున్నారు.అంటూ సమాధానం చెప్పడం పట్ల మండల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు.ఇట్టి అక్రమ ఇసుక తయారీ పై జర్నలిస్టులు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ అధికారులు మాత్రం అప్పుడప్పుడు అధికారులను పంపిస్తాం చర్యలు తీసుకుంటామని చెప్పడం వరకే సరిపెట్టుకుంటున్నారే తప్ప... ఇప్పటివరకు ఆ అక్రమ ఇసుక వ్యాపారులపై చర్యలు తీసుకోవడం లేదు..ఈ గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక దందా పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇసుక తయారు చేసే డంపింగ్ యార్డులను ధ్వంసం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.- అనంతసాగర్ లో పట్టపగలు అక్రమ ఇసుక రవాణాకుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరుతో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా చెరువు,వాగుల్లో నుంచి పగలు రాత్రి తేడా లేకుండా నిత్యం ట్రాక్టర్లలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలిస్తూ కాసులు దండుకుంటున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండానే ఇసుక తొవ్వి గ్రామం తో పాటు అక్రమంగా ఇతర గ్రామాలకు ఇసుక సరఫరా చేస్తున్నారు. అంతటితో ఆగకుండా పొలాల దగ్గర భారీ మొత్తంగా నిలువ చేసుకుంటున్నారు.దీంతో పాటు రాత్రి సమయంలో మైనార్ పిల్లలతో ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ ఇసుక లోడుతో ట్రాక్టర్ల ను గ్రామంలో నడపడంతో గ్రామస్తులు వాహనదారులు బెంబేలెత్తుతున్నారు.ఈ అక్రమ ఇసుక రవాణా పై పలువురు గ్రామస్తులు వారిని అడిగితే మాకు రెవిన్యూ అధికారులు ఇచ్చిన అనుమతుల ప్రకారమే మేము ఇసుక తరలిస్తున్నామంటూ వారికి మొండిగా సమాధానం ఇస్తున్నట్లు సమాచారం పలువురు ప్రజాప్రతినిధులతో చేతులు కలిపి అనాధికారికంగా ఇసుకను యథేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఒక్క ట్రాక్టర్ ఇసుకను 4 వేల నుంచి 5 వేలకు విక్రయిస్తున్నట్లు సమాచారం ఇప్పటికైనా మండల అధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులు, స్పందించి ఈ అక్రమ ఇసుక రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టి చర్యలు చేపడితే ఇసుకాసురుల ఆగడాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో టిజేఎఫ్ కీలక భూమిక పోషించింది:

**టీజేఎఫ్ రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**(మేడ్చల్ డిస్క్)**తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం కీలక పాత్ర పోషించిందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే ఏకైక నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆదివారం టీజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయా సాగర్, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ లతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో అల్లం నారాయణ నేతృత్వంలో ఆవిర్భవించిన జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర ఆకాంక్ష సాకారం అయ్యే వరకు అన్ని రాజకీయ శక్తులను , ప్రజా సంఘాలను, వివిధ వర్గాలను , ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. స్వరాష్ట్ర సాధన తర్వాత కేసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి 50 కోట్ల నిధులను కేటాయించడంతోపాటు సంక్షేమానికిఎంతగానో కృషి చేసిందన్నారు. అదేవిధంగా అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్ గా జర్నలిస్టులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో టీజేఎఫ్ ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు భాస్కర్ చారి, ఆనంద్ రావు, బొమ్మ గోపి, షబ్బీర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన చేశారు. మరిచారు.

**హుటాహుటిన పనులు పూర్తి చేసి భవనాన్ని ఏర్పాటు చేస్తామని మాటిచ్చారు.. మరిచారుసమీకృత శాకాహార మాంసాహార మార్కెట్ భవన దుస్థితి ప్రభుత్వం మారిన ముందుకు సాగని భవన నిర్మాణ పనులు తుప్పు పట్టిపోతున్న పిల్లర్లు ఇప్పటివరకు ఖర్చుపెట్టిన నిధులు నీళ్ల పాలా? కాంగ్రెస్ నేతలైన ఈ భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని స్థానికుల డిమాండ్**



**మేడ్చల్.** ఎంతో ఆటహాసంగా ప్రారంభించారు.. హడావుడిగా భవన నిర్మాణ పనులను చేపట్టారు. పిల్లర్ల వరకు నిర్మించారు. నిధులు మంజూరు కావడం లేదంటూ గాలికి వదిలేశారు. అదంది సమీకృత శాకాహార మాంసాహార మార్కెట్ దుస్థితి. 2022 లో శంకుస్థాపన చేశారు.గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో సమీకృత శాకాహార, మాంసాహార మార్కెట్ కోసం భవన నిర్మాణాన్ని నిర్మించాలని నిర్ణయించి 2022లో అప్పటి కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. కూరగాయలు మాంసాహార విక్రయాలను ఒకే చోట విక్రయించాలన్న సదుద్దేశంతో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో రూ 2 కోట్ల నిధులతో ఈ భవన నిర్మాణాన్ని నిర్మించాలని నిర్ణయించారు. వెంటనే పనులను సైతం ప్రారంభించారు. దాదాపు పిల్లర్ల వరకు నిర్మాణం అయ్యాక నిధులు మంజూరు కాకపోవడంతో భవన నిర్మాణ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు నెరవేరని గుండ్లపోచంపల్లి ప్రజల ఆశయం. గుండ్ల రాజధాని అయిన భాగ్యనగరంలోని పలు ప్రాంతాలలో వారంలో ఒకరోజు సంత ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది. రోడ్ల పైనే కూరగాయలు పెట్టి అమ్ముతుంటారు. దీనివల్ల ట్రాఫిక్ కు అంతరాయం అవుతుండడంతో ఈ సమస్య పరిష్కారానికి కూరగాయలు, మాంసాహార విక్రయాలను ఒకే చోట విక్రయించాలన్న సంకల్పంతో సమీకృత శాకాహార మాంసాహార మార్కెట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు ఆయా ప్రాంతాలలో సొంత భవనాలను నిర్మించి ఇవ్వాలని అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ మాంసాహార శాకాహార భవనాలను నిర్మించి ఇవ్వాలని నిర్ణయించారు. ఈ రెండు భవనాలకు 6.5 కోట్ల నిధులను సైతం కేటాయించారు. ఈ రెండు భవనాలకు ఆర్భాటంగా శంకుస్థాపన సైతం చేశారు. అయితే పనులు ప్రారంభించినప్పటికీ నిధులు మంజూరు కాకపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఏ ఆశయంతో పనులు ఆశయాలు నీరు కారిపోయాయి. అంతేకాకుండా ఈ భవనాల నిర్మాణం కోసం ఇప్పటివరకు ఖర్చుపెట్టిన నిధులు బూడిద లో పోసిన పన్నీరై అయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. తుప్పు పట్టి పోతున్న పిల్లర్లు సమీకృత మాంసాహార శాకాహార మార్కెట్ భవనం కోసం నిర్మించిన పిల్లర్లు ప్రస్తుతం భవన నిర్మాణ పనుల ఆగిపోవడం వల్ల తుప్పు పట్టిపోతున్నాయి. వానకు తడిసి ఎండకు ఎండి దేనికి పనికి రాకుండా పోతున్నాయి. ఇంతవరకు వీటిపై ఖర్చుపెట్టిన నిధులు వృధా అయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.మేడ్చల్ లో సైతం సేమ్ సీన్ మేడ్చల్ పట్టణంలో చేపట్టిన సమీకృత శాఖాహార మాంసాహార కమిటీ భవన నిర్మాణం సైతం అర్ధాంతరంగా ఆగిపోయింది. ఇక్కడ భవన నిర్మాణం కోసం మొదట్లో కిష్టాపూర్ పరిధిలోని స్థలం కేటాయించగా పలు కారణాలతో అక్కడి నుండి పట్టణంలోని రోడ్లు భవనాల శాఖకు చెందిన స్థలంకు మార్చారు. అక్కడ కూడా అప్పటి మంత్రి మల్లారెడ్డి భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఇక్కడ పునాదుల వరకు నిర్మించగానే భారత రోడ్లు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ నుండి నోటీసులు వచ్చాయి. ఈ స్థలం మాది అని ఇందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదంటు ఆ శాఖ నోటీసులు ఇవ్వడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి.కాంగ్రెస్ నేతలే చొరవ చూపాలి... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం వల్ల అర్ధాంతరంగా ఆగిపోయిన సమీకృత శాకాహార మాంసాహార భవన నిర్మాణాలను పునరుద్ధరించడానికి కాంగ్రెస్ నేతలు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో పిల్లర్ల వరకు పనులు పూర్తయినందున మిగతా పనుల కోసం నిధులు మంజూరు చేయించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ఇదేవిధంగా మేడ్చల్ లో స్థల వివాదంతో ఆగిపోయిన భవన నిర్మాణాన్ని సైతం పూర్తి అయ్యేలా కాంగ్రెస్ నాయకులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆ నౌకలో ప్రమాదకర కెమికల్స్.. కొచ్చి తీరంలో హై అలర్ట్.

**కొచ్చి** తీరంలో మునిగిపోయిన నౌకలో ప్రమాదకర రసాయనాలు ఉండటంతో ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారులు ఆ ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించారు. లైబీరియాకు చెందిన ఓ భారీ నౌక శనివారం కేరళలోని కొచ్చి తీరానికి 38 నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదానికి గురైంది. ఆ నౌక ముందుగా ఒకవైపు ఒరిగిపోయి ఆ తర్వాత మెల్లగా మునిగిపోయింది. ఇండియన్ కోస్ట్ గార్డ్ ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మునిగిపోయిన నౌకలో మొత్తం 640 కంటెయినర్‌లు ఉండగా, వాటిలో 13 కంటెయినర్లలో ప్రమాదకర రసాయనాలు, 12 కంటెయినర్లలో కాల్షియం కార్బైడ్, మిగిలిన వాటిలో 84.44 మెట్రిక్ టన్నుల డీజిల్, 367.1 మెట్రిక్ టన్నుల ఫర్నేస్ ఆయిల్ ఉన్నట్లు ఇండియన్ కోస్ట్ గార్డ్స్ తెలిపారు. ఆ రసాయనాలు లీకైతే సముద్ర జలాలు తీవ్రంగా కలుషితమయ్యే ప్రమాదం ఉండడంతో అధికారులు కొచ్చి తీరంలో హై అలర్ట్ ప్రకటించారు. కంటెయినర్లను గానీ, వాటిలో నుంచి బయటకు వచ్చిన ఇంధనం గానీ తీరం వైపునకు వస్తే తాకొద్దని ప్రజలను



కేరళ విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. సముద్ర జలాల్లో ఇంధనం లీకై ఎంత మేరకు వ్యాపించిందనే విషయాన్ని తెలుసుకోవడానికి 'ఆయిల్ స్పిల్ మ్యాపింగ్ టెక్నాలజీ' ని వినియోగించే విమానం సముద్రంపై చక్కర్లు కొడుతోందని అధికారులు తెలిపారు. రసా యనాల నౌక మునక కారణంగా తలెత్తే పర్యా వరణ సమస్యలను ఎదుర్కోవడానికి ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విఝిం జమ్ పోర్టు నుంచి శుక్రవారం బయల్దేరిన 184 మీటర్ల పొడవున్న ఎంఎస్‌సీ ఎల్సా-3 నౌక శని వారం మధ్యాహ్నానికి కొచ్చిన్ తీరానికి చేరుకోవాల్సి ఉండగా.. కొద్దిసేపటి ముందు సముద్రంలో మునిగిపోయింది. కాగా, కం టెయినర్ నౌక సముద్రంలో మునగడాన్ని గవ ునించిన ఇండియన్ కోస్ట్ గార్డ్ వెంటనే స్పందించి సహాయక చర్యలు చేప ట్టింది. అందులో ఉన్న మొత్తం 24 మంది సిబ్బ ందిని సురక్షితంగా తీరానికి చేర్చినట్లు కోస్ట్ గార్డ్ అధికారులు తెలిపారు.

# తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాలు

**హైదరాబాద్ :** గత నాలుగైదు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమవు తున్నారు. వరి ధాన్యం తడిసి ముద్దైపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మరో నాలుగు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 26న ఆదిలా బాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళ, బుధవారాల్లో జయశంకర్ భూపా లపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలో.మీ. వేగంతో ఈదురు గాలులతో



కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 29న రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# రాకపోకలకు అడ్డుగా ప్రహారీ గోడ.. శివరాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆందోళన

**మైలార్‌దేవ్‌పల్లి, మే 25:** రాకపోకలకు ఇబ్బంది కలిగేలా ప్రహారీ గోడను నిర్మించి ప్రజలను అవస్థలకు గురి చేస్తున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్ అన్నారు. శుభోదయం మైలార్‌దేవ్‌పల్లి కార్యక్రమంలో భాగంగా శివరాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద బాబుల్‌రెడ్డి నగర్ వాసులు, బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. రైల్వే గేటుకు అడ్డంగా కూర్చొని ప్రహారీ గోడను తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.వెంకటేశ్ మాట్లాడుతూ.. బాబుల్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు అనేక మంది ఈ దారినే ఉపయోగిస్తుంటారని తెలిపారు. స్కూళ్లు, కాలేజీలు, ఆఫీసులకు ఈ దారి నుంచే వెళ్తుంటారని.. ఇప్పుడు గోడ కట్టడం వల్ల పిల్లలు, మహిళలు, రోగులు రోడ్డు



దాటడానికి ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. బాబుల్‌రెడ్డి నగర్‌లోని పిల్లలు స్కూళ్లకు వెళ్లాలంటే మూడు కిలోమీటర్ల తిరిగి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి పలు మార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ పట్టించుకోవడం లేద ని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులంతా కలిసి ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తు న్నారని.. అందుకే స్థానిక ప్రజలతో కలిసి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులం ఆందోళనకు దిగామన్నారు. ఈ ప్రహారీ గోడ వల్ల ఎవరికీ లాభం లేదని ఎస్.వెంకటేశ్ తెలిపారు. అధికారులు అత్యుత్సాహంతో ఈ గోడను నిర్మించారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి ఈ గోడను కూల్చివేసి, గతంలో మాదిరి ప్రజలకు రాకపోకలు కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# వచ్చే నెల 6 నుంచి శంకర్‌నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవతామూర్తుల విగ్రహా పునఃప్రతిష్ట

**అంబర్‌పేట, మే 25 :** వచ్చే నెల జూన్ 6 నుంచి 8 వ తేదీ మూడు రోజుల పాటు అంబర్‌పేట, శంకర్‌నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ ముత్యాలమ్మ, శ్రీనల్లపోచమ్మ దేవతామూర్తుల విగ్రహాల పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ తెలిపింది. ఈ మేరకు కమిటీ చైర్మన్ రావుల ప్రదీప్, అధ్యక్షుడు ఎ.బ్రహ్మాచారి విగ్రహ ప్రతిష్టాపన వివరాలను ఆదివారం మీడియాకు తెలిపారు. జూన్ 6వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు ఊరేగింపు, సాయంత్రం 5.30కు గణపతిపూజ, పుణ్యహవచనము, దీక్షాస్వీకారం, రక్షాబంధనం, అంకురార్పణ ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. జూన్ 7వ తేదీన ఉదయం 8 గంటల నుంచి శాంతి పాఠం, మూలమంత్ర హోమాలు, వాస్తు పూజ, సాయంత్రం లలితా సహస్రనామ పారాయణం, హోమం, మంత్రపుష్పం తదితర



పూజా కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. జూన్ 8వ తేదీన ఆదివారం ఉదయం 7 గంటల నుంచి శాంతి పాఠం, హోమం, మహాపూర్ణాహుతి, యంత్ర ప్రతిష్ట, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, దిష్టికుంభము, మహా కుంభ సంప్రోక్షణ, అనంతరం రేణుక ఎల్లమ్మ(జమదగ్ని) శాంతి కళ్యాణం, నెదురు బోనాలు, పండిత సన్మానం, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. అలాగే జూన్ 10వ తేదీ మంగళవారం అమ్మవార్లకు బోనాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# ఇలాంటివి సహించలేం'.. సోదరుడు తేజ్ ప్రతాప్ బహిష్కరణపై తేజస్వి యాదవ్

**పాట్నా:** బీహార్‌కు చెందిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ తన పెద్ద కుమారుడైన తేజ్ ప్రతాప్ యాదవ్‌ను పార్టీతో పాటు కుటుంబం నుంచి బహిష్కరించారు. ఫేస్‌బుక్‌లో ఒక మహిళ ఫొటో షేర్ చేసి ఆమెతో 12 ఏళ్ల అనుబంధం గురించి బయటపెట్టిన తేజ్ ప్రతాప్‌పై ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఆర్జేడీలో కీలకంగా వ్యవహరించే లాలూ రెండో కుమారుడు తేజస్వి యాదవ్ ఈ సంఘటనపై స్పందించారు. తన సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పెద్దవాడని, సొంత నిర్ణయాలు తీసుకునే హక్కు ఆయనకు ఉందని తెలిపారు. ఆర్జేడీలో కీలకంగా వ్యవహరించే లాలూ రెండో కుమారుడు తేజస్వి యాదవ్ ఈ సంఘటనపై స్పందించారు. తన సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పెద్దవాడని, సొంత నిర్ణయాలు తీసుకునే హక్కు ఆయనకు ఉందని తెలిపారు. అయితే బహిష్కరణపై



తండ్రి నిర్ణయం చెల్లుతుందని చెప్పారు. అయితే తన సోదరుడి బహిష్కరణపై తండ్రి తీసుకున్న నిర్ణయం చెల్లుతుందని చెప్పారు. ఇలాంటి వాటిని పార్టీ సహించదని అన్నారు. బీహార్ ప్రజల కోసం తాము అంకితభావంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, తన ఫేస్‌బుక్ పేజీ హ్యాక్ అయిందని తేజ్ ప్రతాప్ యాదవ్ తెలిపారు. అయితే నైతిక విలువలను విస్మరించినందుకు తన కుమారుడ్ని పార్టీతో పాటు కుటుంబం నుంచి బహిష్కరించినట్లు లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. 'నా పెద్ద కొడుకు కార్యకలాపాలు, ప్రజా ప్రవర్తన, బాధ్యతారహిత ప్రవర్తన మా కుటుంబ విలువలు, సంప్రదాయాలకు అనుగుణంగా లేవు. అందువల్ల, పైన పేర్కొన్న పరిస్థితుల కారణంగా, నేను అతడ్ని పార్టీ, కుటుంబం నుంచి తొలగిస్తున్నా. ఇక నుంచి పార్టీ, కుటుంబంలో అతడికి ఎలాంటి పాత్ర ఉండదు. అతడ్ని ఆరు సంవత్సరాల పాటు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నా' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# అనుమానంతో భార్యపై హత్యాయత్నం.. భర్త అరెస్ట్

**బంజారాహిల్స్, మే 25 :** అనుమానంతో భార్యను కత్తితో నరికి చంపేందుకు యత్నించిన భర్తను ఫిలింనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. తూర్పు గోదావరి జిల్లా అగ్రహారం ప్రాంతానికి చెందిన ఏ.అప్పలరాజు (51) అనే వ్యక్తి సినీ పరిశ్రమలో డ్రైవర్‌గా పనిచేస్తూ ఫిలింనగర్‌లోని జానీజైల సింగ్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతడికి భార్య వెంకటరమణమ్మ(40)తో పాటు ఇద్దరు పిల్లలున్నారు. భార్య కూడా షూటింగ్ పనుల్లోకి వెళ్తుంటుంది. కాగా తన భార్య వేరొకరితో స్నేహంగా ఉంటుందన్న అనుమానం పెంచుకున్న అప్పలరాజు తరచూ ఆమెతో గొడవపడేవాడు. ఈ క్రమంలో ఆమెను ఎలాగైనా అంతం చేయాలనే లక్ష్యంతో 15 రోజుల క్రితం సొంతూరుకు వెళ్లి కొబ్బరి బోండాలు కొట్టే కత్తిని కొనుక్కుని వచ్చాడు. శనివారం రాత్రి భార్యతో ఇదే విషయంలో గొడవపడ్డాడు. ముందుగా వేసుకున్న ప్లాన్




ప్రకారం గొడవ పెద్దవగానే కత్తితో నరికేందుకు ప్రయత్నించడంతో అప్రమత్తమైన వెంకట రమణమ్మ చేతి అడ్డం పెట్టడంతో తీవ్రగాయాల య్యాయి. దీంతో మరోసారి దాడికి యత్నిం చడంతో ఇంట్లోంచి బయటకు పరుగులు పెట్టింది. ఆమెను చంపేందుకు ప్రయత్నిస్తున్న అప్పలరాజును స్థానికులు అడ్డుకున్నారు. ఈ మేరకు బాధితురాలు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు

# ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలు పరిష్కరించాలి

**మక్తల్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం మక్తల్ మండలం కాట్రేవ్‌పల్లి గ్రామంలో భూములు ( %ఘఖఅస ాశీంఱఅస్త్ర%) కోల్పోతున్న రైతుల సమస్యలు పరిష్కరించాలని గ్రామ రైతులు ఎంపీ డీకే అరుణకు( %వీూ ఱఖ ాతీబఱఖ% ) వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ అధికారులురైతులకు ఎలాంటి సమాచారం అందించకుండానే భూసేకరణ సర్వేలు చేపడుతున్నారని ఆమెకు ఫిర్యాదు చేశారు. భూ బాధితులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ చేపడుతున్న నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో కాట్రపల్లి గ్రామ శివారులో మిగిలి ఉన్న 90 నుంచి 100 ఎకరాల వరకు ప్రాజెక్టు నిర్మాణంలో రైతులు భూములు కోల్పోతున్నారని వివరించారు. తమతో సంప్రదించకుంటానే భూ సేకరణకు పూనుకోవడం విచారకరమని ఆరోపించారు. సర్వేలు



చేపట్టి తప్పుల తడకలుగా నోటీసులను అందజేస్తున్నారని వెల్లడించారు. గతంలోనూ భూత్పూర్ రిజర్వాయర్ నిర్మాణంలో గ్రామానికి చెందిన 300 ఎకరాల రైతులు భూమి కోల్పోయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలి ఉన్న భూమిలో ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం భూసేకరణ చేపడితే గ్రామంలో రైతులకు ఏమాత్రం వ్యవసాయం చేసుకోవడానికి లేకుండా పోతుందని వాపోయారు. స్పందించిన ఎంపీ నారాయణపేట ఆర్డీవో రామచందర్‌కు సెల్‌ఫోన్‌లో మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతనే, తదుపరి పనులను చేపట్టాలని ఎంపీ సూచించారు. ఎంపీకి వినతిపత్రం ఇచ్చిన వారిలో కాట్రేపల్లి గ్రామానికి చెందిన భూ బాధిత రైతులు కేశవులు, శ్రీనివాస్, రవికుమార్, జిలాని, రాజు, బాలయ్య, రాములు గౌడ్, అంజప్ప, నాగేష్, సాయి బన్న, రాములు, నారాయణతోపాటు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టును ఖండిస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా


**పెద్దమందడి :** సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రశ్నించినందుకు అర్ధరాత్రి బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. పెద్దమందడి మండలంలోని దొడగుంటపల్లి గ్రామానికి చెందిన సురేష్ కుమార్,కొండన్నను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించినంతా మాత్రన అరెస్టు చేయడం తగదని అన్నారు. పోలీసులు కాంగ్రెస్నాయకుల కోసం పని



చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకు సోషల్ మీడియాను తప్పుగా వాడుకుంటే వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు బీఆర్ఎస్ భయపడేదే లేదని అన్నారు. కార్యక్రమంలో పెద్దమందడి గ్రామ అధ్యక్షులు సేనాపతి, సింగిరెడ్డి కురుమూర్తి, పురుషోత్తం రెడ్డి, సంజీవరెడ్డి, రాజు, వెంకట్ రెడ్డి ఉన్నారు.

# ఉక్రెయిన్‌పై డ్రోన్‌లు, క్షిపణులతో రష్యా భీకర దాడులు

**ఉక్రెయిన్-రష్యా** దేశాల మధ్య ఒకవైపు యుద్ధ ఖైదీల మార్పిడి జరుగుతుంటే మరోవైపు యుద్ధం (%ఔఱతీ%) జరుగుతోంది. ఇరుదేశాల మధ్య పరస్పర దాడులకు మాత్రం అడ్డుకట్ట పడటంలేదు. ఆదివారం వందలాది మంది సైనికులు, పౌరులను విడిచిపెట్టిన రష్యా.. అంతకు కొన్ని గంటల ముందే ఉక్రెయిన్‌పై భీకర దాడులకు తెగబడింది. ఏకంగా 298 డ్రోన్‌లు, 69 క్షిపణులతో దాడికి పాల్పడింది. రష్యా తాజా దాడుల్లో 12 మంది మృతిచెందారు. మూడేళ్ల యుద్ధంలో ఒకేసారి ఈ స్థాయిలో డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేయడం ఇదే తొలిసారని ఉక్రెయిన్ సైనిక వర్గాలు వెల్లడించాయి. కాగా యుద్ధ ఖైదీల అప్పగింతలో భాగంగా శుక్రవారం ఇరుదేశాలు 390 మంది చొప్పున యుద్ధ ఖైదీలను మార్పిడి చేసుకోగా.. శనివారం 307 మంది చొప్పున మార్పిడి చేసుకున్నాయి. తాజాగా ఆదివారం 303 మంది చొప్పున సైనికులను పరస్పరం అప్పగించుకున్నట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. అయితే ఈ ప్రకటన రాకముందు ఉక్రెయిన్‌లోని కీవ్‌తోపాటు ఇతర ప్రాంతాలపై మాస్కోభీకర దాడులు చేసింది. ఒకేరోజు 69 క్షిపణులు, 298 డ్రోన్లతో



విరుచుకుపడింది. వీటిలో ఇరాన్ రూపొందించిన షాహెద్ డ్రోన్లు కూడా ఉన్నట్లు సమాచారం. మొత్తంగా ఈ దాడుల్లో 12 మంది చనిపోగా అనేకమంది గా య ా ల పా ల య్యా ర ు . ఉక్రెయిన్‌లోని 30 నగరాలు, గ్రామాలపై ఉద్దేశపూర్వక దాడులు జరిగాయని అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. తాజా దాడి నేపథ్యంలో రష్యాపై ఆంక్షలు విధించాలని పాశ్చాత్య దేశాలను అభ్యర్థించారు. రష్యా నాయకత్వంపై బలమైన ఒత్తిడి తీసుకువస్తే తప్పితే ఈ దారుణాలకు అడ్డుకట్ట వేయలేమని పేర్కొన్నారు.

# రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ఘట్ కేసర్, మే 25:** రైలు ఢీకొని గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఘట్ కేసర్ రైల్వే స్టేషన్ పరిధి యంనంపేట్ సమీపంలో ఇవాళ జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఘట్ కేసర్ రైల్వే స్టేషన్ పరిధి యంనంపేట్ సమీపంలో రైలు పట్టాల పక్కన నడుస్తున్న ఒక వ్యక్తి(60)ని గోల్కొండ ఎక్స్ ప్రెస్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదు. మృతుడు ప్యాంట్ మాత్రమే ధరించి ఉన్నాడని, ఎత్తు 5.6 అడుగులు, చామని ఛాయ రంగు, బట్టతల, తెల్లని గడ్డంతో ఉన్నట్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసినవారు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్ ఇన్ స్పెక్టర్ 8712658581, దర్యాప్తు అధికారి 9666 280808 లను సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుపుతున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు తెలిపారు.


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గాల్లోకి కాల్పులతో భయాందోళన.. ఆరుగురు పోలీసులు సస్పెండ్



**పాట్నా:** పార్కింగ్ వివాదం నేపథ్యంలో కారులో ఉన్న వ్యక్తులు గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ శబ్దం విన్న ఏడీజీ సెక్యూరిటీ గార్డు కూడా గాల్లోకి కాల్పులు జరిపాడు. ఈ కాల్పులకు స్థానికులు భయాందోళన చెందారు. అయితే విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు ఆరుగురు పోలీసులను సస్పెండ్ చేశారు. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. శనివారం సాయంత్రం బోరింగ్ కెనాల్ రోడ్డు ప్రాంతంలో పార్కింగ్ విషయంపై వివాదం జరిగింది. దీంతో ఎస్‌యూవీలో ఉన్న వ్యక్తులు గాలిలోకి కాల్పులు జరిపారు.కాగా, శాంతిభద్రతల అదనపు ఏడీజీ పంకజ్ దరాద్ ఆ సమయంలో సమావేశం నుంచి తిరిగి వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో కాల్పుల శబ్దం విన్న వెంటనే ఆయన అలెర్ట్ అయ్యారు. ఆ ప్రాంత పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చారు. ఏడీజీ సెక్యూరిటీ కూడా గాల్లోకి కాల్పులు జరిపాడు. దీంతో గాలిలోకి కాల్పులు జరిపిన వాహనంలోని వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు.మరోవైపు ఆ ప్రాంతంలో భయాందోళనలు రేపిన ఈ సంఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు స్పందించారు. గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత నంబర్ ప్లేట్ లేని వాహనంలో పారిపోయిన వారి కోసం వెతుకుతున్నారు. అలాగే విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఆరుగురు పోలీసులను సస్పెండ్ చేశారు. ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు మహిళా కానిస్టేబుల్స్‌లో సహా ముగ్గురు కానిస్టేబుళ్లు సస్పెండ్ అయిన వారిలో ఉన్నట్లు పోలీస్ అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

# 'వాళ్లెవరో నాకు తెలియాలి'.. హార్వర్డ్ వర్సిటీలో విదేశీ విద్యార్థులపై ట్రంప్



**అమెరికా** లోని హార్వర్డ్ విశ్వవిద్యాలయం లో మొత్తం 31 శాతం మంది విదేశీ విద్యార్థులు ఉన్నారని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తెలిపారు. ఆయా విద్యార్థుల పేర్లు, వారి దేశాల వివరాలు తమకు అందజేయాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ట్రూత్ సోషల్ లో ఒక పోస్టు పెట్టారు. ఇదిలావుంటే హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులను చేర్చుకోవడానికి ఉన్న అనుమతిని రద్దు చేస్తూ ట్రంప్ కొన్ని రోజుల క్రితం నిర్ణయం తీసుకున్నారు. అయితే అక్కడి ఫెడరల్ న్యాయమూర్తి దాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ ఆదివారం ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. మొత్తం 31 శాతం మంది విదేశీ విద్యార్థులున్నారనే విషయాన్ని హార్వర్డ్ ఎందుకు చెప్పడం లేదని ట్రంప్ ప్రశ్నించారు. వారిలో అమెరికా వ్యతిరేక దేశాల నుంచి వచ్చిన వాళ్లూ ఉన్నారని, ఆయా దేశాలు వారి విద్యార్థుల చదువు కోసం ఎలాంటి సొమ్ము చెల్లించడం లేదని, ఆ విదేశీ విద్యార్థుల వివరాలు తాము తెలుసుకోవాలనుకుంటున్నామని పేర్కొన్నారు. హార్వర్డ్ యూనివర్సిటీకి తాము బిలియన్ డాలర్లు చెల్లించామని తెలిపారు. హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థుల వివరాలు తెలుసుకోవాలనే మా అభ్యర్థన సరైనదేనని, తమకు ఆ విద్యార్థుల పేర్లు, దేశాల వివరాలు కావాలని అన్నారు.లేదంటే మీ దగ్గర ఉన్న రూ.442 కోట్లనే ఉపయోగించుకోవాలని, డబ్బు కోసం ఫెడరల్ ప్రభుత్వానికి ఎలాంటి విజ్ఞప్తులు చేయొద్దని హార్వర్డ్ యూనివర్సిటీకి హెచ్చరిక చేశారు. కాగా హార్వర్డ్ యూనివర్సిటీకి అందించే నిధుల్లో ట్రంప్ ఇటీవల కోత విధించారు. ఈ గురువారం ఏకంగా విదేశీ విద్యార్థులను చేర్చుకోవడానికి ఉన్న అనుమతిని రద్దు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ట్రంప్ చర్య అనైతికమని, నిబంధనల ఉల్లంఘన అని పేర్కొంది. ఒక్క సంతకంతో వర్సిటీలోని పావు వంతు మందిని తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కోర్టుకు తెలిపింది. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి.. ట్రంప్ నిర్ణయాన్ని నిలుపుదల చేస్తూ ఆదేశాలు జారీచేశారు.

# ఛార్జింగ్ కేంద్రంలో అగ్నిప్రమాదం ఇద్దరు యువకులు సజీవ దహనం



**న్యూఢిల్లీ:** ఎలక్ట్రిక్ ఆటో ఛార్జింగ్ కేంద్రంలో అగ్నిప్రమాదం జరిగింది. ఇద్దరు యువకులు సజీవ దహనమయ్యారు.మరో నలుగురికి కాలిన గాయాలయ్యాయి. వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. షాహ్దారాలోని రామ్ నగర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ ఆటోల కోసం ఛార్జింగ్ పాయింట్ ఉన్నది. అలాగే వాహనాల పార్కింగ్‌తోపాటు గోడౌన్‌గా, చెరకు రసం యంత్రాలను ఉంచే స్టోరేజ్ హౌస్‌గా చిన్న షెడ్‌ను వినియోగిస్తున్నారు కాగా, ఆదివారం ఉదయం 6.40 గంటల సమయంలో ఆ షెడ్‌లో మంటలు చెలరేగాయి. ఈ సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. గంటకుపైగా శ్రమించి మంటలను ఆర్పివేశారు. రాత్రి అక్కడ నిద్రించిన 19 ఏళ్ల బ్రిజేష్, 18 ఏళ్ల మణిరామ్ అగ్నిప్రమాదంలో సజీవ దహనమైనట్లు గుర్తించారు. కాలిన గాయాలైన మరో నలుగురిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎలక్ట్రిక్ ఆటోకు ఛార్జింగ్ చేస్తున్నప్పుడు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అనుమానిస్తున్నారు.మరోవైపు అగ్నిప్రమాదంలో మరణించిన ఇద్దరితోపాటు కాలిన గాయాలైన నలుగురు యువకులు పలు రాష్ట్రాలకు చెందిన వారని పోలీసులు తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల్లో చెరకు రసం అమ్ముతూ అక్కడి షెడ్‌లో నివసిస్తున్నారని చెప్పారు. ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా గోడౌన్ నిర్వహిస్తున్న వినోద్ రాథోడ్‌ను అరెస్టు చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. ఈ అగ్ని ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# అంగన్‌వాడీ పోస్టులు భర్తీ చేసేదెప్పుడో.. సర్కారు మాటలు నీటి మూటలేనా?



**కరీంనగర్ కలెక్టరేట్, మే 25:** ప్రజారోగ్య పరిరక్షణ, ఆరేళ్లలోపు చిన్నారుల్లో విద్య అవగాహన కల్పించడంలో కీలకంగా మారిన అంగన్‌వాడీ కేంద్రాల్లో నెలకొన్న ఖాళీలను గుర్తించాం. వాటిని త్వరలోనే భర్తీ చేయబోతున్నాం. సాధ్యమైనంత తొందరలో నోటిఫికేషన్ విడుదల చేస్తాం. వచ్చే విద్యా సంవత్సరానికల్లా ఈ ప్రక్రియ పూర్తి చేసి, కేంద్రాలను మరింత బలోపేతం చేస్తాం. అంగన్‌వాడీల లక్ష్యం నెరవేర్చుతామని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కొద్దినెలల క్రితం పత్రికా ముఖంగా ప్రకటించారు. దీంతో, నిరుద్యోగ మహిళలతో పాటు ఆ శాఖ అధికారులు, జిల్లాల్లోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల్లో కూడా సంతోషం వెల్లివిరిసింది. ఇన్నాళ్లుగా తాము పడుతున్న బాధలనుంచి, త్వరలోనే విముక్తి లభించబోతుందనే సంబురంలో టీచర్లు, ఆయాలు ఉన్నారు. అయితే, ఈ ప్రకటన చేసి నెలలు గడుస్తున్నా, వేసవి సెలవులు ముగింపు దశకు వస్తున్నా, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి గడువు సమీపిస్తున్నా ఇప్పటివరకు ఆ ప్రకటన కార్యరూపం దాల్చలేదు. ఖాళీల భర్తీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉండటంతో మంత్రి మాటలు నీటి మూటలేనా? అనే వ్యాఖ్యలు నిరుద్యోగ మహిళల నుంచి వస్తున్నాయి. పోస్టుల భర్తీపై చేసిన ప్రకటన మాటలకే పరిమితమవుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ప్రకటన కార్యరూపం దాల్చేదెప్పుడో.. లక్ష్యం నెరవేరేదెన్నడో అనే చర్చ జిల్లాలో కొనసాగుతున్నది.కరీంనగర్ జిల్లాలో నాలుగు ప్రాజెక్టులు కరీంనగర్ జిల్లాలో నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. ఇవి కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, గంగాధర, హుజురాబాద్ లో ఉన్నాయి. 12 వేల మంది దాకా చిన్నారులు, 9 వేల మందికి పైగా గర్భిణులు, బాలింతలు ఉన్నారు. నాలుగు ప్రాజెక్టుల పరిధిలో 720 మంది వరకు అంగన్‌వాడీ టీచర్లు పనిచేస్తున్నారు. వీటిలో టీచర్ పోస్టులు 21, ఆయా పోస్టులు 43, హుజురాబాద్ లో 18 %-% 73, కరీంనగర్ రూరల్ లో 13 %-% 60, కరీంనగర్ అర్బన్ లో 17 %-% 24 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఉన్నతాధికారులకు పంపిన నివేదిక ద్వారా తెలుస్తుంది. మరికొన్ని కేంద్రాల్లో టీచర్, ఆయా రెండు పోస్టులు కూడా ఖాళీగానే కొనసాగుతున్నట్లు సమాచారం. అయితే, ఖాళీలున్న కేంద్రాలన్నీ సమీప కేంద్రాల్లోని టీచర్లకు అదనపు బాధ్యతలు అప్పగించటంతో, అనేక ఇబ్బందులెదుర్కొంటున్నట్లు టీచర్లు, ఆయాలు వాపోతున్నారు.నిత్యం వారు పోషణ ట్రాకర్‌లో పిల్లల వివరాలు ఆన్‌లైన్ చేయడం, చదువు చెప్పడం, వంట చేసి భోజనం వడ్డించడం, ఆరోగ్య, ఇతర సర్వే బాధ్యతలు కూడా నిర్వహిస్తుండగా, తమ కేంద్రంలోని పనులు తాము చేసుకోవడానికే తల ప్రాణం కాళ్ళ వద్దకొస్తుండగా, టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న కేంద్రాల నిర్వహణ బాధ్యతలు కూడా పక్క కేంద్రాల టీచర్లకు అప్పగించడంతో తమపై అదనపు పనిభారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా పోస్టులు ఖాళీగా ఉన్న కేంద్రాల్లో టీచర్లే ఆ భారాన్ని మోస్తుండగా, ఇప్పటికే తమ పరిస్థితి పేణంపై వేగుతున్న చందంగా ఉండగా, అదనపు భారంతో పొయ్యిలో పడ్డట్లుగా మారుతుందంటున్నారు. కాగా, అంగన్‌వాడీ టీచర్ పోస్టులు గతంలో పదో తరగతి అర్హతతో భర్తీ చేసేది. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ పోస్టులకు విద్యార్హతను పెంచింది. అంగన్‌వాడీ టీచర్‌తోపాటు ఆయాలుగా ఉద్యోగాలకు నియమితులయ్యే వారు కనీసం ఇంటర్ ఉత్తీర్ణత, 18-25 ఏళ్ళ వయసు కలిగి ఉండాలనే నిబంధన పెట్టడం మహిళల్లో అసంతృప్తి రగులుతోంది. ఖాళీల్లో 50 శాతం ఆయాలకు ఉద్యోగోన్నతి కల్పించి భర్తీ చేయాల్సి ఉండగా, ఇందుకోసం ఇన్‌సర్వీస్ పూర్తి చేసి ఉండాలంటూ పేర్కొనడంతో ఆయాల్లో ఆగ్రహావేశాలు పెల్లుబికుతున్నాయి. వీటన్నీటికి పరిష్కారాలు చూపుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు వెంటనే సన్నాహాలు చేపట్టాలని మహిళలు కోరుతున్నారు.ఖాళీలు గుర్తించాం.. నోటిఫికేషన్ రాగానే భర్తీ చేస్తాం జిల్లాలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పోస్టుల భర్తీ కోసం ఖాళీలు గుర్తించామని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి అన్నారు. రాష్ట్ర కమిషనరేట్ నుంచి నోటిఫికేషన్ రాగానే పోస్టులను భర్తీ చేస్తాం. ఆయాలు లేని కేంద్రాల్లో టీచర్లే పనిచేస్తున్నారు. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లకు అదనపు బాధ్యతలు అప్పగించాం. అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసే క్రమంలో నూతన మార్గదర్శకాల రూపకల్పన జరుగుతున్నది. ఇది పూర్తి కాగానే నోటిఫికేషన్ వెలువడే అవకాశాలున్నట్లు ఉన్నతాధికారుల ద్వారా తెలుస్తున్నది. ఇప్పటికే ఖాళీల వివరాలు ఉన్నతాధికారులకు పంపామని చెప్పారు.

# పెళ్లి బృందంపై దాడి చేసి.. వరుడ్ని కిడ్నాప్ చేసిన డ్యాన్సర్లు



**పాట్నా:** వివాహ వేడుకలో డ్యాన్స్ చేసే బృందం పెళ్లి కుటుంబాలపై దాడి చేశారు. అక్కడి వారిని భయభ్రాంతులకు గురి చేశారు. చివరకు పెళ్లి మండపం నుంచి వరుడ్ని కిడ్నాప్ చేశారు. (%ఖుఅవెతీం ఎఅఎఖుఙూ స్త్రతీశీశీఎ%) ఫిర్యాదు అందుకున్న పోలీసులు కిడ్నాపర్లను పట్టుకుని వరుడ్ని విడిపించారు. బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం తెల్లవారుజామున సాధు చౌక్‌లోని పెళ్లి మండపంలో ఒక జంటకు వివాహం జరుగుతున్నది. పెళ్లి వేడుకలో సాంప్రదాయ నృత్యం చేసే 'లౌండా నాచ్ పార్టీ'కి చెందిన కళాకారులు డ్యాన్స్ చేశారు. ఈ సందర్భంగా చెలరేగిన వివాదం ఘర్షణకు దారితీసింది.కాగా, అంతా పెళ్లి హడావుడిలో ఉండగా డ్యాన్సర్లు తమపై దాడి చేసి కొట్టారని వధూవరుల కుటుంబాలు వాపోయాయి. పెళ్లికుమారుడితోపాటు పెళ్లికుమార్తెను, మహిళలను కూడా కొట్టారని, నగలతో పాటు విలువైన వస్తువులను దోచుకున్నారని ఆరోపించారు. వరుడ్ని కిడ్నాప్ చేసి వాహనంలో ఎక్కించుకుని తీసుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.మరోవైపు పోలీసులు అక్కడకు చేరుకున్నారు. డ్యాన్సర్లు కిడ్నాప్ చేసిన వరుడి కోసం విస్తృతంగా వెతికారు. ఏడు గంటల తర్వాత జామో ప్రాంతంలో వారు ఉన్నట్లు గుర్తించారు. డ్యాన్స్ బృందం చెర నుంచి వరుడ్ని విడిపించారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే డబ్బు విషయంపై పెళ్లి కుటుంబాలు, డ్యాన్సర్ల మధ్య ఘర్షణ వల్ల ఈ సంఘటన జరిగిందని పోలీస్ అధికారి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# అనారోగ్యంతో బావిలో పడి మహిళ మృతి

**సిర్పూర్(యూ) :** ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ( యూ ) మండలం ధనోరా గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో పడి మహిళ మృతి చెందింది . జైనూర్ సీఐ రమేష్ , సిరిపూర్ ఎస్సై గంగారం తెలిపిన వివరాల ప్రకారం.. లింగాపూర్ మండలం గుంనూరు గ్రామానికి చెందిన కనక జానుబాయి (58) అనే మహిళ అనారోగ్యం కారణంతో గురువారం ఇంటి నుంచి ఎవరికి తెలియకుండా బయటకు వెళ్లిపోయిందన్నారు.కుటుంబ సభ్యులు మూడు రోజులుగా వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. ఆదివారం ధనూర గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు వ్యవసాయ బావిలో మహిళ పడి మృతి చెంది ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించామని తెలిపారు. మృతురాలి భర్త జంగు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మళ్లీ రోడ్లపై ప్రత్యక్షమైన డస్ట్‌బిన్‌లు.
## పెరుగుతున్న పారిశుద్ధ్య సమస్య



**ముషీరాబాద్, మే 25 :** బస్తీ ప్రధాన కూడళ్లలో మళ్లీ డస్ట్‌బిన్‌లు ప్రత్యక్షమవుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడళ్లలోని చెత్తకుప్పలు, డస్ట్ బిన్‌లను తొలగించి డస్ట్ బిన్ ఫ్రీ సిటీగా మారిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. కూడళ్లలో డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ఇష్టమొచ్చినట్లుగా చెత్త పడేసి వెళ్తున్నారు. దీంతో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోతుంది. గతంలో హైదరాబాద్ మహానగరాన్ని డస్ట్ బిన్ ఫ్రీ సిటీగా చేయడానికి జీహెచ్‌ఎంసీ అధికారులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా ఇంటింటికీ వెళ్లి చెత్తనే సేకరించారు. అనంతరం కూడళ్లలో డంపింగ్ పాయింట్లను తీసేశారు. డస్ట్ బిన్లను తొలగించి అయా ప్రాంతాలను శుభ్రం చేసి, ఆ ప్రాంతాల్లో ముగ్గులు వేసి, చెత్త రహిత ప్రాంతాలుగా మైక్‌ల్లో ప్రచారం చేసి బస్తీలు, కాలనీలను చెత్త రహిత కాలనీలుగా తీర్చిదిద్దారు. ఇటీవల జీహెచ్‌ఎంసీ మళ్లీ డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయడం వల్ల పారిశుద్ధ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇంతవరకు చెత్త రహిత ప్రాంతాలుగా ఉన్న బస్తీలో మళ్లీ పారిశుద్ధ్య సమస్య కనిపిస్తుంది. డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఇష్టం వచ్చినట్లు చెత్తబడిచేస్తున్నారు. ఆటోరిక్షాలు, రిక్షాలకు వేయాల్సిన చెత్త డస్ట్ బిన్లలో పడవేస్తున్నారు. ఇటీవల జీహెచ్‌ఎంసీ డస్ట్ బిన్ల కొనుగోలు చేసి పలుబస్తీలో ఏర్పాటు చేసింది. దీనివల్ల పారిశుధ్య సమస్యలు ఏర్పడుతున్నాయి.

# ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి..
## కార్యకర్తలకు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సూచన




**మన్సూరాబాద్, మే 25:** పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే వారికి ఏదో ఒక సమయంలో సముచిత స్థానం దక్కుతుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్వీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. పాండుగౌడ్ ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ పరిధి మోహన్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలు, నాయకులు ఐక్యతతో ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కొత్తపేట డివిజన్‌లో పార్టీ ఎంతో బలోపేతంగా ఉందని తెలిపారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టే విధంగా నాయకులు కృషి చేయాలని సూచించారు.

# తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర
## ఉపాధ్యక్షుడిగా వీరబోగ వసంతరాయలు



**మన్సూరాబాద్, మే 25:** ఎల్బీనగర్ కు చెందిన సామాజిక కార్యకర్త, డాక్టర్ వీరభోగ వసంతరాయలు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లాపు దుర్గారావు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్బీనగర్‌లో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ వసంతరాయలుకు నియామక పత్రాన్ని అందజేశారు. ప్రముఖ వైద్యులు, సామాజిక కార్యకర్త, డాక్టర్ వీరభోగ వసంతరాయలు బీసీల హక్కుల సాధన కోసం ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా డాక్టర్ వసంత రాయులు మాట్లాడుతూ.. బీసీ కులాలను ఐక్యం చేసి వారి హక్కుల కోసం పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కరుడు, కోశాధికారి పసుపులేటి కర్ణాకర్, ఉపాధ్యక్షులు రాణా నాగేష్ సింగ్, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ గోగుల స్వామి, ఎల్బీనగర్ నియోజకవర్గం సభ్యులు దీకొండ గోపాల్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ శ్రీశైలం హైవేపై జింక మృతి



**కందుకూరు, మే 25 :** రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్ర జంతువు జింక మృతి చెందింది. హైదరాబాద్ శ్రీశైలం రహదారిపై మండల పరిధిలోని రాచులూరు గేటు సమీపంలో గల పెద్దమ్మ గుడి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో జింక మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతి చెందిన జింక రోడ్డుపై పడి ఉండడంతో సమాచారం అందుకున్న గుమ్మడవెల్లి ఫారెస్ట్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం రాచులూరు పశు వైద్యాధికారి షాహిన్ షేక్‌కు సమాచారం అందజేసి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ ఆయన మృతి చెందినది మగ జింకగా నిర్ధారణ చేసి అనంతరం పోస్టుమార్టం నిర్వహించి ఫారెస్ట్ ఆఫీసర్‌కు అప్పగించారు. అనంతరం ఫారెస్ట్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, గుమ్మడవెల్లి ఫారెస్ట్ భూమిలో పూడ్చిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారుల వెంట వెళ్లే వాహనాలు ఫారెస్ట్ ఉన్నచోట నిదానంగా వెళ్లాలని సూచించారు. ప్రమాదం జరిగిన చోట సీసీ కెమెరాలు ఉన్నట్లయితే వాటిని పరిశీలించి వాహనాన్ని గుర్తిస్తామని ఆయన పేర్కొన్నారు.

# తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
## విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



**రంగాపూర్ :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్యపడవద్దని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పనిచేస్తుందన్నారు. ఎన్నడు లేని విధంగా ఈ రబీ సీజన్లో వరి ధాన్యం అధిక మొత తంలో ఉత్పత్తి అయ్యిందని, 2023 సంవత్సరంలో రబీలో 36 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తే, 2025 సంవత్సరంలో 60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఐరా నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ముక్తార్, కాంగ్రెస్ నాయకులు ఓలాత్రి నారాయణరెడ్డి, ముత్యం రెడ్డి,కండెలభోజన్న,నక్కరాజన్నపాల్గొన్నారు.

# ఉద్యోగాలు సృష్టిస్తున్నట్లు ఫేక్ డాక్యుమెంట్స్ అక్రమంగా
# వీసాల విక్రయం. ఇద్దరు పాకిస్థానీలు అరెస్ట్

**అమెరికా** ఉద్యోగాలు సృష్టిస్తున్నట్లుగా నకిలీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించి అక్రమంగా వీసాలు పొందుతున్న ఇద్దరు కేటుగాళ్ల గుట్టు రట్టయ్యింది. ఇలా అక్రమంగా పొందిన వీసాలను విదేశీయులకు విక్రయించి డబ్బు సంపాదిస్తున్న ఇద్దరు పాకిస్థాన్ జాతీయులను అమెరికా ఎఫ్‌బీఐ అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. ఈ విషయాన్ని ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాశ్ పటేల్ వెల్లడించారు.టెక్సాస్‌లో పాకిస్థాన్‌కు చెందిన అబ్దుల్ హది ముర్షిద్ (39), మహమ్మద్ సల్మాన్ (35) లను ఎఫ్‌బీఐ అధికారులు అరెస్టు చేశారు. వీరు ఉద్యోగాలు సృష్టించినట్లు నకిలీ పత్రాలు సమర్పించి అక్రమంగా వీసాలు పొంది.. వాటిని విదేశీయులకు పెద్ద మొత్తంలో అమ్ముకుంటున్నట్లు గుర్తించారు. నిందితులు ఈబీ-2, ఈబీ-3, హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌లను ఉపయోగించేవారు. అమెరికన్లకే ఉద్యోగాలు ఇస్తున్నట్లు, లేబర్



డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అన్ని నిబంధనలు పాటిస్తున్నట్లున్న నకిలీ ఉద్యోగ ప్రకటనలను పత్రికల్లో పబ్లిష్ చేయించారు. ఒక్కసారి అక్కడి నుంచి అనుమతులు వచ్చిన తర్వాత వారు వీసా కోరుకుంటున్న వారి కోసం గ్రీన్‌కార్డులను మంజూరు చేయాలని అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగాన్ని అభ్యర్థించేవారు.ఇప్పుడు వీరి గుట్టు కాస్త బయట పడటంతో ఎఫ్‌బీఐ అధికారులకు చిక్కారు. విచారణలో ముర్షిద్ చట్టవిరుద్ధంగా అమెరికా పౌరసత్వం పొందేందుకు యత్నించినట్లు తేలింది. వీరు కొన్ని సంవత్సరాల నుంచి ఈ కార్యకలాపాలు సాగిస్తున్నారని ఎఫ్‌బీఐ డల్లాస్ స్పెషల్ ఏజెంట్ ఒకరు తెలిపారు. జాతీయ భద్రతను కాపాడటానికి, ఇమిగ్రేషన్‌కు బలమైన చట్టాలు అవసరమని ఆయన నొక్కి చెప్పారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా కస్టడీకి ఇవ్వాలని అధికారులు కోరారు. దీనిపై ఈ నెల 30న తదుపరి విచారణ జరగనుంది. వీరు దోషులుగా తేలితే దాదాపు 20 ఏళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉన్నట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు.

# మిస్ ఇంగ్లండ్‌తో మిస్‌బిహేవ్.. తెలంగాణ పరువును
# మంటగలిపిన కాంగ్రెస్ సర్కార్: మాజీమంత్రి సబిత

**హైదరాబాద్:** రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ పరువును, భారతదేశ ప్రతిష్టను మంటగలిపిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. హైదరాబాదులో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలపై.. మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ సంచలన వ్యాఖ్యలు చేశారని తెలిపారు. మధ్య వయసు ఉన్న పురుషులను ఆనందపెట్టాలని తమపై ఒత్తిడి తీసుకువచ్చారని, తమను వేశ్య లాగా చూశారంటూ ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ పోటీల నుంచి మధ్యలోనే తప్పుకుని స్వదేశానికి వెళ్లిపోయారని చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన మిస్ వరల్డ్ పోటీల్లో ఇలాంటి ఘటనలు జరగడం.. అది కూడా మన రాష్ట్రంలో జరిగినప్పుడే తెరపైకి రావడం ప్రభుత్వ తీరుపై, నిర్వాహకుల తీరుపై అనేక అనుమానాలను కలిగిస్తున్నదని చెప్పారు.చాలా గ్రాండ్‌గా ఈ వేడుకలు నిర్వహిస్తామని, పోటీదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని, ఈ పోటీలతో పెట్టుబడులు వస్తాయని, యువతకు ఉద్యోగాలు వస్తాయంటూ ప్రగల్భాలు పలికిన



ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు.. మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ ఆరోపణలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం నిర్వాహకులపై చేసిన ఆరోపణ కాదని, మన రాష్ట్ర రాజధానిలో పోటీలు జరుగుతున్నాయి కాబట్టి ఇది మన రాష్ట్ర ప్రతిష్టకు, మన దేశ పరువు, ప్రతిష్టలకు సంబంధించిన విషయమన్నారు. దీనిపై వెంటనే విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.ప్రపంచ దేశాల నుంచి వచ్చిన యువతులను వేధించింది ఎవరు, ఆ వేధింపులకు కారణమైంది ఎవరు?, ఆ వ్యక్తులు ఎవరు అనే విషయాలు బయటకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీనిపై వెంటనే రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించి విచారణ చేపట్టాలన్నారు. అలాగే జాతీయ మహిళా కమిషన్ కూడా ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని, రాష్ట్ర, దేశ పరువు ప్రతిష్టలను కాపాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రపంచ దేశాల నుంచి పోటీల కోసం వచ్చిన యువతులతో అసభ్యంగా ప్రవర్తించిన వారు, వారితో అసభ్యకరమైన పనులు చేయించాలని ప్రయత్నించిన వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించాలన్నారు.

# పేదలకు భారంగా ఇందిరమ్మ ఇండ్లు.. ప్రభుత్వ షరతులతో అవస్థలు

**ఇసుక ఉచితంగా ఇచ్చినా తప్పని రవాణా చార్జీ మోత**
**ఒక్కో లబ్ధిదారుపై దాదాపు రూ.3 లక్షల అదనపు భారం**
**అయినా 600 ఎస్ఎఫ్‌టీతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి**

**హైదరాబాద్,** ఇందిరమ్మ ఇండ్లు వాటి లబ్ధిదారులకు భారంగా మారాయి. రాయితీ ధరలకు స్టీల్, సిమెంట్ ఇప్పిస్తామని ప్రభుత్వం చెప్పిన మాట ప్రకటనకే పరిమితమైంది. ఇంతవరకు అది అమలుకు నోచుకోలేదు. ఇసుకను ఉచితంగా ఇస్తున్నప్పటికీ రవాణా చార్జీలు తడిసి మోపెడవుతున్నాయి. మంజూరు పత్రాలు వచ్చాక లబ్ధిదారులు సొంతగా రూ.2 లక్షల వరకు ఖర్చు చేస్తేగాని మొదటి బిల్లు వచ్చే పరిస్థితి లేదు. దీంతో చాలా మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పట్ల విముఖత చూపుతున్నారు. ఇసుక, ఇటుక, సిమెంటు, స్టీల్ తదితర నిర్మాణ సామాగ్రి ధరలు ఆకాశాన్నంటుతున్న ప్రస్తుత తరుణంలో ఎంత తక్కువ వ్యయంతో ఇల్లు నిర్మించాలన్నా ప్రతి చదరపు అడుగుకు కనీసం రూ.1,200 నుంచి రూ.1,400 వరకు ఖర్చు అవుతున్నది. ఈ లెక్కన 600 చదరపు అడుగుల ఇంటికి దాదాపు రూ.7-8 లక్షల వరకు వెచ్చించాల్సి వస్తున్నది. ప్రభుత్వం మాత్రం ఒక్కో ఇంటికి నాలుగు విడతల్లో మొత్తం రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటించింది. దీంతో లబ్ధిదారులు తొలుత తమ సొంత సొమ్ము ఖర్చు చేస్తేగానీ బిల్లులు మంజూరయ్యే పరిస్థితి లేదు. రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చుచేసి, పునాది వరకు నిర్మించుకుంటే ఆ తర్వాత మొదటి బిల్లు మంజూరవుతుంది. కానీ, లబ్ధిదారులంతా నిరుపేదలు కావడంతో ఒకేసారి ఆ మొత్తాన్ని భరించే పరిస్థితి లేదు. ఐకేపీ కింద రూ.లక్ష వరకు అప్పు ఇప్పిస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆ రుణాలు



చాలామందికి మంజూరు కావడంలేదు. స్టీలు, సిమెంటు రాయితీపై ఇప్పిస్తామన్న ప్రభుత్వ ప్రకటన ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. ఇసుకను ఉచితంగానే ఇస్తున్నప్పటికీ రవాణా కోసం లబ్ధిదారులు ప్రతి టన్నుకు రూ.800 నుంచి రూ.1,000 వరకు చెల్లించాల్సి వస్తున్నది.ప్రభుత్వ షరతులతో అవస్థలు రాష్ట్రవ్యాప్తంగా మండలానికో గ్రామం చొప్పున ప్రభుత్వం 583 గ్రామాల్లో 70,322 ఇండ్లను మంజూరు చేసింది. ఇల్లు మంజూరైన 45 రోజుల్లోగా నిర్మాణ సామాగ్రి సమకూర్చుకోవాలని, 90 రోజుల్లోగా ఇంటి నిర్మాణం పూర్తిచేయాలని షరతులు విధించింది. రెక్కల కష్టంపై జీవించే నిరుపేద లబ్ధిదారులు ఒకేసారి రూ.2 లక్షలు సమకూర్చుకోలేక సతమతమవుతున్నారు. చేతిలో సరిపడా డబ్బులేక, అప్పు ఇచ్చే నాథుడు లేక, ఎలా ముందుకుసాగాలో అర్థంగాక చాలామంది లబ్ధిదారులు ఇండ్ల మంజూరు పత్రాలను పక్కన పడేశారు. ఇప్పటివరకు దాదాపు 18 వేల మంది లబ్ధిదారులు మాత్రమే ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించడం, వారిలో కేవలం 6 వేల మందే పునాదుల వరకు నిర్మాణాలను పూర్తి చేయడం ఇందుకు నిదర్శనం. దీన్నిబట్టే ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు తీరు ఏవిధంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. 600 ఎస్ఎఫ్‌టీ సరిపోదంటున్న లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటి వైశాల్యం 600 చదరపు అడుగులకు మించరాదని, లేకుంటే ఇల్లు రద్దు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిబంధన కూడా చాలామంది లబ్ధిదారులకు ప్రతిబంధకంగా మారింది. ప్రభుత్వ నిబంధన ప్రకారం 70 గజాల్లోపు స్థలంలోనే ఇంటి నిర్మాణం చేపట్టాలి. కానీ, చాలా మందికి అంతకన్నా ఎక్కువ విస్తీర్ణంలో స్థలాలు ఉన్నాయి. కుటుంబసభ్యుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటంతో 600 చదరపు అడుగుల ఇల్లు తమకు సరిపోదని, అంతకన్నా ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతించాలని వారు కోరుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కేంద్ర ప్రభుత్వ పీఎంఏవైతో అనుసంధానం చేయడం, గరిష్ఠంగా 600 చదరపు అడుగుల్లోనే ఇల్లు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిబంధన విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొన్నది.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు తీరు ఒక్కో ఇంటికి ప్రభుత్వం ఇస్తున్నది రూ.5 లక్షలు లబ్ధిదారుకు అవుతున్న ఖర్చు రూ.7.5-8 లక్షలు మొదటి బిల్లు మంజూరయ్యేలోగా (పునాది వరకు నిర్మాణం) లబ్ధిదారు చేయాల్సిన ఖర్చు రూ.1.5-2 లక్షలు ఇప్పటివరకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లు 70,322 అనుమతులు మంజూరైన ఇండ్లు 47,235 నిర్మాణం చేపట్టిన ఇండ్లు 18,000 పునాదుల వరకు నిర్మాణం పూర్తయిన ఇండ్లు 6,000

# మళ్లీ కొవిడ్ టెస్టులు! కరోనా కలకలంతో వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తం

**ఎఅ లక్షణాలుంటే పరీక్షలు**
**చేయించుకోండి వైద్యాధికారుల సూచన**
**వైరస్ ప్రభావం కొంతే.. భయపడాల్సిన**
**పనిలేదంటూ..అభయం**
**10 మంది వైద్యనిపుణులతో గాంధీలో**
**కొవిడ్ కమిటీ ఏర్పాటు**

**బన్సీలాల్‌పేట:** కరోనా కేసులు మరోసారి నమోదవుతుండడంతో వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ప్రస్తుతం వెలుగుచూస్తున్న కరోనా వేరియంట్ పెద్ద ప్రమాదకారి కాకపోయినప్పటికీ ముందు జాగ్రత చర్యగా అనుమానిత లక్షణాలుంటే పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇప్పటికే నగరంలో ఓ పాజిటివ్ కేసు నమోదవడంతో అనుమానితులకు పరీక్షలు జరిపేందుకు వైద్యాధికారులు చర్యలు చేపట్టారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నమోదైన కరోనా కేసును దృష్టిలో పెట్టుకుని జిల్లా పరిధిలో మల్కాజిగిరి ఏరియా హాస్పిటల్, జనరల్ హాస్పిటల్‌లో కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరి తెలిపారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో ఇప్పటికే గాంధీ దవాఖానలో కరోనా పరీక్షలు జరుపుతుండగా, మరో 5 కొవిడ్ టెస్ట్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు జిల్లా, వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు.ప్రస్తుతం జిల్లా పరిధిలో ఎలాంటి కరోనా కేసులు నమోదు కాలేదని, పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికపప్పుడు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో కొండాపూర్ జిల్లా హాస్పిటల్‌తో పాటు వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో




కరోనా పరీక్షలు అందుబాటులో ఉన్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లా పరిధిలో ఎలాంటి పాజిటివ్ కేసులు నమోదు కాలేదని, కేసుల ఆధారంగా కొవిడ్ టెస్ట్ కేంద్రాలను పెంచుతామన్నారు. అనుమానాస్పద లక్షణా లుంటే..అక్కడక్కడ నమోదవుతున్న కరోనా కేసులతో భయపడాల్సిన పనిలేదంటున్నారు వైద్యనిపుణులు. అయితే వైరస్ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులపై కొంత ప్రభావం చూపే అవకా శమున్నందున ఆ రోగులు జాగ్రతలు పాటించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. అంతేకాకుండా కొవిడ్ అనుమానిత లక్షణాలున్నవారు ముందు జాగ్రత్త చర్యగా కరోనా పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎవరికైనా పాజిటివ్ అని నిర్ధారణ జరిగితే వెంటనే వారు స్వీయ ఐసొలేషన్ పాటిస్తూ వైద్యులు సూచించిన మందులు వాడాలని చెబుతున్నారు.కొవిడ్ కమిటీ ఏర్పాటు కొవిడ్ కేసుల వ్యాప్తి నేపథ్యంలో గాంధీ దవాఖాన పాలన యంత్రాంగం అప్రమతంగా ఉన్నదని సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో కొవిడ్ కేసులను ఎదుర్కోవడానికి 10 మంది వైద్య నిపుణులతో ప్రత్యేక కొవిడ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు.అలాగే 60 బెడ్లతో కూడిన 3 కరోనా వార్డులను సిద్ధం చేశామని చెప్పారు. ఇందులో అత్యవసర రోగుల కోసం 15 బెడ్లతో స్పెషల్ వార్డును ఎమర్జెన్సీ విభాగం వెనక ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ కొవిడ్ నిబంధనలు పాటించాలని.. ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలన్నారు.కొవిడ్ కమిటీ ఇదే కొవిడ్ కమిటీ చైర్మన్ గా సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి, నోడల్ ఆఫీసర్‌గా జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ ఎల్ సునీల్ కుమార్ వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కే సునీల్ కుమార్, ఆర్ఎంవో -1 డాక్టర్ శేషాద్రి, పల్మనాలజీ హెచ్‌వోడీ డాక్టర్ కృష్ణమూర్తి, అనిస్థీషియా హెచ్‌వోడీ ఆవుల మురళీధర్.

# ఈసెట్ ఫలితాలు విడుదల
## 93.87 శాతం ఉత్తీర్ణత నమోదు

**హైదరాబాద్, మే 25:** ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో టీజీ ఈసెట్ ఫలితాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలక్రిష్ణ రెడ్డి విడుదల చేశారు. ఈసెట్ ఫలితాల్లో 93.87 శాతం ఉత్తీర్ణత సాధించారు. మెటలార్జికల్ ఇంజినీరింగ్, బీఎస్సీ మ్యాథ్స్, ఫార్మసీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ కుమార్, ఆచార్య చంద్రశేఖర్ పాల్గొన్నారు.బీఎస్సీ మ్యాథ్స్‌లో సంతోష్ కుమార్, కెమికల్ ఇంజినీరింగ్‌లో లెంక తేజ సాయి, సివిల్ ఇంజినీరింగ్‌లో గోల్కొండ నిఖిల్ కౌశిక్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో శ్రీకాంత్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కట్లే రేవతి, ఎలక్ట్రికల్ అండ్



ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో కాసుల శ్రావణి, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్‌లో రాపర్తి చందన, మెకానికల్ ఇంజినీరింగ్‌లో పోతుగంటి కార్తిక్, మెటలర్జికల్ ఇంజినీరింగ్‌లో తోట సుబ్రహ్మణ్యం, మైనింగ్ ఇంజినీరింగ్‌లో కుర్మా అక్షయ, ఫార్మసీలో ఐలి చందన మొదటి ర్యాంకు సాధించారు.

# బండ్లగూడలో వరదలై పారుతున్న డ్రైనేజీలు
## ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు

**బండ్లగూడ, మే 25 :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. చిన్నపాటి వర్షానికే డ్రైనేజీలు వరదలై పారుతున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ప్రజలకు అనేకసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒయాసిస్ అపార్ట్‌మెంటు నుంచి శ్రీ ఎన్‌క్లేవ్, లోనేట విల్లాస్, కావురి హిల్స్ తదితర కాలనీలకు వెళ్లే దారిలో డ్రైనేజీలు పొంగడం నిత్యకృతంగా మారింది. దీంతో ఆ డ్రైనేజీ నీటిలో ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ డ్రైనేజీ సమస్యల కారణంగా అంటువ్యాధులు కూడా



ప్రబలుతున్నాయని చెబుతున్నారు. ఆస్తి పన్నుల వసూలులో ఉన్న శ్రద్ధ, సమస్యలు పరిష్కరించడంలో చూపడం లేదని అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

# జూన్ 8న తెలంగాణ రన్.. మెడల్,
# టీ షర్ట్‌లను ఆవిష్కరించిన స్పీకర్

**అమీర్‌పేట్, మే 25 :** యువతలో శారీరక చురుకుదనంపై అవగాహన కల్పించేందుకు జూన్ 8న నెక్లెస్ రోడ్‌లో తెలంగాణ రన్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అవంతిక కన్‌స్ట్రక్షన్స్ సమర్పణలో తెలంగాణ రన్నర్స్ సొసైటీ, తెలంగాణ ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 8న జరగనున్న తెలంగాణ రన్ ఫినిషర్ మెడల్, టీ షర్ట్‌లను ఆదివారం బేగంపేట్‌లోని హోటల్ హరిత ప్లాజాలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు.ఇందుకు సంబంధించిన వివరాలను తెలంగాణ రన్ సమర్పకులు, అవంతిక కన్స్ట్రక్షన్స్ ఎండిం శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించే నిమిత్తం ఈ రన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3కే, 5కే, 10కే, 21కే విభాగాల్లో జరుగుతున్న ఈ పోటీలకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి దాదాపు



1500 మందికి పైగా ఔత్సాహికులు ఈ రన్‌లో భాగస్వాములు అవుతారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849493010 ( జగన్), 9949113931 ( శ్రీకాంత్), లలో సంప్రదించాలని, ఔత్సాహికులు జూన్ 2 లోపు పైన తెలిపిన నెంబర్లలో లేదా వెబ్ సైట్ లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అబ్కారి శాఖ అదనపు కమిషనర్ ఎస్ వై. ఖురేషి, తెలంగాణ రన్ 2025 రేస్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను క్లియర్
# చేస్తుండగా కానిస్టేబుల్ మృతి



**శంషాబాద్ రూరల్, మే 25 :** హైదరాబాద్ బెంగుళూరు జాతీయ రహదారిలో ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా లారీ ఢీకొని కానిస్టేబుల్ మృతి చెందగా మరో ఇద్దరు కానిస్టేబుల్స్‌కు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం అర్ధరాత్రి శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్- బెంగుళూరు జాతీయ రహదారిలో శంషాబాద్ మండలం పెద్దషాపూర్ గ్రామం వద్ద ఎంహెచ్ 04జేయు 8209 నంబర్‌గల లారీ అదుపుతప్పి రోడ్డు కిందకు వెళ్లిందని 100 డయల్‌కు కాల్ రావడంతో పెట్రోల్ మొబైల్ 1 సిబ్బంది డి విజయ్‌కుమార్(హెచ్‌సీ-3653), డి చెన్నయ్య(హెచ్‌సీ-1180) కాల్‌తో స్పందించి వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆదే సమయంలో హైవే ట్రాఫిక్ మొబైల్ సిబ్బంది యాదయ్య(ఏఆర్‌హెచ్‌సీ-1040), డ్రైవర్ శ్రీనివాస్(హెచ్‌జీ-1969) ఇరువురు చేరుకున్నారు. ఆదే సమయంలో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది.ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేయడానికి యత్నిస్తుండగా రాత్రి 10.45 గంటల సమయంలో షాద్‌నగర్ వైపు నుంచి శంషాబాద్ వైపు వచ్చిన కేఏ 56 6430 నంబర్‌గల లారీని డ్రైవర్ అతివేగంగా నడిపిస్తూ పోలీస్ సిబ్బందిపైకి దూసుకెళ్లాడు. శంషాబాద్ పోలీస్‌సేషన్ లో పని చేస్తున్న కానిస్టేబుల్ డి విజయ్‌కుమార్ (హెచ్‌సీ- 3653) అక్కడిక్కడే మృతి చెందగా మిగిత వారికి తీవ్ర గాయలైయ్యాయి. విషయం తెలుసుకున్న శంషాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మదాపూర్‌లోని యశోద దవాఖానకు తరలించారు. మృతి చెందిన కానిస్టేబుల్‌ను ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. లారీ డ్రైవర్ రమేష్ కుంబ్లేను ఆరెస్టుచేసి స్టేషన్‌కు తరలించిన్నట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.కానిస్టేబుల్‌కు అత్యక్రియలు పూర్తివిధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విజయ్‌కుమార్(40) అతడి స్వగ్రామం షాబాద్ మండలంలోని కుర్వగూడలో అధికార లాంచనాలతో అత్యక్రియలు పూర్తి చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆమనగల్లు:** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని వివేక విద్యా భారతి 1999-2000 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్నేహితులు 25 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఆప్యాయతలు, అనురాగల మధ్య ఆడి పాడి ఆదివారం ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శర్మ, పరందాములు, సంధ్య, కన్నాజీ, భీముడు, శ్రీలత, శివలింగం, కమటం రమేష్, ఎంగలి ప్రసాద్, రామ్ నరేష్, సంతోష్, శ్రీకాంత్, విజయ్, రాఘవ, జగన్, రామ్మోహన్, సంతోష్, అక్బర్, జి శీను, సంజీవరెడ్డి, కృష్ణ, కొండల్ రెడ్డి, రాజు, అనిత, శివలీల, ప్రసన్న, సుభాష్, లీల, కే శీను, మోహన్ రెడ్డి, గణేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో ఐఏసి ఈ సంస్థ విజయకేతనం



**ఎల్బీనగర్ :** ఈ పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాన్వేషణలో ఉన్న విద్యార్థులకు ఐఏసి ఈ దిక్సూచిగా నిలుస్తుందని ఆ సంస్థ చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసరావులు అన్నారు. ఆదివారం ఐఏసి ఈ సంస్థల విజయోత్సవ సభ ఐఆర్ఎఫ్ హైదరాబాద్‌లో వేలాది మంది విద్యార్థుల సమక్షంలో కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. బ్యాంకింగ్, ఎస్ఎస్సి, ఆర్ఆర్ బి,పోలీస్ డిపార్ట్మెంట్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో పలు ఉన్నత ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి ఘనంగా సత్కరించి మొమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్ష ఏదైనా ఫలితం ఐఏసి ఈ తోనే సాధ్యమని మా విద్యార్థులు నిరూపించారని తెలిపారు. ఉద్యోగ సాధనలో విద్యార్థులు వేసే ప్రతి అడుగులో చివరి వరకు సంస్థ తోడుగా ఉంటూ..ప్రోత్సహిస్తుందన్నారు. సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ ఐఏసీఈ విద్యార్థులు సాధించిన పలు ప్రభుత్వ ఉద్యోగాలు ఎంతో సంతోషా న్నించిందని, ఐఏసి రెండు తెలుగు రాష్ట్రాలలో 9 బ్రాంచ్‌లు,2 ఐఆర్ఎఫ్ రెసిడెన్షియల్ బ్రాంచ్ లు ఉన్నాయని, ప్రత్యేక వసతులతో 5 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఐ ఆర్ ఎఫ్ క్యాంపస్ ను స్థాపించినట్లు తెలిపారు.2024 ఎస్ఎస్సి క్యాలెండర్ నందు 100కు పైగా ఉద్యోగాలను సాధించిన ఘనత ఐఏసిఈ ఐఆర్ఎఫ్ క్యాంపస్ కు ఉన్నది అని అన్నారు. వేలాదిమంది విద్యార్థులు ప్రతి సంవత్సరము శిక్షణ పొందుతూ పలు ఉద్యోగాలు సాధిస్తున్నారని, రానున్న రోజుల్లోనూ రైల్వే, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్, పోలీస్ డిపార్ట్మెంట్ వంటి రంగాలలో వేలాది ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రానున్నాయని విద్యార్థులు శిక్షణ పొంది ఈ ఉద్యోగాలు సాధించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీచింగ్ , నాన్ టీచింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవి కాలనీ అధ్యక్షుడిగా గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్త



**ఎల్బీనగర్ :** మహేశ్వరం నియోజక వర్గం ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీ అధ్యక్షుడిగా గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం వాసవి కాలనీలోని ఆధ్యాత్మిక కేంద్రంలో నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో 2025-2028 గాను వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్త, ఉపాధ్యక్షులుగా కృష్ణమూర్తి, లక్ష్మయ్య, మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శిగా అయితే అంజయ్య గుప్త, జాయింట్ సెక్రెటరీలుగా గౌరీ శంకర్, రామకృష్ణ, సిద్ధార్థ, కోశాధికారిగా కృష్ణయ్య, జాయింట్ ట్రెజరీగా దండు రాజు, ఈసీ మెంబర్స్ గా చిలుక ఉపేందర్ రెడ్డి, బాలరాజు, జయరాం, కళ్యాణ్, లచ్చన్న, మల్లారెడ్డి, మల్లికార్జున రావు, ప్రకాష్ రావు, ప్రసాద్, రామయ్యతో పాటు పదిమంది ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టి. సుభాకర్ రావు నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్త మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా కాలనీ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసినట్లు ఆయన తెలిపారు. కాలనీలోని సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేశామన్నారు. ఇక పైన కూడా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

**చిలుక ఉపేందర్ రెడ్డి**



**ఎల్బీనగర్ :** యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజ కవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీ మెయిన్ రోడ్డులో తిరుమల తాటి బెల్లం కేఫ షాప్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారం భించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిపై దృష్టి సారించి మరి కొంతమందికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెఫే నిర్వాహకులు రాజ్‌కుమార్, రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు లింగ స్వామి, శ్రీశైలం, ఎల్లన్న, రాజు, శ్రీనివాస్ రెడ్డి, కాళిదాస్, ప్రశాంత్, వినయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లందరూ ఏకతాటిపైకి రావాలి



**షాద్‌నగర్ :** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం కాశిరెడ్డి గూడెం గ్రామంలో బీసీ సేన మహిళా కమిటీ మండ ల అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది అదేవిధంగా ఫరూక్ నగర్ మండలం అధ్యక్షులు మేకల వెంకటేష్ ఆధ్వర్యంలో పురుషులకు కమిటీ ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా జక్కుల జలజ మాట్లాడుతూ.. బీసీ లందరూ ఏకతాటిపైకి రావాలని ప్రతి గ్రామ గ్రామాన ప్రతిరోజు తిరుగుతూ.. అందర్నీ ఏకం చేస్తానని హామీ ఇస్తూ ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలని మహిళలని కాబోయే ఎలక్షన్లో సర్పంచులు గాని, జెడ్పిటిసిలు గాని, ఎంపిటిసిలు గాని ఇంకా పెద్ద పదవులు రావాలని ప్రతి ఒక్కరూ మహిళలు ఏకతాటిపైకి వచ్చి ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా మేము తిరుగుతున్న బీసీ సేన కమిటీలు ముందు ముందుకు తీసుకువస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, నందిగామ మండల ఉపాధ్యక్షుడు నర్సింహులు, ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి పాల్గొన్నారు. మహిళా కమిటీ అధ్యక్షురాలుగా కూచూరి అనురాధ, ఉపాధ్యక్షురాలు కూచూరి నర్సమ్మ, ప్రధాన కార్యదర్శి గోవా అలవేలు, కార్యదర్శి చాకలి చిట్టి, సహాయ కార్యదర్శి చాటి చిట్టి, పురుషుల బీసీ సేన కమిటీ అధ్యక్షులు బోయ శేఖర్, ఉపాధ్యక్షులు మంగలి తరుణ్, ప్రధాన కార్యదర్శి బూత శివ ముదిరాజ్, కార్యదర్శి కురువ శివ, కోశాధికారి నందరాజు గౌడ్, సలహాదారులు కూచూరి కృష్ణయ్య గౌడ్, సలహాదారులు ఎల్ రామలింగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రతకు ఆయుష్మాన్ కార్డులు

**- డా. ఏవీఆర్ మూర్తి**



**ఎల్బీనగర్ :** కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండడం కోసం అవసర మైన పరిస్థితుల్లో విశేషమైన వైద్య సేవలు అందుకోవడం కోసం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డు ఎంతో ఉపయుక్తమైనదని బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏవీఆర్ మూర్తి అన్నారు. ఆదివారం దిల్‌సుఖ్‌నగర్‌లోని కమలానగర్ రామాలయం ప్రాంగణంలో బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ కార్డ్ టాన్ ప్రతి ఒక్క బ్రాహ్మణుడు డౌన్లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని అందుకోసం బ్రాహ్మణ ఐక్యవేదిక ప్రత్యేకంగా ఈ కార్డులను డౌన్లోడ్ చేసి ఉచితంగా అందిస్తోందన్నారు. దాదాపు 150 మందికి పైగా పాల్గొని కార్డు పొందారని, ఈ కార్డు ద్వారా దేశంలోని వివిధ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సను పొందే అవకాశం ఉందని ఐదు లక్షల వరకు వైద్య ఖర్చులకు ఈ కార్డు ఉపకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ఎంవీ సోమేశ్వరులు, కార్యవర్గ సభ్యులు వీ మోహనా చార్య, వీ సరళ, పోపూరి శ్రీనివాస్, ఏ విజయభాస్కర్, ఏక శిరీష, పీ అనిత, ఎస్ఎస్ఎన్ మూర్తి, వేమూరి ఆనంద్, డీ మురళి, ఎస్ సురేష్ పాల్గొన్నారు.

# ఇంద్రేశం రోడ్డుకి మహర్దశ

**సొంత నిధులతో ఇంద్రేశం రోడ్డు మరమ్మతులు చేపట్టిన ఎమ్మెల్యే జీఎంఆర్**
**త్వరలోనే పూర్తిస్థాయి రహదారి నిర్మాణం**



**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరుఇంద్రేశం - దౌల్తాబాద్ రహదారి పూర్తి స్థాయి మరమ్మతుల కోసం త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఇంద్రేశం చౌరస్తా వద్ద పూర్తిస్థాయిలో ధ్వంస మైన రహదారిని ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశీలించారు. వర్షాకాలంలో వాహనాలు వెళ్లేందుకు..ప్రజలు నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు, ప్రజాప్రతినిధులు ఇటీవల తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందన్నారు. వెంటనే సొంత నిధులతో ఇంద్రేశం చౌరస్తా వద్ద రోడ్డు మరమ్మతులు ప్రారంభించామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చేరు పట్టణానికి ఇంద్రేశంతో పాటు రామేశ్వరం బండ, పెద్దకంజర్ల, చిన్న కంజర్ల, ఐనోలు, బచ్చు గూడెం, పోచారం తోపాటు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ రహదారినే వినియోగిస్తారని తెలిపారు. గతంలో ఇంద్రేశం నుంచి పెద్దకంచెర్ల వరకు 22 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనుల కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు. అనివార్య కారణాల వల్ల విధుల కేటాయింపు రద్దు కావడం మూలంగా.. తిరిగి రహదారి మరమ్మతులు చేపట్టారని. ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులకు విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక మరమ్మత్తుల కోసం ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులు కేటాయించగా.. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేవని తెలిపారు. తక్షణ మరమ్మతుల కోసం సొంత నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే మరో మారు ప్రభుత్వంతో చర్చించి పూర్తిస్థాయిలో రహదారి విస్తరణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి విస్తరణ చేపట్టిన విధంగా ఇంద్రేశం నుండి పెద్దకంజర్ల వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు నర్సింలు, అంతిరెడ్డి, బండి శంకర్, శివారెడ్డి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ వివాహానికి ఎమ్మెల్యే రూ.లక్ష సాయం



**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు అన్నా అంటే నేనున్నా అంటూ నిరుపేద మహిళ వివాహానికి అండగా నిలిచారు పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజ కవర్గ పరిధిలోని ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి నిలుస్తూ.. ఎప్పటికప్పుడు తన దాతృత్వాన్ని చాటుకుంటూ మనసున్న మహారాజుగా ప్రజల గుండెల్లో నిలుస్తున్నారు. తాజాగాతెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన వాటర్ వర్క్స్ ఉద్యోగి మాణిక్యం ఇటీవల మృతి చెందారు. ఆయన కుమార్తె వివాహం నిశ్చయం కావడంతో. ఆదివారం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు పెళ్లి పత్రికను అందించారు. మాణిక్యంతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే ఆ వివాహానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు. భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మాజీ ఎంపీటీసీ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే బీసీల లక్ష్యం - కృష్ణ మోహన్ రావు



**హైదరాబాద్ :** బిసి కుల సంఘాల ఐక్యవేదిక అంబర్పేట నియోజ కవర్గం అధ్యక్షులు పెంటం వెంకట్ ఆధ్వర్యంలో గోల్నాకలో నూతన కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులా భరణం కృష్ణ మోహన్ రావు హాజరై మాట్లాడుతూ.. రాజ్యాధికారమే బీసీల లక్ష్యంగా పనిచేయాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ సబ్ ప్లాన్ అమలుపరచి చట్టబద్ధత కల్పించాలని, రిజర్వేషన్లలో క్రిమిలేయర్ నిబంధన తొలగించాలని, అందరికీ ఉచిత,నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని, నిరుద్యోగ యువతకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసి సబ్సిడీ ద్వారా రుణాలు కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్, రాష్ట్ర బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్, నగర బీసీ కుల సంఘాల అధ్యక్షులు అలుక వెంకటేష్ గౌడ్, ధర్మేందర్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా - జక్కిడి రఘువీర్ రెడ్డి



**ఎల్బీనగర్ :** మన మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్న గుట్ట కాలనీలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి ఉదయం పర్యటించారు. కాలనీ పరిధిలోని పార్కు స్థలం అభివృద్ధికై, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తన సొంత నిధులతో మట్టి తోలించి, అట్టి స్థలాన్ని లెవలింగ్ చేయిస్తున్న పనులను, కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించి, ప్రస్థుత పనుల ఖర్చుల నిమితం 30,000/- రూపాయలు వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో మందికి ఉపయోగపడే ఈ పార్కు ఏర్పాటుకై తన వంతు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే చుట్టుపక్కల కాలనీల డ్రైనేజీ సమస్య తీర్చడానికి నిర్మిస్తున్న డ్రైనేజీ ఔట్లెట్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ పర్యటనలో వీరన్నగుట్ట వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన కాలనీ సమస్యలను, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 56వ డివిజన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే



**హనుమకొండ :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు 56వ డివిజన్ వివేక్ నగర్ కాలనీ సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ లోని గల్లి గల్లిని సందర్శించి ప్రజలను సమస్య లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివేక్ నగర్ కాలనీలో చాలామంది ప్రజలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం 56 డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, మంత్రి ప్రభాకర్, తుపాకుల దశరథం, మీసాల రమేష్, దామోదర్ రెడ్డి, భోజన పెల్లి శ్రీనివాస్, కందు కూరి పూర్ణచందర్, చింత రమేష్, మనీంద్రనాథ్, పింగిలి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాలనీ సమస్యలతో పాటు గోపాలపురం చెరువు పరిరక్షణకు సంబంధించి భూగర్భ జలాల రక్షణకు సంబంధించి ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యే సమస్యలపై సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు ఇస్తాను అట్లాగే చెరువు కట్ట పరిశుభ్రపరిచి ట్యాంక్ బండ్‌గా మారుస్తానని అందరికీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షుడు కొంకా హరిబాబు రెడ్డి, మణింద్రనాథ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బాండ్ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలి - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు :** పట్టణంలోని ప్రముఖ జలాశయమైన మినీ ట్యాంక్ బ్యాండ్ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చెప్పారు. ఆదివారం పెద్దచేరువులో జరుగుతున్న మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝూన్సి రాజేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, నాయకులు, పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే చెరువు పరిసర ప్రాంతాల్లో నడుచుకుంటూ పనులను తనిఖీ చేస్తు కాంట్రాక్టర్లతో నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, పెద్దచేరువు మినీ ట్యాంక్ బ్యాండ్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాక తొర్రూరు పట్టణానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని, ప్రధానంగా భూగర్భ జలాల మట్టానికి ఇది ఎంతో దోహదం చేస్తుందని, వర్షాకాలంలో వచ్చే వరద నీటిని నిల్వ చేసేందుకు ఈ ట్యాంక్ బ్యాండ్ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువు పరిసర గ్రామాలకు సాగునీటి వనరులు పెరగనున్నాయని ఎమ్మెల్యే చెప్పారు .అంతేగాక, మానవ జీవనానికి అవసరమైన నీటి నిల్వలకూ ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. 'ఇటీవలకాలంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు నానాటికీ క్షీణిస్తున్నాయని , అటువంటి సమయంలో ప్రతి నీటి బొట్టు ను సద్వినియోగం చేసుకోవడం అవసరమన్నారు. ఈ మినీ ట్యాంక్ బ్యాండ్ ద్వారా గ్రామస్తులకు, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరనుందని వారు వివరించారు .పనుల నాణ్యతపై అధికారులను, కాట్రాకటర్లతో ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే వివరాలు తెలుసుకుంటూ ప్రజల పన్నుల ద్వారా వచ్చి ఖర్చవుతున్న డబ్బును అప్రయోజకంగా వాడకూడదని, ప్రతి రూపాయి విలువదా యకంగా వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్న దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం శ్రమిస్తున్నారని, చెరువుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, రామచంద్రయ్య, సురేందర్ రెడ్డి, సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంతోష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సోమ రాజశేఖర్ రెడ్డి, మేరుగు మల్లేష్ గౌడ్, కిషన్, బిజ్జల అనిల్ కుమార్ యాదవ్, వెంకన్న, కాంట్రాక్టర్ చిదురాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొట్రా గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో చేయూత



**వెల్దండ:** వెల్దండ మండలం కొట్ర గ్రామంలో ఇటీవల మరణించిన భూత్కూరి నర్సింహ, భూత్కూరి రమేష్, భూత్కూరి లింగయ్య కుటుంబ సభ్యులకు కొట్రా గ్రామ సేవాసమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్ రావు సహకారంతో 25కిలోల బియ్యం, 9రకాల సరుకులను ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు భూత్కూరి మల్లేష్, కొప్పు బాలరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నిరంజన్ కొప్పు, గౌరవ అధ్యక్షులు భూత్కూరి రామస్వామి, భూత్కూరి మల్లేష్, కోశాధికారి ఎం.మల్లేష్, నాయకులు భూత్కూరి వెంకటయ్య, కొప్పు బాలరాజు, కొప్పు శ్రీశైలం, కొప్పు ప్రసాద్,ఏ శ్రీశైలం,బీ రాజేష్,ఏ శ్రీకాంత్, భూత్కూరి శ్రీనివాస్,కొప్పు మల్లేష్ పాల్గొన్నారు.

# సంతోష్ నగర్ డివిజన్ ఏసీపీగా సుఖదేవ్ సింగ్



**చంద్రాయణ గుట్ట:** సంతోష్ నగర్ డివిజన్ ఏసీపీగా సుఖదేవ్ సింగ్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఏసీపీ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ గౌస్‌ను డీజీపీ కార్యాలయానికి బదిలీ చేసి ఆయన స్థానంలో ఇంటలిజెన్స్ డీఎస్పీగా పనిచేస్తున్న సుఖదేవ్ సింగ్ ను సంతోష్ నగర్ డివిజన్ ఏసిపి గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన స్టేషన్ లో బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణ కై తగిన చర్యలు తీసుకుంటానన్నారు.

# గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లుల విడుదలపై మాజీ సర్పంచ్‌ల హర్షం



**తలకొండపల్లి:** తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులను విడల చేయడం చాలా సంతోషకరమైన విషయమని తలకొండపల్లి మండల దేవుని పడకల్ మాజీ సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు. ఇదే విధంగా మిగతా పెండింగ్ బిల్లులు కూడా చెల్లించి, గత ప్రభుత్వం సర్పంచ్ లకు చేసిన అన్యాయాన్ని సరిదిద్దాలని కోరడం జరుగుతుంది. గత ప్రభుత్వం, నాటి సర్పంచ్ ల మెడమీద కత్తిపెట్టి పనులు చేపించి, సుమరు 30 నెలల పెండింగ్ బిల్లుల చెల్లింపు చేయలేదు, గ్రామ పంచాయతీల అకౌంట్ లో డబ్బులు కనిపించి, చెక్ జెనరేట్ చేసి STOలో సబ్మిషన్ చేసిన ఏడాది గడిచిన కూడా అప్రూవల్ కాక, డబ్బులు రాలేని దయనీయ స్థితిలో నాడు సర్పంచ్ లుగా ఉన్నం. ట్రాక్టర్ డీజిల్ , విద్యుత్ దీపాలు, పీడబ్ల్యూఎస్ మైంటనేన్స్ లకు కూడా కనీసం డబ్బులు లేక అనేక ఇబ్బందులకు గురి చేసింది. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పిదంతో కొంత మంది సర్పంచ్ లు అప్పుల భాద తట్టుకోలేక, ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఆ రోజుల్లో కొంత మంది సర్పంచ్ లము పెండింగ్ బిల్లుల కోసం, సర్పంచ్ ల సమస్యల గురించి కలెక్టరేట్ ఎదుట ధర్నాలు చేసి, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించిన, ప్రభుత్వం నుండి ఎలాంటి ఫలితం లేకపోయింది. కొంత మంది సర్పంచ్ లు పార్టీలకు, అప్పటి ప్రజా ప్రతినిధులకు భక్తులుగా ఉండి, ఏనాడూ కూడా సర్పంచ్ ల సమస్యల గురించి కానీ, పెండింగ్ బిల్లుల చెల్లింపు విషయం గురించి నోరు తెరిచి మాట్లాడనివారు, పదవిపోయి, అధికారం చేజారినాక, సర్పంచ్ ల సమస్యలు, బిల్లుల గురించి మాట్లాడం, దయ్యాలు వేదాలు పలికినట్లుంది అని ఘాటుగా విమర్శించారు. ఇప్పుడున్న నేటి ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధికి పెద్ద పీట వేసి, గత పాలకులు చేసిన అన్యాయాన్ని సరిదిద్దుతుంటే, ప్రభుత్వం పైన బురద చల్లే ప్రయత్నం చేయడం సరైన దోరణి కాదు అని అన్నారు.

# ఆస్తి ఎంతున్నా కావాలి.. రాజధాని అమరావతి పరిమితేంది సామీ

**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతి మీద తరచూ వినిపించే వాదన ఏమంటే.. అంత భూమి ఎందుకు? అంత భూమిని రైతుల నుంచి సేకరించాల్సిన అవసరం ఏమిటి? కాస్త భూమి తీసుకొని చకచకా నాలుగైదు భారీ భవనాలు కట్టించేస్తే సరిపోతుంది కదా అని. అందుకు వేలాది ఎకరాల అవసరం ఏమిటి? అన్న ప్రశ్నలు తరచూ ఎదురవుతుంటాయి. ఇలాంటి లెక్కలు మాట్లాడే వారికి ఒకే ఒక్క సూటిప్రశ్న. మన ఆస్తుల్ని పెంచుకోవటానికి అనుక్షణం తపిస్తుంటాం. ఎంత సంపద ఉన్నా.. ఇంకా ఇంకా కావాలని కోరుకుంటాం. వ్యక్తిగతంగా ఆస్తిపాస్తుల విషయంలోనే రాజీ పడనప్పుడు.. ఒక జాతికి చెందిన రాజధాని నిర్మాణం విషయంలో పరిమితులు ఎందుకు పెట్టుకోవాలి?పరిమిత భూమిలోనే ఎందుకు ఏర్పాటు చేసుకోవాలి. రాజధాని నగరం అన్నది ఒక జీవన విధానం. అదో కల్చరల్ సెంటర్ అవుతుంది. రాజధాని నగరం అన్నది నాలుగు ఎత్తైన భవనాలు మాత్రమే కాదు. తరతరాలు ఆ నగరంలో సౌకర్యవంత నివాసాలు ఉండేలా ప్లాన్ చేయాల్సి ఉంటుంది. భూమి పరిమితం. అలాంటప్పుడు రాజధాని పరిధిని పరిమితి చట్రాల్లో చుట్టేస్తే.. మహానగరంగా ఉండే అవకాశాన్ని మనమే మిస్ అవుతాం.హైదరాబాద్ ను తీసుకోండి. ఇప్పుడు కొన్ని రోడ్లను చూస్తే.. అక్కడ విస్తరణకు



అవకాశం ఉండదు.కొండాపూర్ నుంచి గచ్చిబౌలికి నిత్యం లక్షలాది మంది ప్రయాణిస్తుంటారు. రద్దీ వేళల్లో.. ఆ రోడ్లను కాస్త విస్తరిస్తే బాగుండని అనుకుంటాం. కానీ.. అదెప్పటికి సాధ్యం కాదు. ఎందుకుంటే.. రోడ్డుకు అనుకొని ఆకాశాన్ని తాకే ఎత్తైన భవనాలు ఉంటాయి. వాటిని తీసేసి.. రోడ్డు విస్తరణ అసాధ్యం. పదిహేనేళ్ల క్రితం ఇదే రోడ్డును చూసినోళ్లు.. ఇంత పెద్ద రోడ్డు అవసరమా? అనోళ్లు ఉన్నారు. ఈ రోజున ఆ రోడ్డు సరిపోవటం లేదు. మరి.. మరో పాతికేళ్ల తర్వాత పరిస్థితి ఆలోచిస్తేనే భయం వేస్తుంది. పాలకులకు దూరదృష్టి లేకపోతే ఇలాంటి ఇబ్బందే ఏర్పడుతుంది.

ఇక్కడే మరో ఉదాహరణ ప్రస్తావిస్తా. అందరికి తెలిసిన హైదరాబాద్ ఓఆర్ఆర్ సంగతే చూస్తే.. గచ్చిబౌలి ఎంట్రన్స్ లోనూ.. కొన్ని ఎగ్జిట్ల వద్ద తీవ్రమైన ట్రాఫిక్ జాం అవుతోంది. ఇప్పుడే ఇలా ఉంటే.. వచ్చే పాతికేళ్లలో పరిస్థితి ఏమిటి? అన్నది ప్రశ్న. మొత్తంగా చెప్పేదేమంటే.. ఒక రాజధాని నగరాన్ని నిర్మించే వేళలో.. పరిమితులకు పోకూడదు. భవిష్యత్ ప్రయోజనాల్ని పరిగణలోకి తీసుకోవాలి. భూసేకరణ పరిమితం అనుకుంటే.. ఇప్పుడు బాగానే ఉంటుంది.కానీ.. భవిష్యత్తులో ఇంత చెత్తగా డిజైన్ చేసినోడు ఎవరంటూ బండ బూతులు తిట్టటం ఖాయం. ప్రతిది రెడీమెడీగా.. ఇన్ స్టెంట్ గా అయిపోవాలన్న యావ ఈ తరానికి ఎక్కువ. అందుకు తగ్గట్లే రాజకీయ నాయకులు సైతం తమ రాజకీయ అవసరాల కోసం రాజధాని నిర్మాణం మాయాబజార్ సినిమాలో సీన్ల మాదిరి.. వెనువెంటనే ఆవిష్కృతం కావాలని తపిస్తుంటారు. అలాంటి తొందరపాటుకు గురి కాకుండా.. తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే కష్టాలు ఖాయం. రాక రాక ఏపీకి రాజధాని నగరం తయారవుతున్న వేళ.. పొదుపు పరిమితులు పెట్టుకునే కన్నా.. భవిష్యత్ ప్రయోజనాలకు అనుగుణంగా డిజైన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ విషయాన్ని అస్సలు మర్చిపోకూడదు.

# 1.65 లక్షల భారతీయ వీసా అప్లికేషన్స్ రిజెక్ట్ వారికి రూ.1410 కోట్ల ఆదాయం




**యూరోప:**తాజాగా షెంజెన్ వీసాల తిరస్కరణకు సంబంధించిన కీలక విషయం తెరపైకి వచ్చింది. ఈ మేరకు యూరోపియన్ కమిషన్ విడుదల చేసిన నివేదికలో.. ఐరోపా దేశాల్లో పర్యటించేందుకు ఇచ్చే షెంజెన్ వీసా ధరఖాస్తుల్లో గతేడాది లక్షలాది సంఖ్యలో తిరస్కరణకు గురైనట్లు తెలిసింది. ఈ రిజెక్ట్ అయిన వీసాల్లో భారత్ మూడో స్థానంలో నిలవడం గమనార్హం.అవును... షెంజెన్ కంట్రీస్ లో పర్యటించేందుకు ఇచ్చే షెంజెన్ వీసా అప్లికేషన్స్ గత ఏడాది లక్షల్లో తిరస్కరణకు గురయ్యాయి. ఈ జాబితాలో భారత్ మూడో స్థానంలో నిలిచినట్లు నివేదికలు వెల్లడించాయి. ఇందులో భాగంగా.. భారత్ నుంచి వచ్చిన ధరఖాస్తుల్లో 1.65 లక్షల అప్లికేషన్లు రిజెక్ట్ అవ్వగా.. తద్వారా సుమారు రూ.136 కోట్లు కోల్పోయారు.వాస్తవానికి.. షెంజెన్ సభ్యదేశాలకు గత ఏడాది భారీ సంఖ్యలో వీసా దరఖాస్తులు రాగా.. అందులో ఏకంగా 17 లక్షల అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఈ దరఖాస్తు రుసుములతో రూ.1,410 కోట్లు ఆదాయం వచ్చినట్లు అంచనా. ఈ క్రమంలోనే భారత్ నుంచి 11.08 లక్షల దరఖాస్తులు రాగా.. వాటిలో ఏకంగా 1.65 లక్షల అప్లికేషన్లు రిజెక్ట్ అయ్యాయి.ఇలా అత్యధిక సంఖ్యలో భారతీయుల వీసా అప్లికేషన్లు తిరస్కరించిన దేశాల్లో 31 వేల అప్లికేషన్స్ తో ఫ్రాన్స్ ముందుండగా.. తర్వాత స్థానాల్లో స్విట్జర్లాండ్ (26,000), జర్మనీ (15,000), స్పెయిన్ (15,000), నెదర్లాండ్స్ (14,500) కూడా భారీ సంఖ్యలో భారతీయుల వీసాలను తిరస్కరించిన దేశాల్లో ఉన్నాయి. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. ఈ దేశాలే భారీ సంఖ్యలో వీసాలు జారీ చేశాయి!ఇక అత్యధికంగా షెంజెన్ వీసా తిరస్కరణకు గురైన దేశాల జాబితాను పరిశీలిస్తే...కాగా.. షెంజెన్ అంటే 29 ఐరోపా దేశాల సమాఖ్య అనే సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. ఆయా దేశాల్లో 90 రోజుల వరకూ పర్యటించేందుకు వీలుగా షెంజెన్ వీసాలను జారీ చేస్తుంటారు. ఏదైనా షెంజెన్ దేశం ఈ వీసాను జారీ చేస్తే... దానితో ఇతర షెంజెన్ దేశాల్లో పర్యటించేందుకు అనుమతి లభిస్తుంది. ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, ఆస్ట్రియా, బల్గేరియా, డెన్మార్క్ మొదలైన దేశాలు ఈ పరిధిలోకి వస్తాయి!

# వచ్చేస్తోంది శాటిలైట్ ఇంటర్నెట్ టారిఫ్ వివరాలివే

**హైదరాబాద్:**ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ అత్యధికవేగంతో ఇంటర్నెట్ సేవలు పొందే అవకాశం ఇప్పుడు భారత్ లోనూ అందుబాటులోకి వచ్చేస్తోంది. ఇందులో భాగంగా.. దేశంలో త్వరలో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందుబటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో తొలిదశలో యూజర్లను ఆకట్టుకునేందుకు తక్కువ ధరలోనే డేటా సేవలను అందించనున్నారని తెలుస్తోంది.అవును... ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్ లింక్ తో పాటు ఇతర కంపెనీలు కలిసి త్వరలో భారత్ లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నాయి. ఈ క్రమంలో డేటా సేవలను తక్కువ ధరకే అందించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందులో భాగంగా.. నెలకు 10 డాలర్ల కంటే తక్కువ (సుమారు రూ.840)కే ప్లాన్ ధరలు ఉండొచ్చని అంటున్నారు.ముందు ఆయా కంపెనీలు తమ యూజర్ బేస్ ను పెంచుకోవడంపై దృష్టిసారించే అవకాశం ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో 10 డాలర్ల కంటే తక్కువ ధరకే




అన్ లిమిటెడ్ ఇంటర్నెట్ ను అందించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ క్రమంలో ముందుగా 10 మిలియన్ కస్టమర్లను చేరుకోవడం ద్వారా స్పెక్ట్రం కాస్ట్ ను భర్తీ చేసుకోవడం సాధ్యమవుతుందని పరిశీలకులు పేర్కొంటున్నారు.వాస్తవానికి లైసెన్స్ ఫీజులు, స్పెక్ట్రం ఛార్జీలు ఎక్కువగానే ఉన్నాయని అంటున్నారు పరిశీలకులు! ఇందులో భాగంగా.. ఒక్కో అర్బన్ యూజర్ నుంచి రూ.500 చొప్పున ఫీజు వసూలు చేయాలని ట్రాయ్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఇది సాధారణ సర్వీసులతో పోలిస్తే చాలా ఎక్కువ! మరోపక్క ఎం.హెచ్.జెడ్ స్పెక్ట్రానికి ఏడాదికి మినిమం రూ.3,500 ఫీజును ట్రాయ్ ప్రతిపాదించింది.ఈ స్థాయిలో ఫీజులు, స్పెక్ట్రం ఛార్జీలు ఉన్నప్పటికీ ప్రస్తుతానికి వినియోగదారులను పెంచుకునే క్రమంలో తక్కువ ధరకే ఈ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందించనున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో.. దేశీయంగా స్టార్ లింక్ సేవలు ప్రారంభించేందుకు ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ ఆమోదం తెలపాల్సి ఉంది. ఈ అనుమతులు లభిస్తే శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు త్వరలోనే పౌరులకు అందుబాటులోకి రానున్నాయి.


# ఆ ప్రకటనతో సంబంధం లేదంటున్న విజయసాయిరెడ్డి



**అమరావతి:**మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పేరిట వచ్చిన ప్రకటనలపై ఆయన వివరణ ఇచ్చారు. ఆ ప్రకటనలకు తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తాను ఏది చెప్పాలని అనుకున్నా అధికారిక 'ఎక్స్'ఖాతాలోనే చెబుతానన్నారు. జగన్ వ్యాఖ్యలను తాను ఖండిస్తూ పత్రికా ప్రకటనలో ఇచ్చానంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. తన ఎక్స్ అకౌంటులో ఈ మేరకు ట్వీట్ చేశారు."నా పేరు మీద సర్క్యులేట్ అవుతున్న పత్రికా ప్రకటన విషయం మీడియాలో కొందరు మిత్రుల ద్వారా తెలిసింది. ఆ ప్రకటన నాది కాదు. నేను చేసిన, చేయబోయే పత్రికా ప్రకటనలు నా అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా మాత్రమే వెలువడతాయి . గమనించగలరు." అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. విజయసాయిరెడ్డి తన మూడున్నరేళ్ల ఎంపీ పదవిని వదులుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమ్ముడుపోయారంటూ రెండు రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించిన విషయం తెలిసిందే. దీనిపై విజయసాయిరెడ్డి స్పందించి జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు శనివారం ఉదయం నుంచి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది."నేను ప్రలోభాలకు లొంగను.. ఎవరికీ భయపడను. నా వ్యక్తిత్వం ఎప్పుడూ ఇలాగే ఉంటుంది. మూడు దశాబ్దాలుగా నాకు రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో అనుబంధం ఉంది. పదవి వచ్చాక నువ్వే మారిపోయావు." అంటూ జగన్ ను ఉద్దేశించి విజయసాయిరెడ్డి విమర్శలు చేసినట్లు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోంది. అయితే ఈ ప్రకటన మాత్రం విజయసాయిరెడ్డి ట్విటర్ అకౌంటులో కనిపించలేదు. దీంతో ఆయన సన్నిహితులు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెబుతున్నారు.తాను చేయని ప్రకటన తనపేరుతో సర్క్యులేట్ అవడంపై విజయసాయిరెడ్డి స్పందించారు. తాను ఏది చెప్పాలన్నా తన అధికారిక ట్విటర్ అకౌంటు ద్వారానే చెబుతానని స్పష్టం చేశారు. దీంతో ఉదయం నుంచి జగన్ కు విజయసాయిరెడ్డి కౌంటరు ఇచ్చారంటూ జరుగుతున్న ప్రచారం ఫేక్ గా తేలిపోయింది. అయితే విజయసాయిరెడ్డి పేరుతో ఆ ప్రకటన ఎవరు తెరపైకి తెచ్చారనేది చర్చకు దారితీస్తోంది.గత కొంతకాలంగా వైసీపీ అధినేత జగన్ పై విజయసాయిరెడ్డి వ్యతిరేకతతో ఉన్నారు. ఆయన చుట్టూ ఉన్న కోటరీ వల్ల తనకు స్థానం లేకపోయిందన్న ఆవేదనతో వైసీపీకి రాజీనామా చేశారు. ఏకంగా రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో లిక్కర్ స్కాంపై జరుగుతున్న దర్యాప్తులో ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి సహకరిస్తు వైసీపీ నేతలను ఇరికించేలా కీలక సమాచారం ఇస్తున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే జగన్ తన పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డిపై విమర్శలు చేశారని అంటున్నారు.

# విమానాల్లో కిటికీ తెరలు మూసి ఉంచాల్సిందే.. డీజీసీఏ అత్యవసర ఆదేశాలు

**ఢిల్లీ** :పాకిస్తాన్‌తో ఇటీవల సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో భారత పౌర విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషను వాణిజ్య విమానయాన సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. రక్షణ శాఖకు చెందిన వైమానిక స్థావరాల (డిఫెన్స్ ఎయిర్‌బేస్‌లు) సమీపంలో విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ అయ్యే సమయంలో విండో షేడ్స్ (కిటికీల తెరలు)ను తప్పనిసరిగా మూసివేయాలని సూచించింది. ముఖ్యంగా పాకిస్తా న్‌తో సరిహద్దును పంచుకునే పశ్చిమ భారత స్థావరాల వద్ద ఈ నిబంధనను కచ్చితంగా పాటిం చాలని స్పష్టం చేసింది.రక్షణ దృష్ట్యా కఠిన నిబంధనలువిమానం టేకాఫ్ అయిన తర్వాత 10,000 అడుగుల ఎత్తుకు చేరే వరకు, ల్యాండింగ్ సమయంలో ఈ ఎత్తుకు దిగిన తర్వాత విండో షేడ్స్ మూసి ఉంచాలనే నిబంధన వర్తిస్తుంది. అయితే, అత్యవసర కిటికీల (ఎమర్జెన్సీ ఎగ్జిట్స్) దగ్గర మాత్రం ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉందని డీజీసీఏ తెలిపింది. పహల్గామ్ ఉగ్రదాడికి భారత బలగాలు 'ఆపరేషన్ సింధూర్'తో గట్టి బదులిచ్చిన తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఘర్షణలు తీవ్రమయ్యాయి. ఆ తర్వాత కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా, దౌత్యపరమైన ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డీజీసీఏ ఇచ్చిన ఈ



సూచనలకు అత్యధిక ప్రాధాన్యత ఏర్పడింది.సైనిక స్థావరాల వద్ద ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై నిషేధండీజీసీఏ తన ప్రకటనలో మరో కీలక సూచన చేసింది. సైనిక స్థావరాల సమీపంలో ఉన్న విమానాశ్రయాల వద్ద ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉన్న నిషేధం గురించి ప్రయాణికులకు ముందే తెలియజేయాలని విమానయాన సంస్థలకు ఆదేశించింది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే ఎదుర్కోవాల్సిన కఠిన చర్యల గురించి కూడా ప్రయాణికులకు స్పష్టంగా వివరించాలని సూచించింది. ఈ చర్యలు కేవలం ఆపరేషనల్ సేఫ్టీకి మాత్రమే కాకుండా, ప్రయాణికులు తమకు తెలియకుండానే రక్షణపరమైన కీలక సమాచారాన్ని (మిలిటరీ ఇన్ఫర్మేషన్) బయట వ్యక్తులతో పంచుకోకుండా నిరోధించడానికి ఉద్దేశించినవి అని డీజీసీఏ వివరించింది.కచ్చితంగా పాటించాల్సిన విమానాశ్రయాలులేహ్, శ్రీనగర్, జమ్ము, పఠాన్‌కోట్, ఆదంపూర్, చండీగఢ్, బఠిండా, జైసల్మేర్, నాల్, జోధ్‌పూర్, హిండన్, ఆగ్రా, కాన్పూర్, బరేలీ, మహారాజ్‌పూర్, గోరఖ్‌పూర్, భుజ్, లోహెగావ్, దాబోలిమ్ (గోవా), విశాఖపట్నం. ఈ విమానాశ్రయాలు ప్రధానంగా రక్షణ శాఖకు చెందిన ఎయిర్‌బేస్‌లకు సమీపంలో లేదా వాటితో అనుసంధానమై ఉన్నాయి.భారత్-పాక్ గగనతల నిషేధం పొడిగింపుఈ పరిణామాల మధ్య, పాకిస్తాన్‌కు చెందిన విమానాలు భారత గగనతలాన్ని వినియోగించకుండా కేంద్ర

## నడిరోడ్డుపై శృంలిగారం.. బీజేపీ నేత బరితెగింపు



**ఢిల్లీ** :సభ్యసమాజం తలదించుకునే పనికి పాల్పడ్డారో బీజేపీ నాయకుడు! తాను నాయకుడన్న సంగతి కాసేపు పక్కనపెడితే.. కనీసం మనిషి అనే ఇంగితాన్ని కూడా మరిచి ప్రవర్తించాడు! ఇందులో భాగంగా... ముంబై – ఢిల్లీ ఎక్స్ ప్రెస్ వే పై ఒక మహి ళతో లైంగిక సంబంధం పెట్టుకున్నాడు! ఈ వ్యవహారం హైవేపై ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డైంది. దీనిపై బీజేపీ పెద్దలు మౌనం వహించినట్లు తెలుస్తోంది!అవును... మధ్యప్రదేశ్ లోని మంద్ సౌర్ జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడు మనోహర్ లాల్ ధాకడ్.. ముంబై – ఢిల్లీ ఎక్స్ ప్రెస్ వేపై ఒక మహిళతో లైంగిక సంబంధం పెట్టుకున్న వీడియో వైరల్ మారింది! హైవే పై ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలో రికార్డైన ఈ వీడియోపై నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఈ నేపథ్యంలో అతడిపై బాన్పూరా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు మే 13 నాటివని తెలుస్తోంది. మనోహర్ లాల్ ధాకడ్ ఒక మహిళతో తెల్లటి కారులో నుంచి దిగిన తర్వాత అభ్యంతరకరమైన స్థితిలో కనిపించారు. దీనిపై స్పందించిన రత్లాం రేంజ్ డీఐజీ మనోజ్ కుమార్ సింగ్.. అతనిపై భారత శిక్షాస్మృతిలోని 285, 296, 3 (5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.కాగా.. ధాకడ్ భార్య మందసౌర్ లోని బని గ్రామంలో వార్డ్ నెంబర్ 8 నుంచి బీజేపీ మద్దతుతో ఎన్నికైన జిల్లా పంచాయతీ సభ్యురాలుగా ఉన్నారని తెలుస్తోంది. మరోపక్క ఈ ఘటనపై స్పందించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ దీక్షిత్... ఇలాంటి పనులు చేసే వ్యక్తులు పార్టీకి అవసరం లేదని అన్నారు.

## తీరంలో ఘోరం.. మయన్మార్ లో 427 మంది మృతి

**మయన్మార్** :మయన్మార్ తీరంలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకొంది. ఇందులో భాగంగా... రెండు ఓడలు మునిగిపోవడంతో సుమారు 427 మంది రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది! మే 9, 10 తేదీల్లో ఈ ఘోర ప్రమాదాలు జరిగినట్లు వెల్లడించింది! ఈ రెండు ఓడ ప్రమాదాల్లోనూ సుమారు 87 మంది బతికి



బయటపడినట్లు తెలుస్తోంది.అవును... మయన్మార్ తీరంలో రెండు ఓడలు మునిగిపోవడంతో సుమారు 427 మంది ముస్లిం రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఈ విషయం పూర్తిగా నిర్ధారణ అయితే ఈ ఏడాది ఇప్పటివరకూ రోహింగ్యా శరణార్థులకు సంబంధించిన సముద్రంలో జరిగిన అత్యంత ఘోరమైన విషాదం ఇదే అవుతుందని ఓ ప్రకటనలో తెలిపింది.ఈ సందర్భంగా స్పందించిన ఐక్యరాజ్యసమితి శరణార్థి ఏజెన్సీ (యూ.ఎన్.హెచ్.సీ.ఆర్)... ఈ నెల ప్రారంభంలో మయన్మార్ తీరంలో రెండు ఓడ ప్రమాదాల నివేదికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఓ ప్రకటనలో తెలిపింది! ఈ ప్రమాదాలకు సంబంధించిన ఖచ్చితమైన పరిస్థితులను నిర్ధారించడానికి మరింత కృషి చేస్తున్నామని తెలిపింది.ప్రాథమిక సమాచారం ప్రకారం 267 మందితో కూడిన ఒక నౌక మే 9న మునిగిపోయిందని.. అందులో 66 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారని తెలిపింది! అనంతరం.. మే 10న 247 మంది రోహింగ్యాలతో వెళ్తున్న మరో నౌక బోల్తా పడగా అందులో కేవలం 21 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారని వెల్లడించింది.వాస్తవానికి రోహింగ్యాలు మయన్మార్ లో నివసిస్తుంటారు. ఈ క్రమంలో.. అక్కడ సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు లక్షలాది మంది 2017లో బంగ్లాదేశ్ కు తరలిపోయారు. ఈ క్రమంలో మయన్మార్ లో గతేడాది సైనిక తిరుగుబాటు అనంతరం ఆ వలసలు మరింత పెరిగాయి. దీంతో..

దక్షిణ బంగ్లాదేశ్ లో శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి.ఫలితంగా అక్కడి పరిస్థితులు క్షీణించడంతో వారంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాట పడుతున్నారు. దీనికోసం ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే.. యూ.ఎన్.హెచ్.సీ.ఆర్. లెక్కల ప్రకారం 2024లో ఈ ప్రాంత జలాల్లో సుమారు 657 మంది రోహింగ్యాలు మరణించారు. దీనిపై ఐరాస తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది

## అదిగో కొడాలి నాని హైదరాబాద్ పెళ్లి వేడుకలో మాజీ మంత్రి



**హైదరాబాద్:**తీవ్ర అనారోగ్యంతో ముంబై ఆస్పత్రిలో చేరిన మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్యం కుదుటపడింది. హైదరాబాద్ గచ్చిబౌలిలోనే ఓ వివాహ వేడుకకు హాజరైన కొడాలి వీడియోలు వైరల్ అవుతున్నాయి. తన అరెస్టుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే ప్రచారం, లుక్ అవుట్ నోటీసుల జారీ వేళ కొడాలి బయటకు రావడం ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. అరెస్టు పేరుతో తనను భయపెట్టలేరని స్పష్టం చేసేందుకే ఆయన ఇంటి నుంచి బయటకు వచ్చారని వైసీపీ చెబుతోంది.అనారోగ్యంతో కోలుకున్న కొడాలి నాని కొంతకాలం విశ్రాంతి తీసుకునేందుకు అమెరికా వెళతారని ఇటీవల ప్రచారం జరిగింది. అయితే ఆయనపై పెండింగు కేసులు బయటకు తీయడం వల్ల అరెస్టు నుంచి తప్పించుకునేందుకు విదేశాలకు పారిపోయే ప్రయత్నం చేస్తున్నారని కూటమి పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన దేశం దాటకుండా ఉండేందుకు ప్రభుత్వం లుక్ అవుట్ నోటీసులు జారీ చేసింది. దేశంలో అన్ని విమానాశ్రయాలతోపాటు నౌకాశ్రయాలకు ఆన్ లైన్ లో ఈ నోటీసులు పంపింది.దీంతో కొడాలిని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటూ రాజకీయ వర్గాల్లో ప్రచారం ఎక్కువైంది. గుండె సంబంధిత అనారోగ్యంతో ముంబై ఆస్పత్రిలో రెండు నెలల క్రితం చేరిన కొడాలి ఆరోగ్యంపై ఆయన అభిమానులు, అను చరులు, వైసీపీ కార్యకర్తల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు సమయంలో విజయవాడ వచ్చిన కొడాలి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తనను ఎవరూ టచ్ చేయలేరని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో నెక్స్ కొడాలి ఎపిసోడ్ అంటూ టీడీపీ నేతలు ప్రకటనలు జారీ చేశారు.అయితే కొడాలి నాని అనూహ్యంగా అనారోగ్యానికి గురికావడంతో ప్రభుత్వం కొంత వెనక్కి తగ్గిందని అంటున్నారు. అదే సమయంలో టీడీపీ నేతలు మాత్రం విమర్శలకు తగ్గలేదు. అరెస్టు నుంచి తప్పించుకోడానికే ఆరోగ్యంపై డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. కానీ, ప్రభుత్వం మాత్రం కొడాలి విషయంలో ఆచితూచి వ్యవహరించిందని చెబుతున్నారు. కొడాలి ఆరోగ్యం కుదుటపడాక అరెస్టు చేయాలనే ఆలోచనతో ఉన్న ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం ఆ దిశగా పావులు కదిపిందని అంటున్నారు. మరోవైపు కొద్దికాలం రెస్ట్ తీసుకోవాలనే ఆలోచనతో అమెరికా వెళ్లాలని కొడాలి ప్రయత్నించినట్లు జరిగిన ప్రచారంతో కూటమి పార్టీలు అలర్ట్ అయ్యాయంటున్నారు. దీంతో ముందుగా ఆయనను కట్టడి చేసేందుకు లుక్ అవుట్ నోటీసులు జారీ చేయించారని అంటున్నారు.ఈ నేపథ్యంలో తాను అన్నింటికి రెడీ అన్న సంకేతాలు పంపేలా కొడాలి నాని బయటకు వచ్చారు. ఓ వివాహ వేడుకకు హాజరై తాను భయపడటం లేదని, ఎక్కడా దాక్కోలేదన్న విషయాన్ని తెలియజేశారు.

## శ్రీవారి సేవల్లో భారీ మార్పులు ఎన్నారైలకూ



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శ్రీవారిని దర్శించుకోవడానికి దేశం నలు మూలల నుంచి వచ్చే భక్తులతో క్రిక్కిరి సిపోతోంది. శుక్రవారం నాడు 74,374 మంది భక్తులు స్వామివారిని దర్శిం చుకున్నారు. వారిలో 37,477 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.02 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. శిలాతోరణం వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

## షాకిస్తున్న బంగారం ధరలు.. నేడు ఏపీ, తెలంగాణాలో పసిడి ధరలిలా



**హైదరాబాద్:**బంగారం ధరలు మళ్లీ దూకుడును కొనసా గిస్తున్నాయి. గత నెలలో లక్ష దాటిన బంగారం ధర, మే నెలలో కాస్త తగ్గుతూ వచ్చింది. బంగారం ధరలు తగ్గుతున్నాయని సామాన్యులు సంతోషపడే లోపే మళ్లీ బంగారం ధరలకు రెక్కలు వస్తున్నాయి. ధరలు రోజు రోజుకి క్రమ క్రమంగా పెరుగుతున్న పరిస్థితి కనిపిస్తుంది .నేడు బంగారం ధరలు ఇలా95 వేల రూపాయల వరకు దిగివచ్చిన బంగారం ధరలు, తాజాగా మళ్లీ నాలుగైదు రోజుల వ్యవధిలోనే 98 వేల మార్కును దాటడం ప్రధానంగా కనిపిస్తుంది. ఇదిలా ఉంటే భారతదేశంలో 24 క్యారెట్ల బంగారం ధర నేడు 550 రూపాయలు పెరిగి 98,080 వద్ద విక్రయం అవుతుంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 500 రూపాయలు పెరిగి 89 వేల 900 రూపాయల వద్ద కొనసాగుతుంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90 వేల 50 రూపాయలుగా కొనసాగుతుంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,230 రూపాయలుగా ప్రస్తుతం విక్రయం అవుతుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 89 వేల 900 రూపాయలు కాగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,080 రూపాయలు.తెలుగురాష్ట్రాల్లో బంగారం ధరలిలాఇదిలా ఉంటే తెలుగు రాష్ట్రాల్లోనూ బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. హైదరాబాద్లో 22క్యారెట్ల బంగారం ధర 89 వేల 900 రూపాయలు కాగా, 10గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్లో 98,080 రూపాయలుగా కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం తదితర నగరాలలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 89 వేల 900 రూపాయలు. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,080 రూపాయలుగా కొనసాగుతుంది.బంగారం ధరల షాక్ .. కొనటం కష్టమేమళ్ళీ బంగారం ధరలు పెరుగుతున్న క్రమంలో సామాన్య , మధ్య తరగతి ప్రజలు నిరాశకు లోనవుతున్నారు. బంగారం ధరలు తగ్గితే కొనుగోలు చేసుకుందాం అని భావించిన వారు ధరలు పెరుగుతున్న క్రమంలో బంగారం ధరలు ఇలా పెరిగితే కొనుగోలు చేయటం కష్టమే అంటున్నారు.

## అల్ప పీడనాలతో భారీవర్షాల హెచ్చరిక చేసిన రెండు సముద్రాలు



**హైదరాబాద్:**ఓవైపు నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకడంతో పాటు, మరోవైపు బంగాళా ఖాతంలో, అరేబియా సముద్రాలలో ఏర్పడిన అల్పపీడనాల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాలలో వర్షాలు కురుస్తున్నాయి.అల్పపీడనాలు .. తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు
అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం బలపడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది క్రమంలో ఇది వాయుగుండంగా తుఫానుగా మారుతుందని పేర్కొంది. అటు బంగాళాఖాతంలో సైతం ఈనెల 27వ తేదీన ఏర్పడే అల్పపీడనం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ సంవత్సరం సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.నైరుతి రుతుపవనాలు కూడా చురుగ్గా ఈసారి ముందస్తుగా కేరళ తీరాన్ని తాకడంతో పాటు అల్పపీడనాల కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నాలుగైదు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రెండు తెలుగు రాష్ట్రాలలో ను వర్షాలు పడే అనేక జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఏపీలో ఈ జిల్లాలకు వర్ష హెచ్చరికముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏలూరు, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో ఈరోజు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అరేబియా మహాసముద్రంలో కొనసాగుతున్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు, రేపు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.
ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్,వరంగల్, హైదరాబాద్, నల్లగొండ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు కేరళ రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ తెలియజేసింది.

## హైదరాబాద్‌లో భారీగా పెరిగిన ఇంటి అద్దెలు



**హైదరాబాద్:**ఓవైపు ట్రాఫిక్, మరోవైపు చినుకు పడితే రోడ్లపై నిలిచిపోయే నీళ్లు.. నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారిపై మరో పిడుగు లాంటి వార్త. భాగ్యనగరంలో నివసించడం భారంగా మారిపోయింది. ఇంటి అద్దెలు అమాంతం పెరిగాయి. హైదరాబాద్ లో సౌకర్యవంతమైన ఇళ్లు దొరకాలంటే అధిక అద్దెలు చెల్లించాల్సిందే. కొవిడ్ తర్వాత భాగ్యనగరంలో ఇంటి అద్దెలు భారీగా పెరిగాయి. ఆ తర్వాత తాజాగా మరోసారి ఇళ్ల అద్దెలు పెరిగినట్లు తాజా నివేదిక ద్వారా అర్థం అవుతోంది.
రాష్ట్ర రాజధాని హైదరాబాద్.. ప్రస్తుతం దేశంలో ఉన్న మెట్రోపాలిటన్ సిటీల్లో ఒకటి. అటు టెక్, ఐటీ సంస్థలు.. ఇటు రియల్ ఎస్టేట్ రంగంలో ముందంజలో ఉంది భాగ్యనగరం. అయితే తాజాగా ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అనరాక్ నివేదిక ప్రకారం హైదరాబాద్ లో ఆఫీస్ స్థలాల అద్దెలు భారీగా పెరిగినట్లు తెలిపింది. ముంబై టాప్ ప్లేస్ లో ఉండగా హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది.అనరాక్ అందించిన నివేదిక ప్రకారం.. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ ఇప్పుడు అత్యధిక ధర కలిగిన కమర్షియల్ మార్కెట్ గా నిలిచింది. ముంబై నగరంలోని ఆఫీస్ స్థలాల అద్దెలు టాప్ రేంజ్ లో పెరిగిపోయాయి. దీంతో ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతం దేశంలోనే అత్యంత ఖరీదైన వాణిజ్య మార్కెట్ గా ఉంది. ఇక ఈ అద్దెల పెరుగుదలలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు అనరాక్ సంస్థ నివేదికలో స్పష్టం చేసింది.ముంబైలో గతంతో పోలిస్తే 28శాతం అద్దెలు పెరిగాయట. 2022లో చదరపు అడుగు రూ. 131 ఉండగా.. 2025లో చదరపు అడుగు రూ. 168కు పెరిగినట్లు నివేదిక స్పష్టం చేసింది. 2022 నుంచి 2025 మధ్యలో ముంబైతోపాటు ఢిల్లీ, హైదరాబాద్ నగరాల్లోనూ అద్దెలు పెరిగినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో ఆఫీసు స్థలాల అద్దెలు గత నాలుగేళ్లలో 24.1 శాతం పెరిగింది. ఇక ఢిల్లీలో 20శాతం పెరిగింది.

## ఏపీలో.. జూన్ 4 తరువాత



**విజయనగరం:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప్రయ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూట మి ప్రభుత్వం.. పై వైఎస్ఆర్సీపీ సీనియర్ నా యకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఘాటు విమర్శలు సంధించారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల తరుపున చంద్రబాబు ప్రభుత్వాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలదీస్తే, కనీసం దానిపై సమాధానం చెప్పే స్థితిలో కూడా లేదని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విజయనగరం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.ఏడాది కాలంలో హామీల అమలును అటకె క్కించిన ప్రభుత్వం తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే వైఎస్ జగన్‌పై వ్యక్తిగతంగా టీడీపీ- జనసేన- బీజేపీ నాయకులు విమర్శల దాడి చేస్తోన్నారని విమర్శించారు.

## దేశంలో కోవిడ్ కొత్త వేరియంట్లు ఆస్పత్రులకు కీలక ఆదేశాలు



**హైదరాబాద్:**గతంలో ప్రపంచాన్ని వణికించి వదిలిన కరోనా వైరస్ నుంచి తేరుకొని లక్షల కుటుంబాలు కాస్త ఉపశమనంగా ఉన్నాయి అని అంటున్నారు. నాడు కోల్పోయిన కుటుంబ సభ్యులు మిగిల్చిన దూరాన్ని కాస్త సర్దుకుని ఉంటున్నారని చెబుతున్నారు! ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి పంజా విసురుతోంది కరోనా వైరస్! ఈ సందర్భంగా దేశంలో కొత్త వేరియంట్లతో ముంచుకొస్తుందని అంటున్నారు.అవును... కరోనా వైరస్ మరోసారి పంజా విసురుతోంది. ఇందులో భాగంగా.. దేశంలోని పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ప్రధానంగా పట్టణాల్లో కొత్త కేసుల సంఖ్య ఎక్కువగా ఉందని అంటున్నారు. ఈ సందర్భంగా... కోవిడ్ కొత్త వేరియంట్లు ఎన్.బీ.1.8.1, ఎల్.ఎఫ్.7 లను భారత్ లో గుర్తించినట్లు ఇండియన్ సర్స్-కోవ్-2 జినోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) తాజాగా వెల్లడించింది.వీటిలో ఎన్.బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్ లో వెలుగుచూడగా.. ఎల్.ఎఫ్.7 రకానికి సంబంధించిన కేసులను మే నెలలో గుర్తించినట్లు ఇన్సాకాగ్ తెలిపింది. ఈ సమయంలో... ముక్కు కారడం, జలుబు, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తాయని.. బాధితులు నాలుగు రోజుల్లోనే కోలుకుంటున్నారె వైద్య నిపుణులు చెబుతున్నారు!ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీతో పాటు కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఏపీ సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు వెలుగుచూస్తున్నాయి. ఈ క్రమంలో కేరళలో మే నెలలో ఇప్పటివరకూ 182 కేసులు నమోదైనట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. మరోపక్క గత మూడేళ్లలో తొలిసారిగా దేశ రాజధాని ఢిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని అంటున్నారు.దీంతో... ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా... ఆస్పత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్లు, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించింది. దీంతో.. అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. ప్రభుత్వ ఆసుపత్రులు టెస్టింగ్ కిట్లు, బెడ్లు, ఆక్సిజన్ సిలెండర్ల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాయి.కాగా.. ఇటీవల కాలంలో ఆసియా దేశాలు.. మరి ముఖ్యంగా చైనాతో పాటు సింగపూర్, థాయిలాండ్, హాంకాంగ్ లలో కోవిడ్ - 19 వ్యాప్తి విపరీతంగా ఉందంటూ కథనాలొస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా వారానికి వేల సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి!

## విజయవాడ-గుంటూరు మధ్యలో వైసీపీ రాజధాని



**అమరావతి:**రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆలోచనలు రకరకాల చర్చకు దారితీస్తున్నాయి. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయితే విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని నిర్మిస్తారని వైసీపీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. దీంతో గతంలో లేవనెత్తిన మూడు రాజధానుల అంశం వెనక్కి వెళ్లినట్లేనని అంటున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు మూడు రాజధానుల ప్రతిపాదనను తిరస్కరించడంతో జగన్ ఆలోచన మార్చుకున్నారని, విజయవాడ-గుంటూరు మధ్యలో 500 ఎకరాల్లో రాజధాని నిర్మాణానికి ఆయన సుముఖంగా ఉన్నట్లు చెబుతున్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ రెండు రోజుల క్రితం నిర్వహించిన మీడియా సమావేశంలో రాజధాని అమరావతిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం అట్టహాసంగా నిర్మిస్తున్న అమరావతిపై తన అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఎప్పటిలానే రాజధాని కోసం వేల కోట్లు అప్పు చేయడాన్ని తప్పుబట్టారు. గతంలో తాను ప్రతిపాదించిన మూడు రాజధానులకు బదులుగా కొత్తగా విజయవాడ-గుంటూరు మధ్యలో నాగార్జున యూనివర్సిటీ భూముల్లో రాజధాని నిర్మించొచ్చు కదా? అంటూ ప్రతిపాదించారు. అక్కడ 500 ఎకరాల భూములు ఉన్నాయని, వాటిలో అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం నిర్మిస్తే సరిపోతుందని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత గుంటూరు, విజయవాడ నగరాలు వాటింతట అవే అభివృద్ధి చెందుతాయని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.
అయితే జగన్ ప్రతిపాదనలను కూటమి పార్టీల నేతలు విమర్శి స్తుండగా, వైసీపీ అనుకూల శ్రేణులు మాత్రం సమర్థిస్తున్నాయి. మూడు రాజధానుల ప్రతిపాదనపై వెనక్కి తగ్గిన జగన్.. అమరావతిని ఏకైక రాజధానిగా పరోక్షంగా అంగీకరించారని అంటున్నారు. అయితే ప్రభుత్వం రైతుల భూముల్లో భారీ భవనాలను కట్టడాన్ని వ్యతిరేకిస్తూ.. నాగార్జున యూనివర్సిటీ భూములను స్వాధీనం చేసుకుని రాజధాని నిర్మిస్తే డబ్బు ఆదా అవుతుందని తన ఆలోచన బయటపెట్టారని అంటున్నారు. అయితే జగన్ ఆలోచనలు కార్యరూపం దాల్చే అవకాశాలు లేవని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పనులను పట్టాలెక్కించదన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వానికి గుండెకాయ వంటి అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాల కోసం ఐకానిక్ టవర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా పునః ప్రారంభ పనులను మొదలపెట్టారు. ఇలాంటి సమయంలో జగన్ ప్రతిపాదన వృథా ప్రయాసగా కొట్టిపడేస్తున్నారు. అయితే వైసీపీ అధినేతలో వచ్చిన రాజకీయ మార్పుగా దీనిని అభివర్ణిస్తున్నారు. తొలి నుంచి అమరావతిలో రాజధానిని వ్యతిరేకిస్తున్న వైసీపీ.. ఇప్పుడు సీఆర్డీఏ పరిధిలోని నాగార్జున వర్సిటీలో రాజధాని నిర్మించాలని ప్రతిపాదించడం ద్వారా పరోక్షంగా అమరావతిని సమర్థించేనట్లేనా? అనే చర్చ జరుగుతోంది.మరోవైపు జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే ఆయన ప్రతిపాదన కార్యరూపం దాల్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వానికి ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది. ఇదే టైంలో మరో మూడేళ్లలో రాజధానిని పూర్తి చేస్తామని కూటమి ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. దీంతో జగన్ ఆలోచనలు ఊహాలకే పరిమితమంటున్నారు. అంతేకాకుండా రాష్ట్ర రాజధానిగా అమరావతిని నోటిఫై చేయించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభు త్వం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు హోంమంత్రి అమితాషా ను కలిసి దీనిపై చర్చించారు. వచ్చే శీతాకాల సమావేశాల్లోనే రాజధాని అమ రావతికి చట్టబద్ధత తీసుకురావాలని చూస్తున్నారు. దీంతో కూ టమి ప్రభుత్వం ఎత్తుగడలను అడ్డుకోడానికి వైసీపీ ప్రయ త్నిసు ్తందా? బీజేపీ పెద్దలతో పరిచయాలను ఉపయోగించుకుని బిల్లు పార్లమెంటుకు రాకుండా చూడగలదా? అనేది ఆసక్తి రేపుతోంది.

## తాళి కట్టే వేళ 'లవ్' బాంబ్.. చివరి నిముషంలో వధువు సంచలన నిర్ణయం



**హాసన్ :**సినిమాల్లో చూసినట్లుగానే.. పెళ్లి మండపంలో సరిగ్గా తాళి కట్టే సమయానికి అంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు. పెళ్లి చేసుకోనంటూ వధువు మొండికేయడంతో వరుడితో పాటు, బంధువులు, పెద్దలు అందరూ నిర్ఘాంతపోయారు. ఈ ఘటన మే 23న హాసన్ పట్టణంలో జరిగింది.హాసన్‌లోని ఆదిచుంచనగిరి కల్యాణమండపంలో పల్లవి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేణుగోపాల్‌ల వివాహం ఘనంగా జరుగుతోంది. శాస్త్రోక్తంగా అన్ని పూజలు, సంప్రదాయాలు పూర్తయ్యాయి. వధూవరులను పెళ్లి వేదికపైకి తీసుకువచ్చారు. ఇంకేముంది, మాంగళ్య ధారణ కార్యక్రమం పూర్తి చేయడమే తరువాయి. సరిగ్గా అదే సమయంలో వధువు పల్లవి సడన్‌గా "ఈ పెళ్లి నాకు వద్దు!" అని తేల్చి చెప్పింది. అందరూ అవాక్కయ్యారు.లవర్ ఉన్నాడు.. అతడినే చేసుకుంటా!పల్లవి అక్కడితో ఆగకుండా.. "నేను వేరే అబ్బాయిని ప్రేమిస్తున్నాను, అతడినే పెళ్లి చేసుకుంటాను!" అని తెగేసి చెప్పింది. వెంటనే తన గదిలోకి వెళ్లిపోయింది. తల్లిదండ్రులు ఎంత బుజ్జగించినా ఆమె వినలేదు. విషయం పోలీసుల దాకా వెళ్లింది. పోలీసులు వచ్చి రాజీ ప్రయత్నాలు చేసినా, పెళ్లికూతురు అస్సలు మెట్టు దిగలేదు.
లక్షలు ఖర్చు.. పరువు పోయింది!ఇంత పెద్ద నాటకం జరగడంతో వరుడు వేణుగోపాల్ కూడా తీవ్ర అవమానానికి గురయ్యాడు. "ఈ పెళ్లి నేను చేసుకోను!" అని స్పష్టంగా చెప్పేశాడు. ఈ పరిణామాలతో వధువు తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. పల్లవి మనసు మాత్రం కరగలేదు. పల్లవికి ప్రేమ వ్యవహారం ఉందని తమకు అస్సలు తెలియదని బంధువులు చెప్పారు. తెలిసుంటే ఈ పెళ్లి కుదిర్చేవాళ్లమే కాదని అన్నారు.తల్లిదండ్రులు షాక్‌లో ఉండటంతో ఏమీ మాట్లాడలేకపోయారు. పెళ్లి కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. అన్ని రకాలుగా నష్టపోయారు. పెళ్లికొడుకు తరపు వారు కూడా బాగా ఖర్చు చేశారు. ఆ మొత్తాన్ని పెళ్లికూతురు కుటుంబం నుంచి ఇప్పించాలని పోలీసులను కోరారు. పరువు తీశావు కదే! అని బంధువులు తిట్టుకుంటూ వెళ్లిపోయారు. ఈ ఘటనతో పెళ్లి మండపం రణరంగంగా మారింది. మరి ఈ పరిణామాల తర్వాత పల్లవి ఏం చేయబోతోంది? ఆమె ప్రేమించిన యువకుడు ఎవరు? అనేది తెలియాల్సి ఉంది.

## బంగ్లాలో మరో తిరుగుబాటు సైన్యం యూనస్



**బంగ్లాదేశ్:**బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై ఆర్మీ తిరుగుబాటు చేయనుందనే వార్తలు వెలువడుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వ తాత్కాలిక సారథి మొహమ్మద్ యూనస్, ఆర్మీ చీఫ్ వకర్-ఉజ్ జమాన్ మధ్య విభేదాలు తలెత్తినట్లు కథనాలు వస్తున్నాయి. దీంతో తాత్కాలిక ప్రభుత్వ సారథి యూనస్ తన పదవికి రాజీనామా చేయనున్నట్లు చెబుతున్నారు. దీనంతటికి ప్రధాన కారణం బంగ్లాలో ఎన్నికలు లేకుండానే తన ప్రభుత్వాన్ని కొనసాగించాలని యూనస్ భావిస్తుండగా, ఈ ఏడాది డిసెంబరులోగా ఎన్నిక నిర్వహించి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని స్థాపించాలని ఆర్మీ కోరుకోవడమేనంటున్నారు.ఈ నేపథ్యంలో ముందు సంస్కరణలు ఆ తర్వాతే ఎన్నికలు అంటూ యూనస్ మద్దతుదారులు ర్యాలీ చేసేందుకు సిద్ధమయ్యారు. దీనిపై ఆర్మీ ఆగ్రహంగా ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో ఏ క్షణంలో ఏమవుతుందనే టెన్షన్ ఎక్కువవుతున్నట్లు చెబుతున్నారు. తాత్కాలిక సారథి యూనస్ ఐదేళ్లపాటు పదవిలో కొనసాగాలని భావించడంతో ప్రస్తుతం బంగ్లాదేశ్ లో సంక్షోభం నెలకొనే పరిస్థితులు ఏర్పడ్డాయని అంటున్నారు.కాగా, డిసెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ చీఫ్ వకర్-ఉజ్ జమాన్ ఇచ్చిన పిలుపునిచ్చిన తర్వాత తన పదవికి రాజీనామా చేస్తానని యూనస్ ప్రకటించడంతో ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. ఎన్నికలు ఎప్పుడు జరిగితే అప్పుడు యూనస్ ప్రభుత్వ పదవీకాలం పూర్తవుతుంది. దీంతో ఆయనే ప్రధానిగా కొనసాగాలని కోరుతున్నవారు ఆందోళనలు చేస్తున్నారు.దేశంలో నిరుద్యోగ సమస్యపై మొదలైన ఉద్యమం హింసాత్మకంగా మారడంతో గత ఏడాది ఆగస్టులో బంగ్లాదేశ్ ప్రధానిగా షేక్ హసీనా తప్పుకోవాల్సివచ్చింది. ఉన్నపళంగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఆర్మీ సహకారంతో తాత్కాలిక ప్రధా నిగా యూనస్ బాధ్యతలు స్వీకరించారు. అయితే ఇప్పుడు ఆ యన స్థానంలో ఎన్నికల నిర్వహణకు పూనుకోవడంతో ఆయన మద్దతుదారులు మరో ఉద్యమాన్నికి తెరలేపుతున్నారు. ఈ పరిస్థి తుల్లో తాను పదవిలో కొనసాగలేనని, మరో ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని విద్యార్థి నాయకులే ఏర్పాటు తెలిపింది.

## మహానాడు ముస్తాబు.. ఎవరూ ఊహించని రీతిలో



**కడప:**టీడీపీ పసుపు పండుగ మహానాడుకు మరో మూడు రోజులు మాత్రమే సమయం ఉంది. కడపలోని కమలా పురం-కడప నియోజకవర్గాల మధ్య ఉన్న శివారు ప్రాంతంలో హైవేను ఆనుకుని ఉన్న 200 ఎకరాల స్థలం లో నిర్వహిస్తున్న మహానాడుకు ఏర్పాట్లు వడివడిగా సాగుతున్నాయి. ఈ దఫా ఉన్న ప్రత్యేక పరిస్థితులు.. పార్టీ జోష్ కారణంగా మహానాడును అధిరిపోయేలా నిర్వహించేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.దీనిలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయని పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇప్పటికే మంత్రి వర్గంలోని సగానికిసగం మంది అమాత్యులు కడపకు చేరుకున్నారు. అక్కడే తిష్ఠవేశారు. ఏర్పాట్లు చూస్తున్నారు. ఇక, మొత్తంగా మూడు రోజులు నిర్వహించే మహానాడులో మూడు రోజులూ చాలా ప్రత్యేకతలు ఉండేలా చూస్తున్నారు. తీర్మానాలు కామనే అయినా.. ఈ దఫా తీర్మానాలతో పాటు భవిష్యత్తును కూడా ప్రస్తావించనున్నారు.ఇక, సభా ప్రాంగణాన్ని దేశ విదేశీ హంగులతో తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా సభా ప్రాంగణాన్ని విదేశీ పుష్పాలతో అలంకరిస్తున్నారు. ఇప్పటి వరకు దేశీయ పుష్పాలతో నే అలంకరించినా.. ఈ సారి మాత్రం ముస్తాబుకు ప్రాధాన్యం పెంచారు. దీనికి సంబంధించి కాంట్రాక్టును కూడా ఖరారు చేశారు. అదేవిధంగా భోజనాలను కూడా ప్యాకింగ్ స్టయిల్లో అందించేందుకు రెడీ అయ్యారు. ప్రతిసారీ అక్కడే వండి వడ్డిస్తున్నారు.కానీ, ఈ సారి ఎక్కువ మంది వస్తారన్న అంచనాతో సుమారు 5 లక్షల మంది వరకు సభలకు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసిన నేపథ్యంలో అంతమందికి అక్కడే వండించి వడ్డించడం ఇబ్బందిగా మారే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ సారి ప్యాకింగ్ సిస్టమ్‌ను ఎంచుకుంటున్నారు. దీని వల్ల ఇబ్బందులు కూడా ఉండబోవని తెలుస్తోంది. ఇక, పార్కింగు కు సభా ప్రాంగణానికి మధ్య అరకిలో మీటరు దూరం పెట్టారు.

## ఆ ఇద్దరూ వైవిధ్యమైన సారథులు నా కెప్టెన్సీ మంత్ర ఇదే



భారత టెస్టు సారథిగా ఎంపికైన శుభ్‌మన్ గిల్ త్వరలోనే ఇంగ్లండ్ పరీక్షను ఎదుర్కోనున్నాడు. సీనియర్లు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీలు వీడ్కోలు పలకిన వేళ .. సుదీర్ఘ ఫార్మాట్‌కు 37వ సారథిగా ఎంపికైన గిల్ తన ముద్ర వేసేందుకు సిద్ధమవుతున్నాడు. రోహిత్, విరాట్ నాయకత్వంలో ఆడిన ఈ కుర్రాడు ఇప్పుడు కెప్టెన్‌గా టీమిండియాను గెలుపు శిఖరాల వైపు నడపనున్నాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ప్లే ఆఫ్స్ చేర్చిన గిల్.. టెస్టు సారథ్యంపై తొలిసారి స్పందించాడు. తన అభిమాన క్రికెటర్లు అయిన రోహిత్, కోహ్లీలలోని కెప్టెన్సీ లక్షణాలను తాను పుణికి పుచ్చుకోవాలని భావిస్తున్నట్టు వెల్లడించాడీ యువ సారథి. 'రోహిత్, కోహ్లీ.. ఇద్దరి కెప్టెన్సీ విభిన్నంగా ఉంటుంది. అయితే.. వాళ్లిద్దరి లక్ష్యం ఒక్కటే జట్టును గెలిపించాలి. వీళ్లలో ఈ కామన్ పాయింట్ నాకు బాగా నచ్చేది. కెప్టెన్‌గా విజయం సాధించాలంటే ప్రత్యేకమైన స్టయిల్ ఉండాలి. విరాట్ విషయానికొస్తే.. మైదానంలో చాలా దూకుడుగా ఉంటాడు. జట్టును ముందుండి నడిపించాలని ఆరాటపడుతాడు.

# ఫైనల్లో శ్రీకాంత్



ఆరేండ్ల తర్వాత తొలిసారి తుది పోరుకు మలేషియా మాస్టర్స్ టోర్నీ కౌలాలంపూర్: భారత సీనియర్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్ సత్తాచాటాడు. గత కొన్నేండ్లుగా గాయాలకు తోడు నిలకడలేమితో సతమతమవుతున్న శ్రీకాంత్ మలేషియా మాస్టర్స్ టోర్నీలో ఫైనల్లోకి దూసుకెళ్లాడు. తద్వారా ఆరేండ్ల వ్యవధిలో తొలిసారి బీడబ్ల్యూఎఫ్ టోర్నీలో శ్రీకాంత్ తుదిపోరులో నిలిచాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో శ్రీకాంత్ 21-18, 24-22తో యుషి తనాకా(జపాన్)పై అద్భు త విజయం సాధించాడు. హెూరాహెూరీగా సాగిన పోరులో తన అనుభవాన్ని ఉపయోగించుకున్న శ్రీకాంత్..ప్రపంచ 23వ ర్యాం కర్ యుషిని వరుస గేముల్లో చిత్తుచేశాడు. 2019 ఇండియా ఓపెన్‌లో రన్నరప్ తర్వాత శ్రీకాంత్ టైటిల్ పోరుకు అర్హత సాధించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఆది నుంచే తనదైన దూకుడు కనబరిచిన ఈ 65వ ర్యాంక్ ప్లేయర్ ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశమివ్వకుండా కీలక పాయింట్లు ఖాతాలో వేసుకున్నాడు. తొలి గేమ్‌ను 21-18తో సొంతం చేసుకున్న ఈ మాజీ వరల్డ్‌నంబర్‌కు మలి గేమ్‌లో ప్రత్యర్థి నుంచి ధీటైన పోటీ ఎదురైంది. పాయింట్, పాయింట్‌కు నువ్వానేనా అన్నట్లు పోరాటం కొనసాగింది. చివరి దశలో తనా కా తప్పు చేయడం శ్రీకాంత్‌కు కలిసొచ్చింది.

## ఇంగ్లాండ్ టూర్‌లో షమీకి దక్కని చోటు.

## అర్ష్‌దీప్‌కు పిలుపు..! అగర్కార్ ఏమన్నాడంటే.



అందరూ ఊహించిన విధంగా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీకి ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ప్రకటించిన టీమిండియా జట్టులో చోటు దక్కలేదు. అతని స్థానంలో లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తొలిసారిగా టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. బీసీసీఐ శనివారం ఇంగ్లాండ్ పర్యటన కోసం 18 మంది సభ్యుల భారత జట్టును ప్రకటించింది. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు టెస్టులు ఆడుతుంది. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ కొత్త సైకిల్ ఇదే సిరీస్‌తో మొదలవనున్నది. అర్ష్‌దీప్‌కు తొలిసారిగా టెస్ట్ జట్టులో చేరగా.. మహమ్మద్ షమీకి చోటు దక్కలేదు. షమీ చివరిసారిగా దాదాపు రెండేళ్లుగా టెస్టులు ఆడడం లేదు. చివరిసారిగా ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ తరఫున బరిలోకి దిగాడు. గాయం కారణంగా 14 నెలలు దూరమయ్యాడు. ఆ తర్వాత షమీ ఈ ఏడాది జనవరిలో అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేశాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతున్నాడు. తొమ్మిది మ్యాచులు ఆడిన షమీ.. ఆరు వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ క్రమంలో ఫిట్‌నెస్‌పై అనుమానాలు వ్యక్తమవయ్యాయి. ప్రస్తుతం టెస్టుల్లో సుదీర్ఘంగా బౌలింగ్ చేయగలడా? అన్నది సందేహాస్పదంగా మారింది. జట్టులో చోటు దక్కకపోవడానికి ఇదే కారణమని తెలుస్తున్నది. మరో వైపు అర్ష్‌దీప్ సింగ్ టీ20ల్లో బౌలింగ్‌లో రాణిస్తున్నాడు. ఇంగ్లాండ్‌లో స్వింగ్‌ను సద్వినియోగం చేసుకొని రాణించే అవకాశాలున్నాయి. అర్ష్‌దీప్ సింగ్ 21 ఫస్ట్‌క్లాస్ మ్యాచులు ఆడాడు. 30.37 సగటుతో 66 వికెట్లు పడగొట్టాడు. రెండుసార్లు ఐదు వికెట్లు తీశాడు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్‌లో అర్ష్‌దీప్ 11 మ్యాచుల్లో 16 వికెట్లు తీశాడు. అర్ష్‌దీప్ ఇంగ్లాండ్‌లో కెంట్ తరఫున ఆడిన అనుభవం ఉంది. అయితే, మహ్మద్ షమీకి ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయకపోవడం చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. షమీ సైతం ఫిట్‌గా లేడని, అందుకే అతన్ని ఎంపిక చేయలేదని తెలిపాడు.

## డొమెస్టిక్ క్రికెట్‌లో పరుగుల వరద.. సీన్ కట్ చేస్తే

## ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ టెస్టు జట్టులోకి కరుణ్ నాయర్..!



ఎ ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టును బీసీసీఐ గురువారం ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కార్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ 18 మంది సభ్యుల జట్టును శనివారం ప్రకటించింది. కరుణ్ నాయర్ జట్టులో చోటుదక్కించుకున్నాడు. దాదాపు ఏడేళ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి తిరిగివచ్చాడు. ఆరుగురు స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్, ఇద్దరు వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్, ఇద్దరు స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్లు, ఇద్దరు పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్లు, ఐదుగురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్లు, ఓ స్పెషలిస్ట్ స్పిన్నర్‌కు జట్టులో చోటు కల్పించింది. ఇంగ్లాండ్ పర్యటనకు భారత జట్టు.. ఇండియా-ఏ నుంచే తొమ్మిది మంది సీనియర్ జట్టులో ఛాన్స్..! టీమిండియాలోకి కరుణ్ నాయర్ పునరాగమం సినిమా స్టోరీలాగే అనిపిస్తోంది. ఇటీవల డొమెస్టిక్ క్రికెట్‌లో పరుగుల వరద పారించిన నాయర్‌కు బీసీసీఐ భారత-ఏ జట్టుతో పాటు సీనియర్ జట్టులో సైతం చోటు కల్పించింది. కరుణ్ పునరాగమనం చూస్తే సినిమా స్టోరీ కంటే తక్కువ కాదు. 2022 సంవత్సరంలో వరుస వైఫల్యాల తర్వాత నాయర్ ఓ భావోద్వేగ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. 'ప్రియమైన క్రికెట్, నాకు మరో అవకాశం ఇవ్వండి' అంటూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం కరుణ్ నాయర్‌కు మరోసారి అవకాశం వచ్చింది. ఈ సారి వచ్చిన అవకాశాన్ని ఎలాగైనా వాడుకొని టీమిండియాలో స్థానం సుస్థిరం చేసుకోవాలని తహతహలాడుతున్నారు. కరుణ్ నాయర్ 2016లో భారతదేశం తరఫున అరంగేట్రం చేశాడు. టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ చేసినప్పటికీ, చాలాకాలం జట్టు తరఫున ఆడలేకపోయాడు. ఒకసారి జట్టుకు దూరంగా తిరిగి మళ్లీ జట్టులోకి చేరేందుకు చాలా సంవత్సరాలు పట్టింది. 2022లో కర్నాటక జట్టు నుంచి సైతం తప్పించారు. ఆ సమయంలోనే తనకు మరోసారి అవకాశం ఇవ్వాలంటూ సోషల్ మీడియా వేదికగా వేడుకున్నాడు. టీమ్ ఇండియా టెస్ట్ సిరీస్‌కు కెప్టెన్‌గా గిల్.. ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టును ప్రకటించిన బీసీసీఐఇంగ్లాండ్‌లో టీమిండియా సుదీర్ఘంగా టెస్ట్ క్రికెట్ ఆడబోతున్నది. ఈ సిరీస్‌లో కరుణ్ నాయర్ అద్భుత ప్రదర్శన చేయగలిగితే టీమిండియాలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకునే అవకాశాలున్నాయి. ప్రస్తుతం సీనియర్ ప్లేయర్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ టెస్టులకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఈ అవకాశాన్ని కరుణ్ నాయర్ సద్వినియోగం చేసుకొని అద్భుత ఇన్నింగ్స్ ఆడగలిగితే.. రోహిత్, కోహ్లీ స్థానంలో చోటు సంపాదించేందుకు వీలుంటుంది. హర్షిత్ రాణా.. సర్ఫరాజ్ ఖాన్ డ్రాప్.. బుమ్రా, షమీపై బీసీసీఐ ఏమన్నదంటేభారత్ తరఫున కరుణ్ నాయర్ 62 సగటుతో పరుగులు చేశాడు. టీమిండియా తరఫున కేవలం ఆరు టెస్టు మ్యాచుల్ల 62.33 సగటుతో 374 పరుగులు చేశాడు. ఇందులో ట్రిపుల్ సెంచరీ ఉండడం విశేషం. వరుస ఏడు ఇన్నింగ్స్‌లో 4, 13, 303నాటౌట్, 26, 0, 23, 5 పరుగులు చేశాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో కరుణ్ 49.16 సగటుతో 8,211 పరుగులు చేశాడు. ఇందులో 23 సెంచరీలు, 36 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టీమిండియా సీనియర్ జట్టు తరఫున ట్రిపుల్ సెంచరీ చేసినా చాలాకాలం జట్టుకు దూరం కావాల్సిన పరిస్థితి ఎదురైంది. 2018లో ఇంగ్లాండ్‌లో పర్యటించిన జట్టులో నాయర్‌కు చోటు దక్కింది. కానీ, ఆ సిరీస్‌లో ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడే అవకాశం దక్కలేదు. రజత్ పాటిదార్‌కు షాక్.. రూ.24లక్షల జరిమానా విధించిన ఐపీఎల్ పరిపాలన..! నాయర్ చివరిసారిగా ఫిబ్రవరి 2017లో టీమిండియా తరఫున బరిలోకి దిగాడు. ధర్మశాల వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో కనిపించాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో కరుణ్ నాయర్‌కు చోటు దక్కినా.. తుది జట్టులో చోటు కల్పిస్తే.. ఎనిమిది సంవత్సరాల తర్వాత మళ్లీ భారత్ తరఫున టెస్టు ఆడనున్నాడు. 2016లో కరుణ్ నాయర్ టీమిండియా తరఫున రెండు వన్డే మ్యాచులు ఆడాడు.

## వీడ్కోలుపై నాలుగు నెలల్లో నిర్ణయం వచ్చే సీజన్‌కు సారథి అతడే.



ఐపీఎల్ 18వ సీజన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ పరాజయంతో ముగించింది. లీగ్ దశ చివరి పోరులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో గుజరాత్ టైటాన్స్‌కు మహేంద్ర సింగ్ ధోనీ సేన చెక్ పెట్టింది. అయితే.. ఇప్పుడు అందరి మెదళ్లలో తాలా మరో సీజన్ ఆడతాడా? అనే ప్రశ్నే ఉత్పన్నమవుతోంది. రెగ్యులర్ సారథి రుతురాజ్ గైక్వాడ్ గాయంతో తప్పుకోగా.. మళ్లీ పగ్గాలు అందుకున్న మహీ వీడ్కోలుపై మరో నాలుగు నెలల్లో నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. అంతేకాదు వచ్చే సీజన్‌కు కెప్టెన్ ఎవరు? అనే విషయంపై కూడా స్పందించాడీ లెజెండ్. గుజరాత్‌పై గెలుపు అనంతరం ధోనీ మాట్లాడుతూ మాట్లాడుతూ సీఎస్కే భవితవ్యం.. వీడ్కోలు విషయాలపై గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'ఈ సీజన్ మాకు అనుకూలంచలేదు. బ్యాటింగ్ యూనిట్‌గా విఫలయం అయ్యాం. కానీ, ఈరోజు మా కుర్రాళ్లు ఖతర్నాక్ ఆడారు. నా విషయానికొస్తే ఇంకా నాలుగైదు నెలల సమయం ఉంది. రిటైర్మెంట్ నిర్ణయంపై నేను తొందరపడడం లేదు. అలా అనీ నేను మరో సీజన్ ఆడుతాను అనిగానీ, ఆడను అనిగానీ చెప్పలేను.

## ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు పేస్ అస్త్రం.. ఫుల్ ఖుషీలో ఆర్సీబీ



ఐపీఎల్ 18వ సీజన్ ప్లేఆఫ్స్ మ్యాచ్‌లకు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(కు గుడ్‌న్యూస్. తొలి టైటిల్ కలను సాకారం చేసుకోవాలనుకుంటున్న ఆ జట్టు పేస్ బలం మరింత పెరగనుంది. టోర్నీ పునరుద్ధరణ తర్వాతి రెండు లీగ్ మ్యాచ్‌లకు దూరమైన ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ తిరిగి స్క్వాడ్‌తో కలిశాడు. ఆదివారం ఈ విషయాన్ని ఆర్సీబీ హెడ్‌కోచ్ దినేశ్ కార్తిక్ వెల్లడించాడు. 'హేజిల్‌వుడ్ మళ్లీ ఆర్సీబీతో కలవడం పట్ల యావత్ బెంగళూరు సంతోషంగా ఉంది. ఎందుకంటే.. పవర్ ప్లే, డెత్ ఓవర్లలో తాను ఎంత ప్రమాదకరమైన బౌలరో హేజిల్ నిరూపించాడు. ఇప్పుడు అతడు మాతో ఉన్నాడు. ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు అతడు అందుబాటులో ఉండడం నిజంగా మాకు ప్లస్ పాయింట్' అని కార్తిక్ తెలిపాడు.

# ఎఫ్‌డీఐలు తిరోగమనం

**2024-25లో భారీగా తగ్గిన విదేశీ పెట్టుబడులు**



**న్యూఢిల్లీ, :** విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆకట్టుకోవడంలో నరేంద్ర మోదీ సర్కార్ విఫలమవుతున్నది. గడిచిన కొన్నేండ్లుగా తగ్గుముఖం పట్టిన ఎఫ్‌డీఐలు..గడిచిన ఆర్థిక సంవత్సరంలోనూ భారీగా పడిపోయాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లోకి కేవలం 353 మిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. ఈ విషయాన్ని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. అంతక్రితం ఏడాది వచ్చిన 10 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలతో పోలిస్తే 96.5 శాతం తగ్గాయని పేర్కొంది. అంతక్రితం ఏడాది రికార్డు స్థాయి ఎఫ్‌డీఐలను ఆకర్షించిన భారత్.. ఆ మరుసటి ఏడాదే భారీగా పడిపోవడం విశేషం. కానీ, విదేశాల్లో పెట్టుబడులు పెట్టే దేశీయ కంపెనీలు భారీగా పెరుగుతున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఆయా సంస్థలు 29 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టాయి. అంతక్రితం ఏడాది పెట్టిన 17 బిలియన్ డాలర్ల కంటే ఇది 50 శాతానికి పైగా అధికం. విదేశీ పెట్టుబడిదారులు దూరం ప్రపంచ దేశాల్లో భారత్ అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్నప్పటికీ విదేశీ పెట్టుబడిదారులు పెద్దగా ఆసక్తిని కనబర్చడం లేదు. దీంతో గడిచిన కొన్నేండ్లుగా భారీగా పెట్టుబడులు పెట్టిన విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు..గతేడాది పెట్టుబడులు పెట్టడానికి వెనుకంజవేశారు. కానీ, దేశీయ ఈక్విటీ మార్కెట్లపై మాత్రం ఎనలేని ప్రేమను కురిపిస్తున్నారు. ఇతర దేశాల ఈక్విటీ మార్కెట్లతో పోలిస్తే సెన్సెక్స్, నిఫ్టీలు రెండంకెల స్థాయిలో రాబడిని పంచడమే ఇందుకు కారణం. మొత్తంగా గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఎఫ్‌డీఐలు 13.7 శాతం పెరిగి 81 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. వీటిలో సగం ఐపీవోకి వచ్చిన సంస్థల్లో ఇన్వెస్ట్ చేశారు. 2023-24 సంవత్సరంలో విదేశీ పెట్టుబడిదారులు 49 బిలియన్ డాలర్ల పెట్టుబడులను తరలించుకుపోయారు. ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ క్యాపిటల్ ఫండ్స్, ఆల్ఫా వేవ్ గ్లోబల్ అండ్ పార్ట్‌నర్స్ గ్రూపు, స్విగ్గీ, విశాల్ మెగా మార్ట్‌లోకి వచ్చిన ఎఫ్‌డీఐలు అత్యధికంగా వచ్చాయి. అలాగే అల్ట్రార్‌నెటివ్ క్యాపిటల్ అసోసియేషన్(ఐవీసీఏ), ఈవై, పీఈ/వీసీ ల నుంచి 26.7 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నార ు. హ్యూందాయ్ మోటర్ ఇండియా తన వాటాను 100 శాతం నుంచి 82.5 శాతానికి తగ్గించుకోవడంతో రూ.27,870 కోట్ల నిధులు సమకూరగా, అలాగే స్విగ్గీ కూడా 2 బిలియన్ డాలర్ల నిధులను సేకరించింది. వీటితోపాటు టెలికం దిగ్గజం సింగ్‌టెల్..భారతీ ఎయిర్‌టెల్‌లో తనకున్న వాటాను మొత్తం విక్రయించగా, అలాగే బ్రిటిష్ అమెరికన్ టొబాకో(బీఏటీ)..ఐటీసీలో ఉన్న తన మొత్తం వాటాను విక్రయించింది. గతేడాది సెప్టెంబర్ నెలలో దేశీయ ఈక్విటీ మార్కెట్లు రాకెట్ వేగంతో దూసుకుపోవడంతో ఒక్కో విదేశీ కంపెనీలు..దేశీయ పెట్టుబడులను ఉపసంహరించుకున్నాయి. తయారీ రంగానికి బ్రేక్‌లు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆకట్టుకోవడంలో తయారీ రంగంతోపాటు ఆర్థిక సేవలు, ఎనర్జీ, కమ్యూనికేషన్ రంగాలు విఫలమయ్యాయి. గత కొన్నేండ్లుగా ఈ రంగాలు ఆశాజనక పనితీరు కనబర్చలేకపోవడంతో విదేశీ పెట్టుబడిదారులు వీటివైపు కన్నెత్తి కూడా చూడలేదు. తయారీ, ఆర్థిక సేవలు, ఎనర్జీ, టెలికం రంగాల్లోకి ఎఫ్‌డీఐలు భారీగా తగ్గడం మొత్తం ఎఫ్‌డీఐలపై ప్రతికూల ప్రభావం చూపాయని సెంట్రల్ బ్యాంక్ తాజా నివేదికలో వెల్లడించింది.

## సింగిల్ చార్జింగ్‌తో 835 కిలోమీటర్లు

**ఈవీను విడుదల చేసిన చైనా సంస్థ షియోమీ**

**న్యూఢిల్లీ,** చైనాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ షియోమీ మరో అడుగుముందుకేసింది. ఇప్పటికే తన తొలి మాడల్‌కు విశేష స్పందన లభిస్తున్న ప్రస్తుత తరుణంలో మరో మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. వైయూ7 పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో గరిష్ఠంగా 835 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. టెస్లాకు చెందిన వై మాడల్‌కు పోటీగా ఈ కారును ప్రవేశపెట్టింది.



ఇప్పటికే విడుదల చేసిన ఎస్‌యూ7 సెడాన్ 2.58 లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయి. ఈ నూతన కారు ప్రత్యేకతలు..సింగిల్ చార్జింగ్‌తో 835 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. అత్యధిక మైలేజీ ఇచ్చే మూడో మాడల్ ఇదే కావడం విశేషం. 96.3 కిలోవాట్ల ఎల్ఎఫ్‌పీ బ్యాటరీతో తీర్చిదిద్దింది. కేవలం 3.23 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ మాడల్ గంటకు 253 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ప్రో మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 770 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

## ఇక బడుగు వ్యాపారుల పైనా జీఎస్టీ!




**న్యూఢిల్లీ, :** మధ్య స్థాయి నుంచి భారీ స్థాయిలో వ్యాపారం చేసే వారిని లక్ష్యంగా చేసుకుని ఎడాపెడా జీఎస్టీ భారాన్ని విధించిన కేంద్రం ఇప్పుడు బడుగు, బలహీన వర్గాలను కూడా పన్ను పరిధిలోకి తేవాలని తహతహలాడుతున్నది. అనధికారిక ఆర్థిక కార్యకలాపాలను నియంత్రించి వారిని కూడా జీఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు కేంద్రం జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహించనుంది. ఈ మేరకు కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) తన ఫీల్డ్ అధికారుల ద్వారా ఆ దిశగా చర్యలు చేపట్టేందుకు కసరత్తులు ప్రారంభించింది. నమోదు కాని సంస్థల ద్వారా పన్ను ఎగవేతలను నిరోధించి నగదు ఆధారిత, లెక్కల్లో చూపని లావాదేవీలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ధ్యేయంగా నిర్ణయించుకుంది. ఇదే కనుక అమలైతే ఇక నుంచి బజ్జీల బండి వాళ్లు, బండ్లపై అరటి పండ్లు అమ్ముకునే వారితో పాటు రోడ్డు పక్కన ఉండే మెకానిక్‌లు, సైకిల్ షాపు వాళ్లు, టైర్లకు గాలి కొట్టేవారు. మధ్య స్థాయి నుంచి భారీ స్థాయిలో వ్యాపారం చేసే వారిని లక్ష్యంగా చేసుకుని ఎడాపెడా జీఎస్టీ భారాన్ని విధించిన కేంద్రం ఇప్పుడు బడుగు, బలహీన వర్గాలను కూడా పన్ను పరిధిలోకి తేవాలని తహతహలాడుతున్నది.. ఇలా ఒకరేమిటి రోడ్డుపక్కన తోటకూర అమ్ముకునే తాత నుంచి, రేగు పండ్లు అమ్ముకునే మామ్మ వరకు అందరిపై జీఎస్టీని ఎడాపెడా విధించడానికి కేంద్రం చకచకా పావులు కదుపుతున్నది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ‘ఒక బృందావనం’ మూవీ రివ్యూ: భావోద్వేగాల ప్రయాణం




సినిమా: ఒక బృందావనం తారాగణం: బాలు, షిన్నోవా, సంవిత, శుభలేఖ సుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా తదితరులు. దర్శకత్వం: సత్య బొత్స నిర్మాతలు: ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ కుమార్ ఇందుపూరు, వెంకట్ రెగట్టే, కిషోర్ తాటికొండ బ్యానర్: సీర్ స్టూడియోస్సంగీతం: సన్నీ-సాకేత్ సినిమాటోగ్రఫీ: రాజ్ నల్లి విడుదల తేదీ: మే 23, 2025టాలీవుడ్ యువ నటులు బాలు, షిన్నోవా, సాన్విత ముఖ్య పాత్రల్లో తెరకెక్కిన చిత్రం ‘ఒక బృందావనం’. ఈ సినిమాలో శు భలేఖ సుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూపాలక్ష్మి, మహేందర్, వంశి నెక్కంటి వంటి పలువురు నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. సత్య బొత్స దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సీర్ స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు నిర్మించారు. ఈ సినిమా ప్రేక్షకుల నుండి మంచి స్పందన పొందుతోంది. తాజాగా ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా ఎలా ఉంది అనేది రివ్యూలో చూద్దాం.కథ రాజా విక్రమ్ (బాలు) ఒక ఈవెంట్ కంపెనీలో కెమెరామెన్‌గా పనిచేస్తూ, ఇంట్లో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటాడు. ఎలాగైనా అమెరికా వెళ్లి బాగా సంపాదించాలనేది అతని కల. మరోవైపు, మహి (షిన్నోవా) తన చనిపోయిన అమ్మ చేయాలనుకున్న డాక్యుమెంటరీ పూర్తి చేయాలనే లక్ష్యంతో, ఇంట్లో పెళ్లి వద్దని చెప్పి బయటకు వచ్చేస్తుంది. నైనికా (సాన్విత) అనే చిన్నారి అనాథాశ్రమంలో ఉంటుంది. ప్రతి సంవత్సరం క్రిస్మస్‌కి జోసెఫ్ (శుభలేఖ సుధాకర్) పేరు మీద ఆమెకు బహుమతులు వస్తూ ఉంటాయి. దీనితో ఎప్పటికైనా జోసెఫ్‌ను కలవాలని, తన తల్లిదండ్రులు ఎవరో తెలుసుకోవాలని నైనిక కోరుకుంటుంది.రాజా తన ప్రేమలో విఫలమై, బ్రేకప్‌తో బాధపడుతున్న సమయంలో, అతని కెమెరా నైపుణ్యాలు నచ్చి మహి తన డాక్యుమెంటరీకి కెమెరామెన్‌గా పని చేయమని అడుగుతుంది. అవసరాలకు డబ్బు కావాలి కాబట్టి రాజా వెంటనే ఒప్పుకుంటాడు. అలా రాజా, మహి ఒక డాక్యుమెంటరీ కోసం కలిసి ప్రయాణిస్తారు. ఈ క్రమంలోనే వారు నైనికను కలుసుకుంటారు. నైనిక జోసెఫ్‌ను కలవాలని ఆశ్రమం నుంచి పారిపోవడానికి కూడా ప్రయత్నిస్తుంది. ఆమెను జోసెఫ్ వద్దకు తీసుకెళ్తామని రాజా, మహి హామీ ఇవ్వడంతో, నైనిక వారి డాక్యుమెంటరీ వీడియోలో భాగం కావడానికి ఒప్పుకుంటుంది. అసలు మహి డాక్యుమెంటరీ దేని గురించి? రాజా అమెరికాకు వెళ్తాడా? జోసెఫ్ ఎవరు? ఆ పాపకు ఎందుకు బహుమతులు పంపిస్తున్నాడు? మహి పెళ్లి జరుగుతుందా? జోసెఫ్ కోసం రాజా, మహి, నైనిక చేసే ఈ ప్రయాణం ఎలా ఉంటుంది? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు తెలియాలంటే సినిమాను థియేటర్లలో చూడాల్సిందే.విశ్లేషణ: హత్తుకునే కథతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కొన్నిసార్లు మంచి సోల్ ఉన్న సినిమాలు వస్తుంటాయి, ఈ సినిమా కూడా ఆ కోవలోకి చెందిందే. మొదటి భాగం అంతా రాజా, మహి, నైనిక పాత్రల పరిచయం, రాజా బ్రేకప్ స్టోరీ, మహి రాజా వెనక డాక్యుమెంటరీ కోసం తిరగడం, డాక్యుమెంటరీ షూటింగ్ తో కాస్త నిదానంగా సాగుతుంది. ఒక మంచి ఎమోషన్ తో ఇంటర్వెల్ వస్తుంది. రెండో భాగంలో జోసెఫ్ ని వెతుక్కుంటూ రాజా, మహి, నైనిక ప్రయాణం ఎలా సాగింది, నైనిక ఎవరు అనే అంశాలపై మంచి ఫీల్ తో సాగుతుంది. ఎటువంటి సంబంధం లేని ఇద్దరు వ్యక్తులు ఒక పాప కోసం ప్రయాణం చేయడం అనే ఎమోషన్ బాగా కనెక్ట్ అవుతుంది. అక్కడక్కడా కాస్త సాగదీసినా ఒక మంచి ఫీల్ ఇచ్చేలా కథని నడిపించారు. ప్రేమ సన్నివేశాలు మాత్రం రెగ్యులర్ గానే అనిపిస్తాయి, చాలా సినిమాల్లో ఇలాంటి సన్నివేశాలు చూసేసాం అనిపిస్తుంది. మహిళా సాధికారత గురించి కూడా మంచి సందేశాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారు.నటీనటులుజి ఒక బృందావనం సినిమాలో నటీనటులందరూ తమ పాత్రల్లో ఒదిగిపోయారు. రాజా పాత్రలో బాలు చక్కటి నటనను కనబరిచారు. మహి పాత్రలో షిన్నోవా ఆకట్టుకునే విధంగా నటించారు. ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ చిన్నారి సాన్విత. నైనికా పాత్రలో ఆమె అద్భుతమైన నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే, శుభలేఖ సుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూపాలక్ష్మి, కళ్యాణి రాజు, మహేంద్ర, వంశి నెక్కంటి వంటి సీనియర్ నటీనటులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు.సాంకేతిక అంశాలుఈ సినిమా విజయంలో సాంకేతిక నిపుణుల కృషి ఎంతో ఉంది. దర్శకుడు సత్య బొత్స ఒక హృదయాన్ని హత్తుకునే, ఫీల్-గుడ్ కథనాన్ని ప్రేక్షకులకు అందించారు. కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు వంటి నిర్మాతలు ఎంతో నిజాయితీతో ఈ సినిమాను రూపొందించారు. రాజ్ కే నల్లి అందించిన సినిమాటోగ్రఫీ సినిమాకు గొప్ప అందాన్నిచ్చింది. ప్రతి సన్నివేశం విజువల్ గా చాలా బాగుంది. సన్నీ %ద% సాకేత్ అందించిన సంగీతం సినిమాకు ప్రాణం పోసింది. ముఖ్యంగా “పసి పసి తనమే” పాట ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది.ముగింపుమొత్తంగా, ఒక బృందావనం ఒక హృదయాన్ని హత్తుకునే కుటుంబ ఎంటర్టైనర్. భావోద్వేగాలను చక్కగా పండించిన ఈ చిత్రం ప్రేక్షకులను కనెక్ట్ చేస్తుంది. కథనం కాస్త నెమ్మదిగా సాగినా, ఒక మంచి ఫీల్ ను అందిస్తుంది. కుటుంబ సభ్యులతో కలిసి చూడదగిన ఒక మంచి సినిమా ఇది.రేటింగ్ : 2.75/5

# మహేష్ బాబు కోసం వెయిట్ చేస్తున్న ముగ్గురు దర్శకులు.. నెక్ట్స్ ఎవరితో అంటే..!



సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పుడు రాజమౌళి దర్శకత్వంలో భారీ బడ్జెట్ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. దుర్గా ఆర్ట్స్ పతాకంపై డాక్టర్ కె.ఎల్.నారాయణ రూ.1500 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అటవీ నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్ గా రూపొందుతున్న ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి స్వరాలందిస్తున్నారు. ఈ సినిమా తర్వాత మహేష్ బాబు హాలీవుడ్ రేంజ్ లో పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకోవడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది .అయితే రాజమౌళితో సినిమా చేస్తే అది కచ్చితంగా హిట్ అవుతుందని అందరికి తెలుసు. కాని గత సెంటిమెంట్ ప్రకారం తర్వాతి సినిమాలు ఫ్లాప్ అవుతాయిఇప్పుడు మహేష్ బాబు తర్వాతి చిత్రం కూడా ఫ్లాప్ అవుతాయని అంచనా వేస్తున్నారు. అయితే అసలు మహేష్ బాబు తన తదుపరి చిత్రం ఎవరి దర్శకత్వంలో చేయనున్నారని ఇప్పటి నుండే చర్చ మొదలైంది. అయితే మహేష్ బాబు కోసం ముగ్గురు స్టార్ డైరెక్టర్లు వెయిటింగ్ లో ఉన్నారని తెలుస్తోంది. వారెవరో కాదు నాగ్ అశ్విన్, సందీప్ రెడ్డి వంగ, బుచ్చిబాబు అని తెలుస్తోంది. వీరి ముగ్గురితో మహేష్ బాబు సినిమాకు ఓకే చెప్పినట్టు ప్రచారం. పుష్ప2తో భారీ హిట్ కొట్టిన సుకుమార్ దర్శకత్వంలో మహేష్ నెక్ట్స్ సినిమా అని అంటున్నారు. వన్ నేనొక్కడినే సినిమా ఫ్లాప్ కావడంతో మహేష్ బాబుకు సుకుమార్ ఎలాగైనా హిట్ ఇవ్వాలనే పట్టుదలతో ఉన్నారు.మరోవైపు సందీప్ రెడ్డి వంగా కూడా మహేష్ బాబుతో సినిమా చేయాలని ఎప్పటినుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. మహేష్‌తోనే యానిమల్ చేయాలని సందీప్ అనుకున్నప్పటికీ ఆ స్టోరీ తనకి విరుద్ధంగా ఉంటుందని మహేష్ తిరస్కరించారు. ఇప్పుడు స్పిరిట్, యానిమల్ పార్క్ పూర్తిచేసి మహేష్ బాబుతో సినిమా చేయాలనే పట్టుదలతో సందీప్ రెడ్డి వంగా ఉన్నారు. ఒక కథను కూడా వినిపించినట్లు తెలుస్తోంది. అయితే సుకుమార్, సందీప్ రెడ్డి వంగాల్లో ఎవరితో ఒకరితో మాత్రం మహేష్ సినిమా పక్కా చేయడం ఖాయంగా కనిపిస్తుంది. మరి రాజమౌళి సెంటిమెంట్ ప్రకారం మహేష్ నెక్ట్స్ చిత్రం హిట్ అవుతుందా లేదా చూడాలి.

# బలగం నటుడు జీవీ బాబు కన్నుమూత..
# సంతాపం తెలిపిన వేణు



ప్రముఖ కమెడీయన్ వేణు తెరకెక్కించిన బలగం సినిమాలో కీలక పాత్ర పోషించి అలరించిన జీవీ బాబు అనారోగ్యంతో కన్నుమూసారు. బలగం చిత్రంలో హీరో ప్రియదర్శి చిన్న తాత అంజన్న పాత్రలో నటించి అలరించారు గత కొంత కాలం నుంచి జీవీ బాబు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృతి చెందారు. జీవీ బాబు మృతి పట్ల డైరెక్టర్ వేణు సంతాపం వ్యక్తం చేస్తూ.. బాబు మొత్తం జీవితం నాటకరంగానికే గడిపారు. ఆయనను బలగం సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం చేసే భాగ్యం తనకు దక్కిందని వేణు అన్నారు. బాబు మృతి గురించి తెలుసుకున్న సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.జీవీ బాబు కిడ్నీలు దెబ్బ తినడం, గొంతుకు ఇన్ ఫెక్షన్ సోకడంతో గత కొద్ది రోజులుగా ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే నోట మాట కూడా రాకపోవడంతో తన బాధను కూడా చెప్పలేకపోయాడు.ఎ ప్రముఖ కమెడీయన్ వేణు తెరకెక్కించిన బలగం సినిమాలో కీలక పాత్ర పోషించి అలరించిన జీవీ బాబు అనారోగ్యంతో కన్నుమూసారు. బలగం చిత్రంలో హీరో ప్రియదర్శి చిన్న తాత అంజన్న పాత్రలో నటించి అలరించారు గత కొంత కాలం నుంచి జీవీ బాబు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృతి చెందారు చాలా రోజులుగా ఆయనకు డయాలసిస్ చేస్తున్నారు. అయితే ఆసుపత్రి బిల్లు చెల్లించలేక కుటుంబ సభ్యులు ఇబ్బంది గురించి తెలుసుకున్న బలగం దర్శకుడు వేణు, ప్రియ దర్శి తదితరులు తమకు తోచినంత ఆర్థిక సహాయం చేశారు. జీవీ బాబు ఆస్పత్రి బిల్లులు ఎక్కువ కావడం, కనీసం మందులు కూడా కొనలేని స్థితిలో కుటుంబ సభ్యులు ఉండగా, వారు తమకు సహాయం చేయాలని, ఆదుకోవాలని ప్రాధేయపడ్డారు.రెండేళ్ల క్రితం విడుదలైన ‘బలగం’ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కాగా, ఇందులో ప్రియదర్శికి చిన్నతాత అంజన్నగా అద్భుతంగా నటించారు జీవీ బాబు. కథని ముందుకు తీసుకోవడంలో ఆయనదే కీలక పాత్ర. మన పల్లె టూర్లలో తాతలు ఎలా ఉంటారో అచ్చం అలాగే ఎంతో సహజంగా నటించి మంచి పేరు తెచ్చుకున్నారు జీవీ బాబు. కొద్ది రోజుల క్రితం బలగం సినిమా నటుడు మొగిలయ్య కూడా అనారోగ్యంతో కన్నుమూసారు

# విజయ్‌సేతుపతి ఏస్ మూవీ రివ్యూ



విజయ్ సేతుపతి, ఆరుముగ కుమార్ కాంబోలో తెరకెక్కిన చిత్రం ఏస్. రుక్మిణీ వసంత్, దివ్యా పిళ్లై, యోగి బాబు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని దర్శక నిర్మాత బి.శివప్రసాద్ తెలుగులోకి తీసుకొచ్చారు. మే 23న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుందో చూద్దాం..కథ ఏంటంటే..జైలు నుంచి విడుదలైన బోల్ట్ కాశీ (విజయ్ సేతుపతి) కొత్త జీవితం మొదలుపెట్టేందుకు మలేషియాకు వస్తాడు. అక్కడ జ్ఞానానందం (యోగి బాబు) అతనికి ఆశ్రయం కల్పిస్తాడు. కల్పన (దివ్యా పిళ్లై) నడిపే హోటల్‌లో చెఫ్‌గా కాశీ పనిలో చేరతాడు. ఈ క్రమంలో రుక్మిణి (రుక్మిణి వసంత్)తో ప్రేమలో పడతాడు. తన పెంపుడు తండ్రి రాజా దొర్రై (బబ్లూ) నుంచి ఇంటిని విడిపించుకోవడానికి ఆమె డబ్బు కూడబెడుతున్న విషయం తెలుసుకుంటాడు. మరోవైపు తన యజమాని కల్పన కూడా హోటల్ లోన్ కట్టలేక ఇబ్బంది పడుతుంటుంది. దీంతో వీరిద్దరి సమస్యలను తీర్చడానికి జ్ఞానానందంతో కలిసి బోల్ట్ కాశీ మలేసియాలో అక్రమ వ్యాపారాలు నడిపించే ధర్మ(అవినాశ్) దగ్గర అప్పు తీసుకుంటాడు. ఈ క్రమంలో వడ్డీ కట్టడం ఆలస్యమైతే ప్రాణాలు తీసే ధర్మ ఉచ్చులో వారు చిక్కుకుంటారు. ఈ ప్రమాదకరమైన పరిస్థితి నుంచి బోల్ట్ కాశీ ఎలా బయటపడ్డాడు? బ్యాంకు దోపిడీతో సంబంధం ఏమిటి? ఈ నేరాలన్నిటి నుంచి తప్పించుకుని, తాను ప్రేమించిన రుక్మిణితో సంతోషంగా జీవిస్తాడా? అసలు బోల్ట్ కాశీ గతం ఏమిటి? చివరికి అతను ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే.విశ్లేషణజి ఏస్ మూవీ కోసం దర్శకుడు అరుముగ కుమార్ మంచి కథను రాసుకున్నాడు. ఆ కథను అంతే ఎంగేజింగ్‌గా ప్రజెంట్ చేశాడు. అయితే కథనం ఊహకు అందేలా సాగుతుండటంతో ఆడియన్స్‌కు బోర్ తెప్పిస్తుంది. అయితే విజయ్ సేతుపతి డార్క్ కామెడీ, యోగిబాబు టైమింగ్, రుక్మిణీ వసంత్ అందాలు ఆ లోపాల్ని కప్పిపుచ్చేస్తుంటాయి. సినిమాలో అసలు కథను మొదలుపెట్టడానికి దర్శకుడు చాలా టైమ్ తీసుకున్నాడు. ఫస్టాఫ్ మొత్తం పరిచయాలతోనే సరిపోతుంది. విజయ్ సేతుపతి, యోగిబాబు ట్రాక్.. హీరో హీరోయిన్ల పరిచయం, ప్రేమ వంటి సన్నివేశాలతో కూల్‌గా సాగుతుంది. విలన్ బాగుంటుంది. ఇంటర్వెల్‌కు అసలు కథ మొదలవుతుంది.సెకండాఫ్ అంతా కూడా అక్కడే తిరిగినట్టు అనిపిస్తుంది. బ్యాంక్‌లో దొంగిలించిన సొమ్ముతో హీరో ఎలా బయటపడతాడు? అసలు ఈ నేరాల్లోంచి ఎలా తప్పించుకుంటాడు? అనే పాయింట్‌తో సెకండాఫ్ మరింత ఇంట్రెస్ట్‌గా ఉంటుంది. క్లైమాక్స్‌లో హీరో చేత డైరెక్టర్ ఆడించే ఆట, ట్విస్ట్ ప్లే కొత్తగా ఉంటుంది. చివర్లో ఇచ్చిన ట్విస్ట్ ఆకట్టుకుంటుంది.సాంకేతికంగా ఈ చిత్రం అందరినీ మెప్పిస్తుంది. కెమెరామెన్ విజువల్స్ ఆకట్టుకుంటాయి. పాటలు వినసొంపుగా ఉంటాయి. శామ్ సీఎస్ ఆర్ఆర్ మెప్పిస్తుంది. ఎడిటింగ్ విషయంలో జాగ్రత్త పడాల్సింది.ఎవరెలా చేశారంటే..బోల్ట్ కాశీగా విజయ్ సేతుపతి కొత్త పాత్రలో కనిపించాడు. మొదటి సారి డార్క్ కామెడీని పండించాడు. ఇక యోగి బాబు అయితే అద్భుతంగా నవ్విస్తాడు. రుక్మిణి వసంత్ అందాలు అందరినీ మెస్మరైజ్ చేస్తాయి. దివ్యా పిళ్లైకి ఓ మంచి పాత్ర దక్కింది. బబ్లూకి ఓ డిఫరెంట్ రోల్ పడింది. అవినాష్ విలనిజం మెప్పిస్తుంది. మిగిలిన పాత్రలు తమ పరిధి మేరకు ఆకట్టుకుంటాయి.రేటింగ్ : 2.75/5

# తారక్ ఫ్యాన్స్‌ని భయపెడుతున్న ఫ్లాప్ సెంటిమెంట్



సామాన్యులకే కాదు సినీ సెలబ్రిటీలకి కూడా కొన్ని సెంటిమెంట్స్ ఉంటాయి. ఎప్పుడు సినిమా పూజా కార్యక్రమం జరపాలి, ఏ దర్శకుడితో చేస్తే హిట్ అవుతుంది, ఏ హీరోయిన్‌తో చేస్తే మనకు ఫెయిర్ అవుతుంది వంటివి కొందరు హీరోలు చెక్ చేసుకుంటారు. అయితే దాదాపు సినీ సెలబ్రిటీలకి సెంటిమెంట్ అనేది తప్పక ఉంటుంది. అయితే ఇప్పుడు తారక్ నటించిన వార్ 2 చిత్రం హిందీలో రిలీజ్ అవుతున్న సమయంలో కొత్త సెంటిమెంట్ బయటకు వచ్చింది. గతంలో టాలీవుడ్ నుండి పలువురు హీరోలు హిందీలో తమ సినిమాలని రిలీజ్ చేసిన ఫలితాన్ని దక్కించుకోలేదు. ఈ క్రమంలో ఎన్టీఆర్ పరిస్థితి ఏంటని ముచ్చటించుకుంటున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జంజీర్ రీమేక్ తో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చాడు. ఇందులో ప్రియాంక చోప్రా కథానాయిక .అపూర్వ లాఖియా దర్శకత్వం వహించాడు. ఈ చిత్రాన్ని తెలుగులో తుఫాన్ టైటిల్ తో విడుదల చేశారు. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం రెండుచోట్లా ఒకే ఫలితం చవి చూసింది. దీంతో చరణ్ కి బాలీవుడ్ నుంచి తొలి సినిమాతోనే ఎదురు దెబ్బ తగిలింది. ఇక యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఛత్రపతి చిత్రాన్ని హిందీలో రీమేక్ చేసాడు. వి.వినాయక్ దర్శకత్వం వహించిన సినిమా భారీ హైప్ తో రిలీజ్ అయిన బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్ అయింది. ఇక పాన్ ఇండియా స్టార్ గా వెలిగిపోతున్న ప్రభాస్ .. హిందీ దర్శకుడు ఓం రౌత్‌తో కలిసి ఆదిపురుష్ చేశాడు. ఈ చిత్రం తెలుగు, హిందీలో విడుదల కాగా ఫ్లాప్‌గా నిలిచింది. ఈ క్రమంలో మన టాలీవుడ్ హీరోలు బాలీవుడ్ లో ప్రయత్నం చేసేందుకు అంత ఆసక్తి చూపడం లేదు. అయితే ఇప్పుడే వైల్డ్‌ఫైర్ పరంపర యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానుల్ని గందరగోళానికి గురి చేస్తోంది. తారక్ వార్ 2%-%తో బాలీవుడ్ లో లాంచ్ అవుతున్న నేపథ్యంలో ఈ చిత్రం హిట్ అవుతుందా, లేదా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందులో తారక్ నెగిటివ్ రోల్ పోషిస్తున్నాడు. హీరోగా హృతిక్ రోషన్ నటిస్తున్నాడు. %-%వార్ ఫ్రాంచైజీలో భాగంగా వచ్చిన %-%వార్ 2%-%ని టాలీవుడ్ మార్కెట్ కోసం తారక్ ని రంగంలోకి దించి చేసారు. అయితే చరణ్, ప్రభాస్ ల బాలీవుడ్ వైఫల్యం చెందగా, ఇప్పుడు అదే బాటలో తారక్ పయనిస్తాడా అనేది చూడాలి.

# ధనుష్ ‘కుబేర’ టీజర్ విడుదల




టాలీవుడ్ క్లాసిక్ చిత్రాల దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర (%ఖఐవఎఖీఖుు%). తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ %ూుూ%, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి ట్రాన్స్ ఆఫ్ కుబేరా అంటూ టీజర్‌ను వదిలారు మేకర్స్. నాది నాది నాది అంటూ పాటతో సాగిన ఈ టీజర్ ఆసక్తికరంగా సాగింది.ఈ టీజర్ చూస్తుంటే.. ధనుష్ ఈ సినిమాలో ఇదివరకెన్నడూ చేయని సరికొత్త పాత్రలో కనిపించనున్నారని తెలుస్తోంది. నాగార్జున కూడా సాలిడ్ రోల్ పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. టీజర్‌లో దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన స్కోర్ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు.

# రూ.75000 పారితోషికం.. ముకుల్‌దేవ్‌ని
# లాంచ్ చేయాలనుకున్న జయా బచ్చన్



బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ కన్నుమూసిన విషయం తెలిసిందే. శుక్రవారం అర్ధరాత్రి ముకుల్ తుదిశ్వాస విడిచారు. నేడు ఆయన అంత్యక్రియలు జరుగనున్నాయి. ఇక తెలుగులో కృష్ణ, ఏక్ నిరంజన్, అదుర్స్ తదితర సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే ముకుల్ సినీ ఎంట్రీకి సంబంధించి ఒక ఆసక్తికర విషయం బయటకు వచ్చింది. తన మొదటి సినిమా ‘దస్తక్’ విడుదలకు ముందే, అమితాబ్ బచ్చన్ నిర్మాణ సంస్థ %ూాదీజూ% (అమితాబ్ బచ్చన్ కార్పొరేషన్ లిమిటెడ్) ద్వారా ముకుల్ దేవ్ లాంచ్ కావాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్ కోసం జయా బచ్చన్ స్వయంగా ముకుల్ దేవ్ కు రూ. 75,000 సైనింగ్ అమౌంట్ ఇచ్చారని సమాచారం.ఒక ఇంటర్వ్యూలో ముకుల్ దేవ్ మాట్లాడుతూ, “నా మొదటి సంపాదన రూ. 75,000. %ూాదీజూ% సినిమా కోసం జయా బచ్చన్ గారు వాటిని ఇచ్చారు. ఆమె నన్ను కలిసినప్పుడు, ‘నేను నిన్ను తెరపై లాంచ్ చేయాలనుకుంటున్నాను. మేము మూడు సినిమాలు చేస్తున్నాము, వాటిలో ఒక సినిమా నువ్వు మా దగ్గర ఖచ్చితంగా చేస్తావు. ఏ సినిమా చేస్తావో నాకు తెలియదు కానీ, నువ్వు మా దగ్గర ఒక సినిమా చేస్తావ ఆ సమయంలో అమితాబ్ బచ్చన్ సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంది, దానితో పాటు అనేక సినిమాలు నిలిచిపోయాయి. దీనిపై ముకుల్ దేవ్ మాట్లాడుతూ, “అవును, సినిమా పూర్తయింది కానీ ఎప్పటికీ విడుదల కాలేదు. %ూాదీజూ% ఆర్థిక సంక్షోభంలో ఉంది, ఆ సమయంలో సంస్థ నిర్మించిన మరికొన్ని సినిమాలు కూడా విడుదల కాలేదు” అని చెప్పారు.మహేష్ భట్ దర్శకత్వంలో వచ్చిన ‘దస్తక్’ (1996) సినిమాతో ముకుల్ దేవ్ అధికారికంగా సినీ రంగ ప్రవేశం చేశారు. ఈ చిత్రంలో సుస్మితా సేన్‌తో కలిసి నటించారు. అయినప్పటికీ, జయా బచ్చన్ నుండి అందుకున్న రూ. 75,000 తన నటనా జీవితంలో మొదటి ఆదాయమని ముకుల్ దేవ్ తెలిపారు. ఇటీవల 54 ఏళ్ల వయసులో కన్నుమూసిన ముకుల్ దేవ్, హిందీ, పంజాబీ, దక్షిణ భారత సినిమాలు, టెలివిజన్ రంగంలో తన విలక్షణమైన నటనతో గుర్తింపు పొందారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861